


# పల్లె వెలుగు


తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక : 38 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 06-02-2026 | పేజీలు :12 | వెల :03/-




## ఆత్మకూరు మున్సిపాలిటీలో ఏసీబీ దాడి

- లంచం తీసుకుంటూ దొరికిపోయిన కమిషనర్
- రూ. 20 వేల కోసం ఆశ పడి కటాల్లోకి మున్సిపల్ కమిషనర్,బిల్ కలెక్టర్



**ఆత్మకూరు, నంద్యాల జిల్లా:**
ప్రభుత్వ కార్యాలయాలను అవినీతి అడ్డాగా మార్చుకున్న అధికారులపై ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) ఉక్కుపాదం మోపింది. ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, బిల్ కలెక్టర్ భాస్కర్ తమ అధికారాన్ని అడ్డం పెట్టుకుని సామాన్యులను పీడిస్తున్న వైనం తాజాగా బట్టబయలైంది. కేవలం 20 వేల రూపాయల లంచం కోసం కక్కుర్తి పడి, ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడటం జిల్లావ్యాప్తంగా సంచలనం రేపింది. వివరాల్లోకి వెళితే.. ఆత్మకూరు పట్టణానికి

మిగతా 5 వ పేజీలో.....

## హిందూ మతంపై పకడ్బందీ కుట్ర!



**పల్లె వెలుగు**
తిరుమలేశుడి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేసింది చాలక.. ఈ విషయంలో సీబీఐ సిట్ తమకు క్లీన్ చిట్ ఇచ్చిందంటూ మాజీ సీఎం జగన్, వైసీపీ నేతలు ప్రచారం చేసుకోవడంపై కూటమిభాగస్వాములైన టీడీపీ, జనసేన. కల్తీ నెయ్యి.. కమీషన్ల కక్కుర్తితో చేసింది కాదు: చంద్రబాబు.తిరుమల పవిత్రతను దెబ్బతీయడమే ఉద్దేశం. జగన్ హయాంలో 219 గుళ్లపై దాడులు. మొత్తం 10 ఆలయాల్లో నెయ్యి కల్తీ. భక్తుల మనోభావాలతో ఆడుకున్నారు. నాటి టీటీడీ చైర్మన్, కొనుగోలు కమిటీకి కల్తీ నెయ్యి గురించి తెలుసు. దోషులను కఠినంగా శిక్షించడానికి అన్ని చర్యలూ తీసుకుంటాం. సిట్ సూచనలపై ఏకసభ్య కమిటీ: సీఎం.తిరుమలేశుడి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేసింది చాలక.. ఈ విషయంలో సీబీఐ సిట్ తమకు క్లీన్ చిట్ ఇచ్చిందంటూ మాజీ సీఎం జగన్, వైసీపీ నేతలు ప్రచారం చేసుకోవడంపై కూటమిభాగస్వాములైన టీడీపీ, జనసేన, బీజేపీ అగ్ర నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హిందూమతంపై పకడ్బందీ ప్రణాళిక ప్రకారమే జగన్ అండ్ కో కుట్ర చేశారని సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీఎన్వీ మాధవ్ ధ్వజమెత్తారు.

## కేసీఆర్‌ను అరెస్ట్ చేయండి

- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల శరీరాలే వేరు.. ప్రాణం ఒక్కటే
- కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు అతీగతీ లేదు
- లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చచ్చి బీజేపీకి అవయవదానం చేసింది
- బదులుగా బీఆర్ఎస్ నేతల్ని కాపాడుతూ ప్రొటెక్షన్ మనీ
- రాష్ట్రానికి ఏమిచ్చారని నితిన్ నబీన్‌ను తీసుకొచ్చారు?
- చొప్పదండి ప్రగతిబాట సభలో బీజేపీపై సీఎం ధ్వజం
- ఔటర్‌తో కరీంనగర్, వరంగల్‌ను కలుపుతామని వెల్లడి



## ఎల్ఐసీ లాభం రూ.12,958 కోట్లు

**పల్లె వెలుగు**
భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసీ).. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికం (క్యూ3)లో రూ. 12,958 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో ఆర్జించిన రూ. 11,056 కోట్లతో పోల్చితే లాభరా 17 పెరిగింది. సమీక్షా త్రైమాసికంలో ఎల్ఐసీ ప్రీమియం ఆదాయం రూ. 1,06,891 కోట్ల నుంచి రూ. 1,25,613 కోట్లకు పెరిగింది. కాగా సంస్థ ఆర్జించిన మొత్తం ఆదాయం రూ. 2,33,984 కోట్లు గా ఉంది. అలాగే సంస్థ తమ ఏజెంట్లకు రూ. 6,011 కోట్లు కమీషన్‌గా చెల్లించింది. కొత్త ప్రీమియం ఆదాయం రూ. 10,605 కోట్లుగా ఉంది. కాగా బీమా మార్కెట్లో ఎల్ఐసీ వాటా డిసెంబరు చివరి నాటికి 57.07% ఉంది.

## సిల్వర్ మళ్లీ క్రాష్



**పల్లె వెలుగు**

## ఏప్రిల్- మేలో రాష్ట్రంలో ఎస్ఐఆర్



**పల్లె వెలుగు**
కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను తెలంగాణలో ఏప్రిల్- మేలో చేపట్టే అవకాశం ఉందని చీఫ్ ఎలక్టోరల్. నోటిఫికేషన్‌కు ముందే బీఎల్ఏలను నియమించండి.కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను తెలంగాణలో ఏప్రిల్- మేలో చేపట్టే అవకాశం ఉందని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్(సీఈఓ) సుదర్శన్‌రెడ్డి తెలిపారు. తన కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు.

## భాస్కరా అవార్డులాగా కేసీఆర్‌కు జాతిపితనా



**పల్లె వెలుగు**
కేసీఆర్‌కు జాతిపిత అంటూ హరీశ్‌రావు బిరుదు ఇవ్వడం.. అత్తారింటికి దారేది సినిమాలో బ్రహ్మానందం తనకు తానే భాస్కరా అవార్డును ఇచ్చుకున్నట్లే ఉంది. సీఎం దెబ్బతో డ్రామాలన్నీ పటాపంచలు: ఆది'కేసీఆర్‌కు జాతిపిత అంటూ హరీశ్‌రావు బిరుదు ఇవ్వడం.. అత్తారింటికి దారేది సినిమాలో బ్రహ్మానందం తనకు తానే భాస్కరా అవార్డును ఇచ్చుకున్నట్లే ఉంది' అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. హరీశ్ తన మామకు బిరుదు ప్రదానం చేస్తే ప్రజలంతా చప్పట్లు కొట్టాలా అని ఓ ప్రకటనలో ప్రశ్నించారు. ఈ జాతిపిత డ్రామాలను సీఎం రేవంత్ ఒక్క దెబ్బ తో పటాపంచలు చేశారని, ఆయన దెబ్బకు కల్వకుంట్ల కుటుంబం అల్లాడిపోతోందన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్న బీఆర్ఎస్ నేతల బండారాన్ని సీఎం ఒక్కొక్కటిగా బయట పెడుతున్నారన్నారు. బూతుపిత ఎవరు, జాతిపిత ఎవరన్నది తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు.

## దమ్ముంటే వెంటనే రైతుబంధు ఇవ్వండి

- 2025లో నెలకో స్కామ్‌తో ప్రజాధనం లూటీ చేశారు
- బీజేపీతో చీకటి ఒప్పందం వల్లే అవినీతిపై విచారణల్లేవు
- బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేత హరీశ్‌రావు

**పల్లె వెలుగు**
సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఇప్పటివరకు ఎగ్గొట్టిన రైతుబంధుతో పాటు ఈ సీజన్‌ది కూడా రైతులకు ఇవ్వాలని, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఎన్నికల కమిషన్‌కు లేఖ ఇస్తామని బీఆర్ఎస్ శాసనసభా. కేసీఆర్ జాతిపిత అయితే రేవంత్ రెడ్డి బూతుపిత.హార్వర్డ్ కాదు.. అంతరిక్షానికెళ్లినా రేవంత్ మారరు.సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఇప్పటివరకు ఎగ్గొట్టిన రైతుబంధుతో పాటు ఈ సీజన్‌ది కూడా రైతులకు ఇవ్వాలని, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఎన్నికల కమిషన్‌కు లేఖ ఇస్తామని బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేత హరీశ్‌రావు సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలను లెక్కచేయని కేసీఆర్ జాతిపిత అయితే.. అని విమర్శించారు. రేవంత్ హార్వర్డ్ కాదు అంతరిక్షం పోయినా మారరన్నారు.

## కుర్రాళ్లూ ఈసారి వదలొద్దు

అండర్-19 ప్రపంచకప్ ఆఖరి అంకానికి చేరింది. అంచనాలకు తగ్గట్టుగానే భారత యువ ఆటగాళ్లు తమ ప్రదర్శనతో అదరగొట్టారు. ఆయుష్ మాత్రే బృందం ఒక్క మ్యాచ్ కూడా ఓడకుండా తుది పోరుకు.హరారే: అండర్-19 ప్రపంచకప్ ఆఖరి అంకానికి చేరింది.



పల్లె వెలుగు
శుక్రవారం 06-02-2026

# మహాశివరాత్రికి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

**నంద్యాల బ్యూరో. ఫిబ్రవరి 05 (నంది పత్రిక):**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నంద్యాల జిల్లాలోని ప్రసిద్ధ శైవ క్షేత్రాలైన శ్రీశైలం, మహానంది, ఓంకారం, యాగంటిలకు వెళ్లే భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసినట్లు నంద్యాల జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రజియా సుల్తానా తెలిపారు. ఈ మేరకు ఆమె విలేకరుల సమావేశంలో వివరించారు.పండుగ సందర్భంగా బస్సుల్లో ఎలాంటి అదనపు చార్జీలు వసూలు చేయడం లేదని, యథాతథంగా సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. అలాగే ప్రయాణికుల సౌలభ్యం కోసం బస్సుల్లో ఫోన్‌పే ద్వారా చెల్లింపుల సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరాన్ని బట్టి అదనపు బస్సులు నడపడంతో పాటు, భద్రతా ఏర్పాట్లు కూడా చేసినట్లు వెల్లడించారు. భక్తులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# కొత్తూరు దేవస్థానం హుండీ ఆదాయం లెక్కింపు-ఆదాయం ఎంత వచ్చిందంటే






**పాణ్యం ఫిబ్రవరి 5 పల్లె వెలుగు :**
మండలం పరిధిలోని ఎస్,కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు గురువారం నిర్వహించిన హుండీ లెక్కింపు వల్ల రూ.21,89,794 నగదు 7 గ్రాముల 500 మిల్లీ గ్రాముల బంగారం 539 గ్రాముల వెండి ఆదాయం సమకూరినట్లు ఆలయ ముఖ్య కార్య నిర్వహణ అధికారి రామకృష్ణ తెలిపారు.ఈ ఆదాయం నవంబర్ 30వ తేదీ నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు ఈ ఆదాయం సమకూరినట్లు వారు తెలిపారు.ఈ హుండీ లెక్కింపు దేవస్థానంల కార్యనిర్వాహణాధికారి జనార్ధన్ పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి,గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి,శ్రీనివాస రెడ్డి, ఏపీజీబీ బ్యాంకు మేనేజర్ సుబ్బరాయుడు,ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు,స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు నంద్యాల బాలాజీ సేవా సంస్థ,శ్రీ రామ సేవా సంస్థ, బాలాజీ తిరుమల సేవా సంస్థ వారు,పోలీసులు భక్తులు పాల్గొన్నారు.

# బాలికలకు సైబర్ భద్రత, పోక్సో చట్టాలపై ఎస్సై అవగాహన..ఎస్ ఐ నాగార్జున

**పల్లె వెలుగు-ప్యాపిలి**



నేటి సమాజంలో సాంకేతికతతో పాటు పొంచి ఉన్న ప్రమాదాల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని ప్యాపిలి ఎస్సై నాగార్జున సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం ఆయన మండలంలోని పోతుదొడ్డి గ్రామంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. పోక్సో చట్టం,బాల్య వివాహాలు చిన్న పిల్లలపై జరిగే లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోక్సో) గురించి వివరిస్తూ, ఎవరైనా వేధింపులకు గురిచేస్తే భయం వీడి పోలీసులకు ఉపాధ్యాయులకు తెలియజేయాలని కోరారు. అలాగే బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, ఫోటోలను పంచుకోవద్దని ఎస్సై హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలన్నారు. "విద్యార్థినులు చదువుతో పాటు చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలి. గ్రామంలో పాఠశాల పరిసరాల్లో ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# కల్లూరు అభివృద్ధికి అడుగులు: రూ. 2.40 కోట్లతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

-ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ
-వార్డుల అభివృద్ధికి పెద్దపీట వేస్తాం: ఎమ్మెల్యే చరిత రెడ్డి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
కల్లూరు పరిధిలోని పలు వార్డుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కల్లూరు అర్బన్ పరిధిలోని 36, 37వ వార్డులలో మొత్తం రూ. 2 కోట్ల 40 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులకు టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనుల వివరాలు: 36వ వార్డు: మల్లారెడ్డి వెంచర్ ఫేస్-1, హోసన్న మందిరం ప్రాంతంలో రూ. 60 లక్షల నిధులతో డ్రైనేజీ కాలువల నిర్మాణం. 37వ వార్డు: శ్రీనివాస నగర్, భారత్ పెట్రోల్ బంక్ లైన్ పరిధిలో రూ. 1



కోటి 80 లక్షల భారీ నిధులతో డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. డ్రైనేజీ సమస్యల వల్ల స్థానికులకు ఇబ్బందులు కలగకుండా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు ప్రతి



ఇంటికి అందేలా కృషి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. పాల్గొన్న ముఖ్య నాయకులు: ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి జనార్ధన్ ఆచారి , 37వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర , 41వ వార్డు ఇన్చార్జి నాగేశ్వరరావు , పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.కల్లూరు అభివృద్ధికి అడుగులు: రూ. 2.40 కోట్లతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన. ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ. వార్డుల అభివృద్ధికి పెద్దపీట వేస్తాం: ఎమ్మెల్యే చరిత రెడ్డి.

# వైభవంగా డోన్ సింగిల్ విండో పాలకవర్గ ప్రమాణ స్వీకారం

-ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి

**పల్లె వెలుగు -డోన్**
డోన్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం పట్టణంలో అత్యంత వైభవంగా జరిగింది. సంఘం చైర్మన్‌గా ఎన్నికైన శ్రీ చనుగొండ్ల శ్రీరాములు మరియు కమిటీ సభ్యులు ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.(ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ సహకార సంఘాలు కేవలం సంస్థలుగా కాకుండా, రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడే సాధనాలుగా పనిచేయాలి. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉందన్నారు. రైతులకు అవసరమైన రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చూడాలని చైర్మన్ శ్రీరాములును, కమిటీ సభ్యులను కోరారు. డోన్ ప్రాంత రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు మరియు సహకార సంఘం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చైర్మన్ చనుగొండ్ల శ్రీరాములు. తనపై నమ్మకంతో చైర్మన్ బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యే కు, సభ్యులకు శ్రీరాములు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి, వారి అభ్యున్నతికి నిరంతరం అందుబాటులో ఉంటూ పారదర్శకంగా పనిచేస్తామని



ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ లెక్క సాగరం లక్ష్మిరెడ్డి, వలసల రామకృష్ణ, ఫణి రాజ్, హరికిషన్, సీమ సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాఘవేంద్ర గౌడ్, కుమ్మరి సుధాకర్, శేషఫణి గౌడ్, వెంకట్ రమణ గౌడ్,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పై బ్లేమ్ గేమ్ కోసం ఇక్కడ వైసీపీ సభ

-అది రాయలసీమ ఎత్తిపోతల కాదు, నెల్లూరు ఎత్తిపోతల పథకం.
-రాయలసీమ పేరుతో వైసీపీ ప్రజా ధనం దోసుకునేందుకే నెల్లూరు ఎత్తిపోతల.
-వైసీపీ లూట్ మార్ రాజకీయం చేస్తోంది.
-మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
రాయలసీమ పేరుతో నెల్లూరు కు నీళ్లు తరలించేందుకు వైసీపీ ప్రజా ధనం దోసుకుందని, రాయలసీమను వైసీపీ నయవంచన చేసిందని, రాయలసీమకు ద్రోహం చేసి ఛిగ్గులేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అబండాలు వేస్తూ వైసీపీ బ్లేమ్ గేమ్ ఆడుతుందని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. గురువారం నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం, మిడ్తూరు మండలం అలగనూరు రిజర్వాయర్ కట్ట తెగిన చోట విలేకరుల సమావేశం నిర్వహించారు. జగన్ నిర్వాకం వల్ల కేవలం కోటిన్నర రూపాయల నిధులు అలగనూరు రిజర్వాయర్ కు ఇవ్వనందుకు ప్రస్తుతం రూ. 60 కోట్ల కు మరమ్మాతులకు ఖర్చు చేయాల్సి వస్తుందని బైరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలన నిర్లక్ష్యం కు సాక్ష్యం గా ఉన్న తెగి రిపేరుకు ఎదురు చూస్తున్న అలగనూరు రిజర్వాయర్ లో వైసీపీ సభ పెట్టింటే బాగుండేదని బైరెడ్డి అన్నారు. సీమ ఎత్తిపోతల పథకం వద్ద వైసిపి నేతల మీటింగ్ పెట్టడం పై బైరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపిలో ఒక్క నాయకుడికి వ్యవసాయం పై అవగాహన లేదనీ, ఉన్న వాళ్ళందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులేనని, అలగనూరు తెగిపోయి గత ఐదేళ్ళలో వైసిపి పట్టించుకోలేదనీ, క్యూసెక్కులు అంటే తెలియని వాళ్లు వైసిపిలో ఉన్నారనీ, సీమ ప్రజలను నయవంచన చేయడానికి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాంతంలో మీటింగ్ పెట్టారని బైరెడ్డి మండిపడ్డారు. ఎవరిని మభ్యపెట్టాలని ఈ సభ పెటారని ఆయన నిలధీశారు. రాయలసీమ ఎత్తిపోతల అనుమతులు లేకుండా జగన్ మొదలు పెట్టి ఆయన పాలనలోనే గ్రీన్ ట్రిబ్యునల్ నిలిపివేస్తే ఇప్పుడు సీఎం చంద్రబాబు ఆపారని నిందలు వేయడం వైసీపీ నాయకులకే చెందిందన్నారు. రాయలసీమలో ఏ ప్రాజెక్టు పూర్తి చేయలేదని, వైసీపీ లో క్యూసెక్కు, టీ ఎం సి లకు తేడా తెలియని వారు ఉన్నారని బైరెడ్డి ఏద్దేవ చేశారు. రాయలసీమ పేరుతో జగన్ దోసుకున్న నిధులు జగన్ నుంచి రికవరీ చేసి పెండింగ్ రాయలసీమ ప్రాజెక్టు లు పూర్తి చేయాలని బైరెడ్డి డిమాండ్ చేశారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రాయలసీమ కరువు కష్టాలు చూసి వలస నివారణ తెలుగుగంగ, ఎస్ ఆర్ బి సి, జి ఎన్ ఎస్ ఎస్, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ప్రాజెక్టులు చేపట్టారని బైరెడ్డి గుర్తు చేశారు. మన రాయలసీమ బిడ్డ, పులివెందుల బిడ్డ న్యాయం చేస్తారు అనుకుంటే జగన్ పాలనలోనే రాయలసీమ ఎక్కువ మోసపోయిందని, నయవంచనకు గురైందని, రాయలసీమ పేరుతో



వైసీపీ దోపిడీకి పాల్పడిందని బైరెడ్డి తీవ్ర ఆరోపణ చేశారు. గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తి చేస్తానని జగన్ మరచిపోయారని, కడప జిల్లా లోని సర్వరాయ సాగర్ ప్రాజెక్టు నీళ్లు ఒక్క ఎకరాకు పారుదల లేకుండా చేసి తన పర్యవేక్షణలోని భారతీ సిమెంట్ పరిశ్రమకు, జగన్ మామ రవీంద్రనాథ్ రెడ్డి సుమారు 700 ఎకరాల బత్తాయి తోటలకు సాగు ఇస్తుందని జగన్ ఇది రైతులను మోసం చేయడం కాదా అని బైరెడ్డి నిలధీశారు. రాయలసీమ ప్రజల ఓట్లతో అధికారం లోకి వచ్చి వారిని విస్మరించడం వల్లే రాయలసీమ లో వైసీపీ దారుణంగా ఓడిపోయిందని బైరెడ్డి అన్నారు. ఇప్పటికైన వైసీపీ నాయకులు సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం తమ పోరాటంలో కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, టీడీపీ నాయకులు రోళ్లపాడు గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, జలకనూరు స్వామిరెడ్డి, కోట మురళి, కౌన్సిలర్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సంకటహర గణపతి వ్రతం

**పల్లె వెలుగు**
కాణిపాకంలో గురువారం సంకటహర గణపతి వ్రతాన్ని ఆలయ అధికారులు భక్తుల చేత వైభవంగా నిర్వహింపజేశారు. ఉదయం మూల విరాట్‌కు అభిషేకం చేశాక ఆస్థాన మండపంలోని వేదికపై సిద్ధి, బుద్ధి సమేత వరసిద్ధుడి ఉత్సవ విగ్రహాలను కొలువుదీర్చి విశేషపూజలు నిర్వహించారు.కాణిపాకంలో గురువారం సంకటహర గణపతి వ్రతాన్ని ఆలయ అధికారులు భక్తుల చేత వైభవంగా నిర్వహింపజేశారు. ఉదయం మూల విరాట్‌కు అభిషేకం చేశాక ఆస్థాన మండపంలోని వేదికపై సిద్ధి, బుద్ధి సమేత వరసిద్ధుడి ఉత్సవ విగ్రహాలను కొలువుదీర్చి విశేషపూజలు నిర్వహించారు. సంకటహర గణపతి వ్రతాన్ని నిర్వహించారు. రాత్రి సిద్ధి, బుద్ధి సమేత వరసిద్ధి వినాయకస్వామి ఉత్సవర్లను స్వర్ణరథంపై ఉంచి ఆలయ మాడవీధులలో ఊరేగించారు. ఆయా కార్యక్రమాల్లో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, ఈవో పెంచలకిషోర్, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు బాలాజీనాయుడు, రవి, చిత్తూరు ఏఎస్పీ రాజశేఖర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు

# సీఐటీయూ రాష్ట్ర 17 వ మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు

-ఆహ్వాన సంఘం అధ్యక్షులు గా ఎం. ఏ గఫూర్..
-ప్రధాన కార్యదర్శిగా ఏ. నాగరాజు.
-కార్మిక వర్గం పోరాడకుండా హక్కులు సాదించుకోలేము.
-రాబోయే కాలంలో పోరాటాలు ఉధృతం.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్ .**

ఏప్రిల్ 17,18,19 తేదీలలో నంద్యాల జిల్లా కేంద్రంలో జరుగనున్న సీఐటీయూ రాష్ట్ర 17 వ మహాసభ ల సన్నాహక ఆహ్వాన సంఘం ఏర్పటైంది. గురువారం నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కాలేజీ లోని వివేకానంద ఆడిటోరియాంలో జరిగిన కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వి. ఏసురత్నం అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు గా కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎం ఏ గఫూర్, గౌరవాధ్యక్షులుగా శాంతిరాముడు గారు, ప్రధాన కార్యదర్శిగా ఏ నాగరాజు కోశాధికారిగా వి యేసురత్నం చీఫ్ పాట్రన్స్ గా గురురాజా విద్యాసంస్థల అధినేత డాక్టర్ దస్తగిరి రెడ్డి గారు, ప్రముఖ వ్యాపారవేత్త మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రామకృష్ణ విద్యాసం స్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి , నేషనల్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎస్. ఇంతియాజ్ అహ్మద్ గారు, వందమంది ప్యాట్రన్స్ లను, గౌరవ సభ్యుల పేర్లు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్ నరసింగరావు ముఖ్యతిధిగా హాజరై మాట్లాడారు. ఏప్రిల్ 17,18,19 తేదీలలో రాష్ట్ర మహాసభల్లో పలు కీలకమైన అంశాలపైన చర్చలు జరిపి పలు తీర్మాణాలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. 17 వ తేదీన నంద్యాల పట్టణంలో జరుగు కార్మిక ప్రదర్శన, బహిరంగ సభలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.కార్మికుల హక్కుల రక్షణకు, కార్మిక పోరాటాలు ఉధృతం చేయడానికి ఈ మహాసభల్లో కార్యాచరణ రూపొందించ బోతున్నట్లు తెలిపారు. కేంద్రంలో అధికారంలోకి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దుర్మార్గమైన కార్మిక, ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆరోపించారు. ఫిక్సు టర్మ్ ఎంప్లాయి మెంట్ పేరుతో ఉద్యోగులకు, కార్మిక వర్గానికి,పాలకులు ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులకు తీరని అన్యాయం చేయబోతున్నారని కేంద్ర ప్రభుత్వం




పై మండిపడ్డారు. కార్మిక వర్గం ఉత్పత్తి చేయకపోతే దేశంలో జి డి పి పెరుగదన్నారు. అలాంటి కార్మికులను నేడు పాలకులు కార్పొరేట్, పెట్టుబడి దారులకు బానిసలుగా మార్చబోతు వారి శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. కనీస వేతనాలు లేక చాలి చాలని జీతాలతో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ బతుకులీడుస్తున్నారని ఆరోపించారు. కార్మిక వర్గం పోరాడకుండా హక్కులు సాదించుకోలేము. కేంద్ర ప్రభుత్వం కార్మిక, ఉద్యోగుల హక్కులను కాలరాస్తుందని. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను మోడీ హరించి వేస్తూ బానిసలుగా మారుస్తున్న మోడీ చట్టలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. సమ్మె చేసే హక్కులేదని పోరాడి సాధించుకున్న 8 గంటల పనిని పెంచారని,లేబర్ కోడ్ లను తీసుకోచ్చి కార్మికుల, ఉద్యోగుల నడ్డి విరుస్తున్నారన్నారు.నంద్యాలలో జరుగ బోయే మహాసభలు ప్రభుత్వాలు ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు చేయాలంటే భయపడేలా జరుపాలని పిలుపునిచ్చారు.కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్ లను కేరళలో ఎల్ డి ఎఫ్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు.కేరళలో ప్రతి కార్మిక రంగానికి ఒక కార్పొరేషన్ ను ఏర్పాటు చేశారని ప్రతి ఒక్కరికి వెల్ఫేర్ బోర్డులు ఉన్నాయని తెలిపారు. కార్మిక రాజ్యం కోసం సీఐటీయూ పని చేస్తుందన్నారు.కార్మిక రాజ్యం ఉన్న చోట కార్మిక హక్కులు రక్షించబడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్టంలో దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని కార్మికులను, కష్ట జీవులతో కారు చౌకగా పని చేయిస్తూ పెట్టుబడి దారులకు, కార్పొరేట్ శక్తులకు కార్మికుల శ్రమను దోచుకుంటున్నారన్నారని సి. హెచ్. నరసింగరావు విమర్శించారు. దేశంలో సంపద సృష్టించే కార్మిక వర్గం పై పాలక వర్గాలు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. కార్మిక హక్కుల కోసం లేబర్ కోడ్ ల రద్దు కై ఈ నెల 12 న జరుగు దేశ వ్యాప్తంగా సర్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని అయన కార్మిక వర్గాన్ని కోరారు.రాయలసీమ ప్రాంతాల్లో ఖనిజ సంపద బాగా ఉందని, న్యూక్లియర్ కు అవసరమైన వనరులు, సంపద ఆంధ్రప్రదేశ్ లో ఉందని అయితే ఈ సంపదనంత కార్పొరేట్ సంస్థలకు దారదాత్తం




చేస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వం రంగంలో నడుస్తున్న ఐ డి పి ఎల్ వంటి ఫార్మ సంస్థలను ప్రయివేట్ కంపెనీలకు అప్పగించి ప్రభుత్వాలు వ్యాపారం చేస్తున్నాయాన్నారు. వేల ఎకరాలు శ్రీరిడి సాయి, సోలార్, లూలో, రిలయన్స్,ఆధాని, అంబాని వంటి ప్రయివేట్ కంపెనీలకు ఆప్పణంగా భూములను ఇస్తున్నారన్నారు. విద్యుత్ రంగాన్ని టాటా కంపెనీకి అప్పగిస్తున్నారు. దీనిపైన విద్యుత్ కార్మికులు పోరాటాలు చేస్తున్నారు. అనంతరం శ్రామిక మహిళా రాష్ట్ర కన్వీనర్ కే. ధనలక్ష్మి మాట్లాడుతూ లేబర్ కోడ్ ల పేరుతో కార్మిక చట్టాలను మార్చి యజమానులను రక్షిస్తూ, కార్మికులను శిక్షించే విధంగా చేస్తున్నారని విమర్శించారు. పనిగంటలు, వేతన హక్కులను నిర్వీర్యం చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు రాత్రి షిఫ్టులో పని చేయాలని చెప్పడం చూస్తుంటే మహిళా ఉద్యోగులకు, మహిళా కార్మికులకు రక్షణ ఉంటుందా అనే సందేహం వ్యక్తమౌతుందన్నారు. రాష్టంలో మహిళల పట్ల జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలు జరుగుతున్నాయని వాటిని నివారించలేని ప్రభుత్వం రాత్రి పూట మహిళలు పని చేయాలని నిర్ణయించడం మహిళల పట్ల చంద్రబాబుకు ఉన్న చిత్త శుద్ధి తేటతేల్ల మౌతుందన్నారు. అనంతరం సిఐటియు రాష్ట్ర మహాసభల లోగోను సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింహ రావు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే ధనలక్ష్మి విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి రమేష్ కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ రాజశేఖర్ టి రామచంద్రుడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం నాగేశ్వరరావు నరసింహ నాయక్ లతోపాటు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే మహమ్మద్ గౌస్ వై ఎల్లయ్య జి సేబారాణి జిల్లా కార్యదర్శి డి లక్ష్మణ్ పి వెంకట లింగం వెన్న బాల వెంకట్ తిరుపతయ్య రమణకుమారి నాగమణి లతోపాటు 300 మందికి పైగా సిఐటియు కార్యకర్తలు ప్రజాసంఘాల కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పెండింగ్లో ఉన్న ఆరోగ్యశ్రీ నిధులను విడుదల చేయాలి

-ప్రభుత్వాన్ని కోరిన ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్
-గిరిజన నిరుపేదలకు మెరుగైన వైద్యవందక అవస్థలు.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



పెండింగ్లో ఉన్న ఆరోగ్యశ్రీ నిధులను వెంటనే విడుదల చేయాలని గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా నంద్యాలలో జిపిఎస్ కార్యాలయంలో ముఖ్య నేతల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో పేదలు, గిరిజనులు బలహీన వర్గాల ప్రజలు అత్యవసర వైద్య సేవల కోసం ప్రధానంగా ఆధారపడే ఆరోగ్యశ్రీ పథకం నిధులు నిలిచిపోవడంతో అనేక ఆసుపత్రులు చికిత్స అందించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆయన తెలిపారు.బడ్జెట్లు విడుదల కాకపోవడం వల్ల రోగులు సమయానికి చికిత్స పొందలేక ప్రాణాపాయ పరిస్థితులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు ఇప్పటికే పరిమితంగా ఉన్న నేపథ్యంలో ఆరోగ్యశ్రీ నిధులు ఆలస్యం మరింత భారంగా మారిందన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే ప్రైవేట్ మరియు కార్పొరేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ కేసులను స్వీకరించడానికి వెనుక వేస్తున్నాయని చెప్పారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని ఆరోగ్యశ్రీ పెండింగ్ బడ్జెట్ను వెంటనే విడుదల చేయాలని ఆసుపత్రుల బిల్లులను విడుదల చేయాలన్నారు. పేద ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. పేద ప్రజల ఆరోగ్యం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పెండిం గ్లో ఉన్న రూ.3600 కోట్లు నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు ఆసుపత్రులకు జిల్లాలో రూ.120 కోట్లకు పైగా పెండింగ్ బిల్లులు ఉన్నాయని, విడుదల చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలన్నారు.

# నగరాభివృద్ధికి సహకరించాలి

-నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
-340-సి రహదారిలో ఆస్తి కోల్పోయే యజమానులతో సమావేశం



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**




కర్నూలు నగర పరిధిలో శ్రీ దామోదరం సంజీవయ్య కూడలి నుండి కెవిఆర్ గార్డెన్స్ వరకు చేపట్టనున్న 340-సి రహదారి విస్తరణలో ప్రభావితమయ్యే ఆస్తి యజమానులు నగరాభివృద్ధికి స్వచ్ఛందంగా సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ కోరారు. గురువారం చెక్‌పోస్ట్ సమీపంలోని సంతోషి ఫంక్షన్ హాల్లో ఎన్‌హెచ్-340 రహదారిలో ప్రభావిత ఆస్తి యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నగర భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారి విస్తరణ అత్యంత కీలకమని, పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎవరూ నష్టపోకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఆస్తులు కోల్పోతున్న వారికి టిడిఆర్ బాండ్ల రూపంలో, భవనాలకు నగదు రూపంలో తగిన పరిహారం అందజేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కొందరికి టిడిఆర్ బాండ్లు అందజేసినట్లు పేర్కొంటూ, మిగిలిన వారికి కూడా త్వరలో అందించనున్నట్లు వెల్లడించారు. మెరుగైన రవాణా సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, సమగ్ర నగరాభివృద్ధి కోసం ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రభావితుల్లో ఇప్పటికే ఏడుగురికి టిడిఆర్ బాండ్లు అందజేసినట్లు తెలిపారు. మరో 20 మందికి పంపిణీ చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. పత్రాలన్ని సమర్పించి ప్రభావితులందరూ ఒకేసారి సహకరిస్తే పరిహారం పంపిణీ త్వరగా పూర్తి చేసి, రహదారి విస్తరణ పనులను వేగంగా ప్రారంభించవచ్చని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి వెంకట రమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు అభినయ్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల టౌన్ లో వరుస మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు, నంద్యాల ఎస్ డి పి ఓ ఎం.జావలి ఐపీఎస్ పర్యవేక్షణలో, నంద్యాల జిల్లా, నంద్యాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ మరియు సి సి ఎస్ సిబ్బంది సంయుక్తంగా పని చేసి, నంద్యాల టౌన్ లో వరుస మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్టు చేసి మొత్తం 4 మోటార్ సైకల్ లను స్వాధీనము చేసుకున్నట్లు వన్టౌన్ సిఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ.. నంద్యాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నంద్యాల ఆర్టీసీ బస్టాండు వద్ద 25.01.2026 వ తేదీ మధ్యాహ్నం సుమారు 15.30 గంటల సమయంలో, కర్నూలు టౌన్ కు చెందిన డమాం నరసప్ప అనే వ్యక్తి నంద్యాల బస్టాండ్ వద్ద తన మోటార్ సైకల్ ను బస్టాండ్ బయట పార్కింగ్ చేసి, బస్సు విచారణ కొరకు లోపలికి వెళ్ళి వచ్చే సరికి తన యొక్క మోటార్ సైకల్ కనిపించలేదు. ఈ ఘటనపై బాధితుడు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి, రాబడిన సమాచారం మేరకు ఈ రోజు అనగా 05.02.2026 వ తేదీ ఉదయం 11.30 గంటలకు, నంద్యాల టౌన్ చెరువు కట్ట వద్ద వాహన తనిఖీలో భాగంగా షేక్ మహమ్మద్ వలి ఏ వలి (వయస్సు: 33 సంవలు, నంద్యాల టౌన్ నివాసి)



అను వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుండి దొంగిలించబడిన స్కూటి మరియు మూడు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకోవడమైనది. షేక్ మహమ్మద్ వలి ఏ వలి నుండి స్వాధీనం చేసుకున్న మోటార్ సైకిల్స్. హీరో ఫ్యాషన్ ప్రో ఏపీ 21 ఏయు 8474 నంద్యాల 1 టౌన్ పీఎస్ క్రైమ్ నెంబర్.12/2026, సుజుకి యాక్సిస్ 125 స్కూటి ఏపీ 40 బిబి 2757 నంద్యాల 3 టౌన్ పీఎస్ క్రైమ్ నెంబర్.05/2026 , స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ ఏపీ 21 బి జెడ్ 0776 నంద్యాల 2 టౌన్ పీఎస్ క్రైమ్ నెంబర్.06/2026, హీరో ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్ ఏపీ 21 బిబి 3698 మహానంది పీఎస్ క్రైమ్ నెంబర్.07/2026, ఇతనిపై గతంలో కర్నూలు, ఓర్వకల్లు, ఆత్మకూరు, బేతంచెర్ల , నంద్యాలటౌన్ లోని వివిధ పోలీస్ స్టేషన్ లలో మొత్తం 9 కేసులు నమోదై అయినట్లు తెలిపారు. ఈ కేసు నమోదు అయిన వారం రోజుల్లో ఛేదించిన




నంద్యాల 1 టౌన్ ఇన్స్పెక్టర్ జి. సుధాకర్ రెడ్డి, సి సి ఎస్ ఇన్స్పెక్టర్శ్రీ సురేష్ మరియు వారి సిబ్బందిని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు సూచన : ప్రజలు తమ వాహనాలను సురక్షితంగా ఉంచుకోవాలి. అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరడమైనది.

# మోహన్‌బాబు వర్సిటీని ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలి

**పల్లె వెలుగు**

తిరుపతి జిల్లాలోని మోహన్ బాబు యూనివర్సిటీని (ఎంబియు) ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. కిడ్నాప్‌కు గురైన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, ఉపాధ్యక్షులు వినోద్‌లపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని, ఉన్నత విద్యా మండలి, హై కోర్టు ఆదేశాల మేరకు అధనంగా వసూలు చేసిన ఫీజులు రూ.26.17 కోట్లను విద్యార్ధులకు చెల్లించాలని కోరారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించారు. ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ అధ్యక్షత వహించారు.



# రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలు

**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె గ్రామం అంకిరెడ్డి చెరువు సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో పిచ్చమ్మ అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. గురువారం మండలంలోని ఆర్ఎస్ గాజులపల్లె గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు, పిచ్చమ్మ దంపతులు నల్లమల అడవిలోని శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పనిచేస్తున్నారు. విధులు ముగించుకొని నంద్యాల- గిద్దలూరు జాతీయ రహదారిపై వస్తుండగా, అదే సమయంలో నంద్యాల నుంచి గిద్దలూరుకు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయని స్థానికులు తెలిపారు.ఈ ఘటనలో పిచ్చమ్మ కాలికి తీవ్ర గాయాలు కావడంతో ఆమెను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారని గ్రామస్థులు తెలిపారు. ఈ ఘటనపై మహానంది పోలీసులు విచారణ చేపట్టారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
శుక్రవారం 06-02-2026

# ఆర్ కె. ఉచిత కంటి వైద్య శిబిరం

?





**కోసిగి, ఫిబ్రవరి-05 (పల్లెవేలుగు):**

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఎమ్మిగనూరు ఆర్ కె కంటి హాస్పిటల్ డాక్టర్ హేమంత్ కుమార్, కోసిగి సీఐ మంజునాథ్ ఆధ్వర్యంలో కోసిగి లో శ్రీ మార్కండేయ ఫంక్షన్ హాల్లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత శిబిరానికి ముఖ్యఅతిథులుగా ఎస్సై రమేష్ రెడ్డి పాల్గొన్నారు. డాక్టర్ హేమంత్ కుమార్ ఎస్సై రమేష్ రెడ్డి మాట్లాడుతూ కోసిగి ప్రాంతంలో ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దాదాపు 200 మంది ఉచిత వైద్య శిబిరానికి రావడంతో విశేష స్పందన లభించిందని వారు అన్నారు. ఎన్టీఆర్ వైద్య సదుపాయం కింద 60 మందికి ఉచిత కంటి ఆపరేషన్ కు గుర్తించారు. మిగత వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్లు లక్ష్మన్న, లక్ష్మీనారాయణ, హెడ్ కానిస్టేబుల్ నజీర్, గోపాల్, జంబన్న,శరణ, కంటి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

**-ప్రభుత్వానికి యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం విజ్ఞప్తి**
**-కర్నూలు జిల్లా నూతన కమిటీ ఎన్నిక..అధ్యక్షుడిగా విజయ్ కుమార్, కార్యదర్శిగా రాజశేఖర్**





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడిటేషన్ల సమస్యను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (ఖజీఖీ) డిమాండ్ చేసింది. బుధవారం కల్లూరులోని బిసి స్టడీ సర్కిల్‌లో నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశంలో యుజెఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షులుగా గిలిగిత్త విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా యు.రాజశేఖర్‌లను సభ్యులు ఎంపిక చేశారు. అక్రిడిటేషన్ల గడువు ముగిసి జర్నలిస్టుల ఇబ్బందులు: ఈ సందర్భంగా ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ, గౌరవాధ్యక్షులు పి.యూసుఫ్ ఖాన్ మాట్లాడుతూ.. జనవరి 31వ తేదీతో అక్రిడిటేషన్ల గడువు ముగిసిందని, దీనివల్ల ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ కమిటీల ఏర్పాటులో జరిగిన అక్రమాలను పరిగణనలోకి తీసుకుని, పాత కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే కొత్త కార్డులు మంజూరు చేయడమో లేదా ఉన్న వాటిని రెన్యూవల్ చేయడమో చేపట్టి జర్నలిస్టులకు న్యాయం చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సేవా కార్యక్రమాలు – ఉచిత వైద్య శిబిరం: జర్నలిస్టుల సంక్షేమం కోసం ఈ నెలలో కర్నూలులో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నాయకులు వెల్లడించారు. ఈ శిబిరాన్ని జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత నెల 24న జరిగిన వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేసిన కార్యకర్తలకు, నాయకులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. యుజెఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం: సమావేశం అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులను ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. జిల్లా కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి: అధ్యక్షులు: గిలిగిత్త విజయ్ కుమార్. ప్రధాన కార్యదర్శి: యు.రాజశేఖర్. కోశాధికారి: సంధ్యాప్రసాద్. న్యాయ సలహాదారులు: గురుప్రసాద్, బద్దలు లక్ష్మినారాయణ. ఉపాధ్యక్షులు: పరమేష్, ఎన్.సి.వెంకటేష్, ఆర్.చంద్రశేఖర్, వారణాసి ప్రసాద్, లక్ష్మయ్య. సహాయ కార్యదర్శులు: వరప్రసాద్, చిన్నస్వాములు, లక్ష్మన్న, మునెప్ప, మల్లికార్జున. కార్యవర్గ సభ్యులు: మెట్రో మధు, వి.విజయ్ కుమార్, వై.వి.రెడ్డి, శ్యామ్ బాబు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సంధ్యా ప్రసాద్, నాయకులు ఎం.మధు, యు.జనార్దన్, వై.వి.రెడ్డి, జి.మల్లికార్జున, శ్యామ్, ఎన్.కె.మధు, పి.నాగేంద్రుడు, ఎం.శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ లిఫ్ట్ కోసం నిర్వహించిన సభ విజయవంతం







**-మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

రైతులకు, ప్రజలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా, రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధన కొరకు నిర్వహించిన చలో పోతి రెడ్డి పాడు లో భాగంగా,నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం, "పోతిరెడ్డి పాడు" గ్రామం వద్ద ,కాటసాని రాం భూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమం లో వైఎస్ ఆర్ సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి , మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి , నంద్యాల జిల్లా పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్ప లతా రెడ్డి , మాజీ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి , మాజీమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణి రెడ్డి , ఎమ్మెల్సీ ఇషాక్ భాషా , కాటసాని రామిరెడ్డి , గంగుల విజయేంద్ర నాథ్ రెడ్డి , నందికొట్కూరు వైసిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి , నందికొట్కూరు ఇంచార్జ్ దారా సుధీర్ రెడ్డి , రాష్ట్ర మార్క్ షెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి , నెల్లూరు మరియు రాయలసీమ జిల్లాల శాసన సభ్యులు,మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రులు, మాజీ శాసన సభ్యులు, మరియు ,రైతు సంఘాల నాయకులు, వై ఎస్ ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్న మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ కుటుమి ప్రభుత్వం మెడలు వంచి రాయల సీమ లిఫ్ట్ ఇరిగేన్ పనులు పూర్తి చేసి రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లా రైతులకు, ప్రజలకు అందజేస్తామని రైతుల సాగు నీటి కోసం, ప్రజల త్రాగు నీటి కోసం రాజీ లేని పోరాటం చేస్తామన్నారు. సూర్యుడు తూర్పున ఉదయించి, పడమర అస్తమించడం ఎంత వాస్తవమో, ఈ రాష్ట్రం లో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి, జగన్ మోహన్ రెడ్డి గారు తిరిగి ముఖ్య మంత్రి కావడం ఖాయం అన్నారు. చలోపోతిరెడ్డి పాడు కార్యక్రమంకి భారీగా తరలివచ్చి, విజయవంతం చేసిన రైతులు, రైతు సంఘాల నాయకులు,వై ఎస్ ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాయలసీమకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం

**వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి శశికళ కృష్ణమోహన్**






**ఆదోని (పల్లె వెలుగు):**

నంద్యాల జిల్లాలోని జూపాడుబంగ్లా మండలంలోని పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు నిలిపివేత విషయంలో వైసీపీ చలో పోతిరెడ్డిపాడు సందర్శన కార్యక్రమాన్ని చేపట్టింది, ఈ కార్యక్రమానికి రాయలసీమ నుండి ప్రజలు భారీగా హాజరయ్యారు, ఈ సందర్భంగా వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి శశికళ కృష్ణమోహన్ మాట్లాడుతూ రాయలసీమ ప్రజల సాక్షిగా వెల్లివెత్తిన ప్రజాగ్రహమే దీనికి నిదర్శనమని చంద్రబాబు నయవంచన పాలనకు వ్యతిరేకంగా ఇంత మంది ప్రజలు స్వచ్ఛందంగా రావడం ప్రజల ఆగ్రహం ఏ విధంగా ఉందో ఈ కూటమి ప్రభుత్వం తెలుసుకోవాలని హెచ్చరించారు, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆపేసి సీమను మళ్ళీ ఎడారిగా మార్చాలని చూస్తే కూటమి ప్రభుత్వానికి త్వరలో ప్రజలు బుద్ధి చెబుతారని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు, నయవంచక పాలనలో సీమ ప్రజలకు తీరని ద్రోహం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని, ఈ చారిత్రక ద్రోహానికి ఛలో పోతిరెడ్డిపాడు సందర్శనకు వచ్చిన ప్రజల సాక్షిగా ప్రజా ఆగ్రహమే దీనికి సాక్షమని ఆమె తెలియజేశారు, నేడు చంద్రబాబు, రేవంత్ రెడ్డి కుమ్మక్కై పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు పనులను నిలిపేశారంటూ ఆమె ఆందోళన వ్యక్తం చేశారు, ఆరు జిల్లాల నుంచి ప్రజలు మరియు వైసీపీ నేతలు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

# ప్రభుత్వ సేవల ద్వారా ప్రజా అభిప్రాయం మెరుగుపడాలి







**-చిత్తశుద్ధితో పనిచేసి జిల్లాను మెరుగైన స్థానంలో నిలపాలి.**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవల ద్వారా ప్రజా అభిప్రాయం (పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్) మెరుగుపడేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం నంద్యాల కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ రజియా సుల్తానా, జిల్లా సరఫరాల అధికారి రవిబాబు, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి, డీఎల్‌డీఓ శివారెడ్డి, జిల్లాలోని 13 మండలాల సబ్ రిజిస్ట్రార్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల వారి సంతృప్తి స్థాయిని తెలుసుకునేందుకు ఐవీఆర్ఎస్, క్యూఆర్ కోడ్, వాట్సాప్ గవర్నెన్స్ వంటి వ్యవస్థల ద్వారా ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. అయితే రాష్ట్ర స్థాయిలో రిజిస్ట్రేషన్ శాఖ చివరి స్థానంలో ఉండటం అత్యంత బాధాకరమని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్యాపిలి, డోన్, కోవెలకుంట్ల, బనగానపల్లె ప్రాంతాలు వెనుకబడి ఉండటంపై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పారదర్శకతతో, జవాబుదారీతనంతో సేవలు అందిస్తున్నప్పటికీ, ప్రజలకు అందే సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట అందిస్తున్న సేవల వివరాలతో కూడిన పెద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే అవినీతికి పాల్పడినట్లయితే ఫిర్యాదు చేయడానికి సంబంధించిన ఫోన్ నంబర్లతో కూడిన బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, గ్రామ పంచాయతీ సేవలు వంటి అంశాలలో జిల్లాను మరింత మెరుగైన స్థానంలో నిలపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ పరిధిలో ప్రతి బస్ స్టేషన్‌లో ప్రయాణికులకు అవసరమైన టాయిలెట్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్‌ను ఆదేశించారు. సచివాలయాల ద్వారా అందిస్తున్న సేవలు కూడా ప్రజలకు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లాగిన్ ను స్వయంగా ఓపెన్ చేసి, వివిధ శాఖలకు సంబంధించిన ప్రజల అభిప్రాయం కోసం అడిగే ప్రశ్నలను చదివి వినిపిస్తూ, వాటి ఆధారంగా ప్రజా సంతృప్తి పెరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# రైతుల ముంగిట్లో డ్రోన్ సేవలు

**పల్లె వెలుగు**



రైతులు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబించాలని, ఇందులో భాగంగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు చల్లడానికి డ్రోన్ల వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఆశాదేవి పిలుపునిచ్చారు. జిల్లాలోని 19 మండలాల్లో 20 కిసాన్ డ్రోన్‌లు అందుబాటులో ఉంచామని తెలిపారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు చల్లేందుకు వినియోగం.ఐదుగురు రైతులను ఒక గ్రూపుగా ఏర్పరచి, వారిలో ఒకరిని పైలట్‌గా ఎంపిక చేసి 12 రోజుల శిక్షణ ఇచ్చామన్నారు. డ్రోన్ మార్ట్ అనే ప్రత్యేక యాప్ ద్వారా రైతులు క్యాబ్ తరహాలో డ్రోన్‌లను బుక్ చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్‌లో గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి 'ఊబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్స్' అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని రైతులు తమ ఫోన్ నంబరు వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

పల్లె వెలుగు

# నగరంలో ఆరు పార్కులకు మహర్దశ: రూ. 1.05 కోట్లతో పనులకు మంత్రి టీజీ భరత్ శంకుస్థాపన

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరవాసులకు ఆహ్లాదాన్ని, మెరుగైన ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ పరిధిలో ఉద్యానవనాల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీ.జీ. భరత్ తెలిపారు. గురువారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో రూ. 1.05 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఆరు పార్కుల అభివృద్ధి పనులకు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్‌తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. రెండు నెలల్లో పనులు పూర్తి ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా ఈ పార్కుల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నట్లు వెల్లడించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించి, రెండు నెలల్లోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం (2019-2024) పార్కుల నిర్వహణను పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. తన తండ్రి (టీజీ వెంకటేష్) హయాంలో గుర్తించిన పార్కు స్థలాలను గత ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం చేశారని, ఆ లోటును ఇప్పుడు భర్తీ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి



పార్కులో జిమ్, వాకింగ్ ట్రాక్. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రతి పార్కులో ఆధునిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సదుపాయాలు: పిల్లల కోసం ఆటస్థలాలు, యువత కోసం ఓపెన్ జిమ్, వృద్ధుల కోసం నడకబాటలు (వాకింగ్ ట్రాక్స్). పర్యావరణం: నగరంలో స్వచ్ఛమైన గాలి కోసం విస్తృతంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించడం. వార్డుల వారీగా కేటాయింపులు (కమిషనర్ వివరణ): కమిషనర్ పి. విశ్వనాథ్ మాట్లాడుతూ.. మొత్తం ఆరు పార్కులకు నిధులు కేటాయించినట్లు తెలిపారు: ప్రేమ్‌నగర్ పార్క్-2 (45వ వార్డు): రూ. 15 లక్షలు. ఎంపీఎల్



ఎంప్లాయీస్ కాలనీ పార్క్ (44వ వార్డు): రూ. 15 లక్షలు. ఎల్ఐసీ కాలనీ పార్క్ (44వ వార్డు): రూ. 25 లక్షలు. మధుర్‌నగర్ పార్క్ (24వ వార్డు): రూ. 15 లక్షలు. సీ క్యాంప్ పార్క్ (23వ వార్డు): రూ. 15 లక్షలు. బిర్లా భావన్ పార్క్ (25వ వార్డు): రూ. 20 లక్షలు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, ఎంఈ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు నూతన పార్లమెంట్ అధ్యక్షురాలిగ గుడిసె కృష్ణమ్మ

-ప్రధాన కార్యదర్శిగా నాగరాజు ప్రమాణ స్వీకారం.

-ఉపాధ్యక్షులుగా ఉలిగయ్య మరియు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం





**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్లమెంట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా జిల్లా మంత్రి టి.జి భరత్,ఎమ్మెల్యే పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, రాఘవేంద్ర రెడ్డి, వైకుంఠం జ్యోతి కుడ చైర్మన్ నాయకులు సోమిశెట్టి మరియు జిల్లా నాయకులు ఈరోజు కర్నూలు ఎం.ఆర్.సి కన్వెన్షన్ హాల్ నందు నూతన తెదేపా పార్లమెంట్ సభ్యులు ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సభ్యులు జిల్లా నందు కార్యకర్తలకు అండగా ఉండి,జిల్లా నందు మరింతగా పార్టీ బలోపేతానికి కృషి చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు భారీ మెజారిటీతో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని,యువతను, మహిళలను రాజకీయంగా ప్రోత్సహించి అందరికీ అందుబాటులో ఉంటూ పనిచేస్తామని తెలియజేస్తూ,మా మీద నమ్మకంతో మా కష్టాన్ని గుర్తించి ఇలాంటి ఉన్నతమైన పదవి ఇచ్చినందుకు అధిష్టాన నాయకత్వ నారాచంద్రబాబు నాయుడు,లోకేష్ పల్ల శ్రీనివాస్ జిల్లా అధిష్టానికి కృత్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా నందు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు,మంత్రాలయం నియోజకవర్గం తెలుగుతమ్ముళు రామకృష్ణ రెడ్డి,యువ నాయకులు సతీష్ నాయుడు,పట్టాభి,ముత్తు రెడ్డి,బసలదొడ్డి ఈరణ్ణ, నరవ శశిరేఖ,హనుమంతురెడ్డి,విజయకుమార్,ఏసోభు,మండల అధ్యక్షులు రామిరెడ్డి,గోపాల్ రెడ్డి,మల్లికార్జున, సురేష్ నాయుడు,బోయ మారెప్ప, రామలింగ అన్న,కురువ వీరేష్,కాత్రికి చంద్ర,కురువ ఈరన్న,నర్సారెడ్డి,అయ్యన్న, హరివిలి వీరేష్, మాలపల్లి వెంకటేష్,లక్ష్మయ్య,గిరి,ముకన్న, మొదలగు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత







-పోలీసులు అప్రమత్తంగా ఉండాలి.

-కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

-అందరూ సమన్వయంతో పని చేయాలి.

-ట్రాఫిక్ నియంత్రణ,రూట్ బందోబస్తు అత్యంత కీలకం.

-ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరు మండలం , కలుగొట్ల గ్రామంలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో కలుగొట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి బహిరంగ సభ దగ్గర కు బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసు అధికారులకు, సిబ్బందికి కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పలు సూచనలు, సలహాలు చేసి దిశా నిర్దేశం చేశారు.సిఎం పర్యటనలో క్షేత్రస్థాయి అధికారుల నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు సెక్టార్ల వారీగా అప్రమత్తంగా ఉండాలన్నారు. కేటాయించిన విధులలో భాద్యతయుతంగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే రూట్ & రూఫ్ - టాప్ ప్రాంతాలలో, సిఎం కాన్వాయ్, హెలిప్యాడ్, సభ ప్రాంగణం తదితర ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే మఫ్టీ పోలీసులు , స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు , పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా భద్రత పరంగా పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు.ముఖ్యమంత్రి పర్యటనలో ట్రాఫిక్ నియంత్రణ , రూట్ బందోబస్తు అత్యంత కీలకమన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే మార్గాల్లో సిబ్బంది పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు.చేయకూడనవి, చేయవలసిన వాటి గురించి తెలిపారు. అనంతరం కర్నూలు ఎస్పీ హెలిప్యాడ్ నుండి సభా ప్రాంగణం వరకు జవీ కాన్వాయ్ రిహార్సల్స్ ట్రయల్ రన్ ను పరిశీలించారు. కాన్వాయ్ రిహార్సల్స్ ట్రయల్ రన్ లో భద్రతా పరమైన అంశాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు యుగంధర్ బాబు, కృష్ణమోహన్ , కర్నూలు, కడప, నంద్యాల, అన్నమయ్య జిల్లాల డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రయాణికుల డిమాండ్ కు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు పెంచాలి

-సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ కి వినతిపత్రం.



**ఆదోని (పల్లె వెలుగు):**

రాష్ట్రవ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం అమల్లో ఆర్టీసీ అక్యుపెన్సి రేషియో 67 శాతం నుండి 98 శాతానికి పెరిగింది. కావున ప్రయాణికుల డిమాండ్ కు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు పెంచాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదోని ఆర్టీసీ డిపో మేనేజర్ రఫీక్ సిపిఎం పార్టీ పట్టణ మండల, కార్యదర్శులు లక్ష్మన్న, లింగన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న,నాయకులు వెంకటేష్,భీమ తదితరులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వీరు మాట్లాడుతూ ప్రయాణికుల డిమాండ్ కు అనుగుణంగా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ముఖ్యంగా స్త్రీలు అవస్థలు పడుతున్నారని వారు తెలియజేశారు. సకాలంలో స్కూళ్లకు, కాలేజీలకు, విద్యార్థులు చేరుకోలేకపోతున్నారు.ఒకపక్క అక్యుపెన్సి పెరగడంతో బస్సుల పాతవి కావడంతో తరచు మధ్యలో ఆగిపోతున్నాయని వారు గుర్తు చేశారు. పెరిగిన ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు లేకపోవడమే దీనికి ప్రధాన కారణమని వారు తెలిపారు. ఇటీవల ప్రవేటు బస్సుల్లో మూడు ప్రమాదాలు జరిగాయని ఈ బస్సులపై రవాణా శాఖ సరైన పర్యవేక్షణ లేక పోవడంతో ప్రయాణికుల జీవితాలు ప్రమాదంలో పడుతున్నాయని వారు తెలిపారు. రాష్ట్రంలో 11వేల మంది సిబ్బంది కావాలని ఆర్టీసీ అడుగుతున్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని వారు తెలియజేశారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి సిబ్బంది నియమించాలని, ప్రజల అవసరాల డిమాండ్ కు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు పెంచాలని వారు డిమాండ్ చేశారు.?

# రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్-వాష్ అండ్ గో' కార్యక్రమం









**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కర్నూలు పోలీసులు వాహనాల డ్రైవర్లకు "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవర్ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తున్నారు. కర్నూలు జిల్లా లో ఆదోని, పత్తికోండ, ఎమ్మిగనూరు, కర్నూలు సబ్ డివిజన్ లలోని నేషనల్ హైవేల లో లారీలు, ప్రవేట్ ట్రావెలింగ్ బస్సులు, ఆర్టీసి బస్సులు , కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ బొలేరో వాహనాలను పోలీసులు ఆపి ఆ డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిస్తున్నారు. వాహనాలను అతి వేగంతో నడపకూడదని, రాంగ్ రూట్ లో వెళ్ళకూడదని, పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోకూడదనిన పోలీసు అధికారులు ఆయా వాహనాల డ్రైవర్లకు తెలియజేస్తున్నారు.

# 150 కిలోల గంజాయి స్వాధీనం



**పల్లె వెలుగు**

అనకాపల్లి జిల్లా పోలీసులు వేర్వేరు ప్రదేశాల్లో 150 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని తొమ్మిది మందిని పట్టుకొన్నారు. కె.కోటపాడు పోలీసులు మండల కేంద్రానికి సమీపంలో కారులో తరలిస్తున్న వంద కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు. గొలుగొండ మండలం కృష్ణాదేవిపేట పోలీసులు జాతీయ రహదారిపై పల్లావూరు కూడలి వద్ద 50 కిలోల గంజాయితో ఏడుగురిని అరెస్టు చేశారు. వీరంతా ఒడిశాలో గంజాయి కొనుగోలు చేసి, అల్లూరి, అనకాపల్లి జిల్లాల మీదుగా గమ్యస్థానాలకు తరలిస్తున్నట్టు పోలీసుల విచారణలో వెల్లడించారు. పట్టుబడిన గంజాయి, నిందితులతో అనకాపల్లి డీఎస్పీ శ్రావణి, తదితరులు.

# ఆత్మకూరు మున్సిపాలిటీలో ఏసీబీ దాడి

మొదటి పేజీ తరువాయి

చెందిన సాజిద్ అనే వ్యక్తి ఒక ఫంక్షన్ హాల్ నిర్మాణం నిమిత్తం మున్సిపల్ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అన్నీ సక్రమంగా ఉన్నప్పటికీ, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మరియు బిల్ కలెక్టర్ భాస్కర్ సదరు ఫైలును ముందుకు కదపకుండా ముప్పుతిప్పలు పెట్టారు. పని పూర్తి కావాలంటే రూ. 20,000 లంచం సమర్పించుకోవాలని వేధించారు.అధికారుల వేధింపులతో విసిగిపోయిన సాజిద్ ఏసీబీని ఆశ్రయించాడు. పక్కా వ్యూహంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, గురువారం సాజిద్ నుండి రూ. 20,000 లంచం తీసుకుంటుండగా రమేష్ బాబు,భాస్కర్ లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వారి చేతులకు ఉన్న రసాయనం రంగు మారడంతో అధికారులు వారిని అదుపులోకి తీసుకున్నారు.



పల్లె వెలుగు
శుక్రవారం 06-02-2026

# శ్రీ జ్వాల నరసింహ స్వామి ప్రహ్లాద వరద స్వాముల కొలువుదీరిన

# ఉత్సవ పల్లకి స్వాగతం పలికిన డీఎస్పీకే ప్రమోద్ భావన దంపతులు











**-ఎంపీపీ కార్యాలయం వద్ద స్వామివారిని దర్శించుకున్న ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి ఎంపీడీవో నూర్జహాన్ బేగం**

**-చింతకుంట చేరుకున్న ఉత్సవ పల్లకి**

ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 5, పల్లె వెలుగు

అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పారువేట ఉత్సవాలలో భాగంగా గురువారం అహోబిలేశ్వరుల ఉత్సవ పల్లకి ఉయ్యాలవాడ మండలం సర్వాయి పల్లె నుండి తిరిగి ఆళ్లగడ్డ పట్టణానికి చేరుకుంది. ఆళ్లగడ్డ పట్టణంలోని గాయత్రి మాత ఆలయం వద్ద భక్తులతో పూజలు అందుకోగానే నేరుగా ఎంపీడీవో కార్యాలయం వద్దకు చేరుకుంది. అక్కడ ఎంపీడీవో నూర్జహాన్, ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, సబ్ రిజిస్ట్రార్ చైతన్య రాయల్, కార్యాలయ అధికారులు సాంప్రదాయ బద్ధంగా పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి పల్లకి ఫైర్ స్టేషన్ కు చేరుకొని పూజలు అందుకుంది. అనంతరం శ్రీ జ్వాల నరసింహ స్వామి, శ్రీ ప్రహ్లాద వరద స్వాములు కొలువుతిరిగిన ఉత్సవ పల్లకి డిఎస్పి కార్యాలయం వద్దకు చేరుకోగానే డి.ఎస్.పి ప్రమోద్ భావన దంపతులు, పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది ఎదురేగి ఘనంగా స్వాగతం పలికి పల్లకిని మోసి, పూజలు నిర్వహించారు. అనంతరం ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చింతకుంటకు అహోబిలేసుడి ఉత్సవ పల్లకి చేరుకున్న వెంటనే గ్రామస్థులు, వీఆర్వో మేళ తాళాలతో భాజా భజంత్రీలు ఎదురుగా ఘనంగా స్వాగతం పలికారు. నరసింహ స్వామి గోవిందా అంటూ భక్తుల ఆనంద ఉత్సవాల మధ్య చింతకుంట తిరునాళ వాతావరణం నెలకొంది.

## రాయలసీమ ద్రోహి నారా చంద్రబాబు నాయుడు

**-సీఎం గో బ్యాక్ అంటున్న విద్యార్థి సంఘాలు.**





ఆదోని (పల్లె వెలుగు):

అనంతరం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రెస్ మీట్ ను ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షబీర్ భాష బీడీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ పిడిఎస్యు రాష్ట్ర కోశ అధికారి సోమశేఖర్ డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ పిడిఎస్ఓ రాష్ట్ర నాయకుడు తిరుమలేష్ మాట్లాడుతూ ఆదోని జిల్లాగా ప్రకటించాలని గత కొన్ని రోజులుగా ఉద్యమాలు చేస్తున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందించకపోవడం చాలా విడ్డూరం అలాగే ఆరెకల్ సమీపంలో వచ్చినటువంటి మెడికల్ కళాశాలను ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని ఎన్నో కార్యక్రమాలు విద్యార్థి సంఘాలుగా ఉద్యమాలు చేస్తూ ఉంటే ప్రభుత్వానికి చీమ కొట్టినట్టు కూడా పట్టించుకోవడం లేదు కావున రాయలసీమ పశ్చిమ ప్రాంతంలో ప్రత్యేక ప్యాకేజీ గత ఎన్నికల హామీలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేనటువంటి పరిస్థితి నారా చంద్రబాబు నాయుడు గత రెండు సంవత్సరాలు గడుస్తున్న రాయలసీమకు ఏం మంచి చేశారని ముక్కు సూటిగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యార్థి సంఘాలుగా ప్రశ్నిస్తున్నాము ఇప్పటికైనా రాయలసీమ ప్రాంతాన్ని దృష్టిలో ఉంచుకొని ఆదోని జిల్లాగా ప్రకటించాలి మెడికల్ కళాశాల ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలి అలాగే నూతన జాబ్ కేలండర్ నోటిఫికేషన్ విడుదల ఇలా ఇవన్నీ చేయకుండా ఏ విధంగా రాయలసీమ ప్రాంతంలో అడుగు పెడతారని విద్యార్థి సంఘాలుగా నారా చంద్రబాబు నాయుడు అడుగుతున్నాము. ఈ సమావేశంలో మోహన్ బాలు శేఖర్ కిరణ్ రమేష్ విక్రమ్ రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.?

# జాతర కు పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు

కోసిగి, ఫిబ్రవరి -05 (పల్లెవెలుగు):

మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడే శ్రీ కోసిగి రేణుక యల్లమ్మ తల్లి జాతర సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, జాతరను శాంతియుతంగా, సవ్యంగా మరియు భద్రతతో నిర్వహించుటకు ఎమ్మిగనూరు డీఎస్పీ ఆధ్వర్యంలో కోసిగి సర్కిల్ సీఐ మండలి మంజునాథ్, యస్ఐ రమేష్ రెడ్డి పర్యవేక్షణలో పూర్తిస్థాయి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతర సమయంలో ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రద్దీ నియంత్రణ, దొంగతనాల నివారణ, మహిళలు, వృద్ధులు, పిల్లల రక్షణతో పాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోబడినవి. జాతర పరిసర ప్రాంతాల్లో పోలీస్ పికెట్లు, మొబైల్ గస్తీ, ట్రాఫిక్ సిబ్బంది నియామకం చేశారు. భక్తుల రాకపోకలను సజావుగా నిర్వహించుటకు ప్రత్యేక ట్రాఫిక్ ప్లాన్ అమలు చేయబడుచున్నది. రహదారులపై అనవసర వాహనాల నిలుపుదల జరగకుండా కఠినంగా నియంత్రణ చేపట్టబడినది. జాతర ప్రాంగణం పరిసరాల్లో నిరంతర నిఘా కొనసాగించుటకు పోలీస్ సిబ్బంది విధుల్లో ఉండనున్నారు. ఈ సందర్భంగా ప్రజలు, భక్తులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు స్వచ్ఛంద సంస్థల సభ్యులు అందరూ పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతరను విజయవంతం చేయవలసిందిగా పోలీస్ డిపార్ట్మెంట్ తరపున విజ్ఞప్తి చేశారు. జాతరకు వచ్చే భక్తులు తమ వాహనాలను పోలీసులు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే క్రమపద్ధతిలో నిలిపివేయవలెను. ప్రధాన రహదారులు, ఆలయ పరిసర ప్రాంతాల్లో వాహనాలను నిలిపివేయరాదు. అలా చేయడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నది, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండి, నగదు, మొబైల్ ఫోన్లు, బంగారు ఆభరణాలు వంటి విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవలెను. మహిళలు, వృద్ధులు, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, రద్దీ ప్రాంతాల్లో జాగ్రత్తగా కదలవలెను. వాహనాల్లో వచ్చి వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించి, రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించవలెను. రథోత్సవం సమయంలో అధిక రద్దీ ఉండే అవకాశమున్నందున, భక్తులు అందరూ ఓర్పుతో, శాంతంగా ఉండి, తోసుకోవడం, గందరగోళం సృష్టించకుండా పోలీస్ సిబ్బంది సూచనలను



అనుసరించవలెను. మద్యం సేవించడం, గొడవలకు పాల్పడటం, అశాంతి కలిగించే చర్యలు పూర్తిగా నిషేధించబడినవి. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా పరిస్థితులు కనిపించినచో వెంటనే సమీప పోలీస్ సిబ్బందికి లేదా కంట్రోల్ రూం కు సమాచారం ఇవ్వవలెను. జాతర నిర్వహణలో విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందితో సహకరించి, వారి ఆదేశాలను తప్పనిసరిగా పాటించవలెను. అందరూ పోలీస్ శాఖ సూచనలను గౌరవిస్తూ, పరస్పర సహకారంతో జాతరను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో, విజయవంతంగా నిర్వహించవలసిందిగా పోలీస్ శాఖ తరపున కోరారు.

## ఉపాధి హామీని కొనసాగించండి



రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళనలు

ప్రజాశక్తి యంత్రాంగం : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజి ఆర్ఎఎంజి పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యాన రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టారు. ఉపాధి చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని నినాదాలు చేశారు. పేదలకు ఉపాధిని దూరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చిందని, 60, 40 శాతం నిధులతో రాష్ట్రాలపై ఆర్థిక భారం పడుతోందని పలువురు నాయకులు తెలిపారు. ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికవర్గం జయప్రదం చేయాలని నాయకులు కోరారు. అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలంలోని ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసననుద్దేశించి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం మాట్లాడారు. ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని, కార్మికులకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి, రోజుకు రూ.600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. పోలవరం జిల్లాలోనూ పలుచోట్ల నిరసనలు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పలు మండలాల్లో తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టారు. చింతపల్లి, హుకుంపేట, అరకులోయల్లో జరిగిన నిరసనల్లో గిరిజన కార్మికులు పాల్గొన్నారు. కర్నూలు జిల్లా కల్లూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నానుద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. రాంభూపాల్ మాట్లాడుతూ.. ఉపాధి చట్టాన్ని కేంద్రం నిర్వీర్యం చేయడం తగదన్నారు. ప్రతి ఏటా బడ్జెట్‌లో రూ.మూడు లక్షల కోట్లు కేటా యించాల్సి ఉండగా ఈ ఏడాది రూ.92 కోట్లు కేటా యించిందన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ.. కేంద్రంలోని మిగతా 7లో ఎన్‌డిఎ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం స్ఫూర్తికి విఘాతం కలిగిస్తోందని విమర్శించారు. ఉపాధి చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే చర్యల్లో భాగంగానే విబిజి ఆర్ఎం జి పథకం తీసుకువచ్చిందన్నారు. ఈ పథకానికి టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు మద్దతు ఇవ్వడం విచారకరమన్నారు. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ సర్పవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లాలోని 16 మండలాల్లో ఎంపిడిఒ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టారు. నెల్లూరు, నంద్యాల, ఉమ్మడి పశ్చిమగోదావరి, ఒంగోలు, విజయనగరం జిల్లావ్యాప్తంగా తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టారు. కార్యదర్శివర్గ సభ్యులు వి. రాంభూపాల్ మాట్లాడుతూ.. ఉపాధి చట్టాన్ని కేంద్రం నిర్వీర్యం చేయడం తగదన్నారు. ప్రతి ఏటా బడ్జెట్‌లో రూ.మూడు లక్షల కోట్లు కేటా యించాల్సి ఉండగా ఈ ఏడాది రూ.92 కోట్లు కేటా యించిందన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ.. కేంద్రంలోని మిగతా 7లో ఎన్‌డిఎ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం స్ఫూర్తికి విఘాతం కలిగిస్తోందని విమర్శించారు. అనంతపురం జిల్లాలో ఆత్మకూరు, పుట్లూరు, సత్యసాయి జిల్లా పరిధిలో ధర్మవరం, ముదిగుబ్బ, చిలమత్తూరు, బత్తలపల్లి తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టిన అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టారు.

# దత్త సాయి ఆశ్రమంలో పూజలు నిర్వహించిన బుట్టా శివ నీలకంఠ





ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 5

ఎమ్మిగనూరు పట్టణంలోని ఎం.ఆర్.ఓ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న దత్త సాయి ఆశ్రమంలో మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ గారు పాల్గొని, శివ మాల ధరించిన శివ స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివ స్వాములకు భిక్ష వడ్డించి, స్వామి వారి ఆశీస్సులు పొందారు. మహా శివరాత్రి సందర్భంగా శివ మాల ధరించి నియమ నిష్ఠలతో దీక్ష చేపట్టి శివ నామస్మరణ చేస్తూ పాదయాత్రలు చేసే శివ స్వాములు భక్తి, త్యాగం, సేవాభావానికి ప్రతీకలని అన్నారు. లోక కల్యాణం కోసం శివ స్వాములు చేసే తపస్సు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. వారి సేవా భావం ప్రతి ఒక్కరిలో ధర్మ మార్గంలో నడిచే శక్తిని నింపుతుందని తెలిపారు. శివ స్వాముల ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రాజశేఖర్, చేనేత మల్లి, గోనెగండ్ల దొరబాబు, మిట్ట సోమాపురం సర్పంచ్ నరసింహులు, కోటేకల్ పాపన్న, తిమ్మాపురం బజారి, కోటేకల్ గద్దం వీరేష్,



గంజిల్లా నరసింహాచారి, కనకవీడు శివ భక్తాదులు తదితరులు పాల్గొన్నారు

# విద్యా పునాదిని దెబ్బతీస్తున్న కేంద్రం



ఫిబ్రవరి -05(పల్లెవెలుగు):
కేంద్రం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేలా ఉన్నది. 2026-27 బడ్జెట్‌లో విద్య మంత్రిత్వ శాఖకు కేటాయింపు చేసినది రూ.1,39,289 కోట్లు కాగా, 2025-26లో ఇది రూ.1,28,650 కోట్లు. నామమాత్రంగా పెరుగుదల ఉన్నా, వాస్తవ (ద్రవ్యోల్బణ సర్దుబాటు చేసిన) వ్యయం స్థిరంగా ఉంది. మొత్తం జీడీపీలో విద్య ఖర్చు సుమారు 3-4శాతం మాత్రమే. ఇది జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపి) సూచించిన ఆరు శాతం లక్ష్యానికి చాలా తక్కువ. కేంద్ర ప్రభుత్వ కేటాయింపు కేవలం జీడీపీలో 0.3శాతం. మొత్తం అంచనా ఖర్చు రూ.53.5 లక్షల కోట్లలో విద్య వాటా సుమారు 2.6శాతం. అనుపాతంగా చూస్తే, జీడీపీ పెరుగుతున్నప్పటికీ విద్యకు ప్రాధాన్యం తగ్గుతోంది.ఇతర దేశాలతో పోలిస్తే ఈ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది.జపాన్, చైనా, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి దేశాలు తమ జీడీపీలో ఆరు శాతం లేదా అంతకంటే ఎక్కువను విద్యపై ఖర్చు చేస్తున్నాయి. ఆర్థిక బలం, ఆవిష్కరణలు, సామాజిక స్థిరత్వానికి ప్రజా పెట్టుబడి కీలకమని అవి గుర్తించాయి. కానీ, భారతదేశం విద్యకు తగిన పెట్టుబడి లేకుండా ప్రపంచశక్తిగా మారాలనే ఆశయం బలహీనమైన పునాదిపై నిలబడింది. 2014-15లో ప్రభుత్వ పాఠశాలల సంఖ్య 11,07,101, 2023-24కు వచ్చేసరికి అవి 10,17,660కు తగ్గాయి. దశాబ్దకాలంలో 89,441 ప్రభుత్వ పాఠశాలలు మూసివేయబడ్డాయి. 33 లక్షల మంది విద్యార్థులు ఒక్క ఉపాధ్యాయుడే ఉన్న పాఠశాలల్లో చదువుతున్నారు. ఇంకా చెప్పాలంటే ప్రభుత్వ విద్యాసంస్థలలో తగిన పెట్టుబడి లేకపోవడం వల్ల డ్రాపౌట్‌లు పెరుగుతున్నాయి. ఇప్పటివరకు 65.7 లక్షల మంది పిల్లలు పాఠశాల వ్యవస్థ నుంచి బయటకు వచ్చారు. వీరిలో దాదాపు సగం మంది బాలికలే. ఇది పేదరికం, పాఠశాల మూసివేతలు, మాధ్యమిక పాఠశాలల కొరత, అసురక్షిత ప్రయాణం, ప్రజామద్దతు లేకపోవటం వంటి అంశాలతో సంబంధం కలిగి ఉన్నాయి. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు బడ్జెట్ 2026లో పునర్నమోదు, వారిని స్థిరంగా చేయడం నిలుపుదల సామాజిక మద్దతుకు సమగ్ర వ్యూహం లేదు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలపరచడం బదులు, ఎన్‌ఈపికి అనుసంధానమైన అంశాలపై అకాడెమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఎబిసి), నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌సిఎఫ్ఆర్), అపార్, పిఎం-శ్రీ దీక్ష వంటి పథకాలపై ఎక్కువగా దృష్టిపెట్టింది. అదేవిధంగా పబ్లిక్-ప్రయివేటు భాగస్వామ్యం(పిపిపి) మోడల్‌ను విద్యలో ముందుకు తీసుకొస్తోంది. ఇది సామర్థ్యం, ఆవిష్కరణ పేరుతో ప్రభుత్వ విద్యాసంస్థలను వాణిజ్యపరంగా మారుస్తోంది. ఖర్చును విద్యార్థులు, వారి కుటుంబాలపై మోపి, ప్రభుత్వవిద్యను ప్రయివేటు లాభాలకు తలుపులు బార్లా తెరుస్తోంది. ఉన్నత విద్యలో అంతర్జాతీయీకరణ, పరిశ్రమ విద్యాసంస్థల భాగస్వామ్యం, వికసిత భారత్ శిక్షా అధిష్ఠాన్(విబిఎస్ఎ) బిల్లుతో "తీవ్రమైన కేంద్రీకరణ" ద్వారా నియంత్రణ వ్యవస్థ ప్రతిపాదన ఇవన్నీ అధిక కేంద్రీకరణను, మార్కెట్ దృక్పథాన్ని సూచి స్తున్నాయి. ప్రజాపెట్టుబడికి బదులు నియంత్రణ పునర్వ్యవస్థీకరణకు ప్రాధాన్యమిస్తూ, ప్రజాస్వామ్య నియంత్రణను, సంస్థాగత స్వతంత్రతను బలహీనపరుస్తున్నాయి.ఈ నిర్లక్ష్యం పాఠశాలలు, విశ్వవిద్యాలయాలకే పరిమితం కాదు. ఐసిడిఎస్, మధ్యాహ్న భోజన పథకం వంటి పునాది సంక్షేమ విద్యావ్యవస్థలకూ విస్తరించింది. సక్షమ్ అంగన్‌వాడి పోషణ్ 2.0కు 2026-27లో కేటాయింపు రూ.23,100 కోట్లు మాత్రమే (గత సంవత్సరం రూ.21,960 కోట్లు). పోషకాహార ఖర్చు ప్రమాణాలు పెరుగుతాయని హామీనిచ్చినా, ఇది రోజుకు ఒక్కరికి కేవలం 38 పైసల పెరుగుదల మాత్రమే. ఇంకా 3.38 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలకు తాగునీటికే దిక్కులేదు. 4.61 లక్షలకు మరుగుదొడ్లు లేవు. ఇది బాల్య విద్య, పోషణ పునాదినే దెబ్బతీస్తోంది. అలాగే దేశంలో ఉన్నత విద్యను అభివృద్ధి చేయకపోవడంతో విద్యార్థులు అమెరికా, ఆస్ట్రేలియా, జార్జియా, చైనా, యు.కె. లాంటి దేశాలు వలసలు పోతున్నారు. దీని గురించి కనీస ప్రస్తావన బడ్జెట్‌లో లేదు. ఈ బడ్జెట్ విద్యను సామాజిక హక్కుగా కాకుండా మార్కెట్ ఆధారిత సేవగా మార్చుతోంది.లేకపోవడం వల్ల డ్రాపౌట్‌లు పెరుగుతున్నాయి. ఇప్పటివరకు 65.7 లక్షల మంది పిల్లలు పాఠశాల వ్యవస్థ నుంచి బయటకు వచ్చారు. వీరిలో దాదాపు సగం మంది బాలికలే. ఇది పేదరికం, పాఠశాల మూసివేతలు, మాధ్యమిక పాఠశాలల కొరత, అసురక్షిత ప్రయాణం, ప్రజామద్దతు లేకపోవటం వంటి అంశాలతో సంబంధం కలిగి ఉన్నాయి. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు బడ్జెట్ 2026లో పునర్నమోదు, వారిని స్థిరంగా చేయడం నిలుపుదల సామాజిక మద్దతుకు సమగ్ర వ్యూహం లేదు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలపరచడం బదులు, ఎన్‌ఈపికి అనుసంధానమైన అంశాలపై అకాడెమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఎబిసి), నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌సిఎఫ్ఆర్), అపార్, పిఎం-శ్రీ దీక్ష వంటి పథకాలపై ఎక్కువగా దృష్టిపెట్టింది. అదేవిధంగా పబ్లిక్-ప్రయివేటు భాగస్వామ్యం(పిపిపి) మోడల్‌ను విద్యలో ముందుకు తీసుకొస్తోంది. ఇది సామర్థ్యం, ఆవిష్కరణ పేరుతో ప్రభుత్వ విద్యాసంస్థలను వాణిజ్యపరంగా మారుస్తోంది. నైపుణ్యాలు, క్రెడిట్లు, ఉద్యోగయోగ్యతకు ప్రాధాన్యమిస్తూ, ప్రజా పెట్టుబడి, ఉపాధ్యాయ నియామకాలు, సామాజిక రక్షణను పక్కన పెట్టింది. సంకుచితమవుతున్న ప్రభుత్వ పాఠశాలలు, ఒక్క ఉపాధ్యాయుడే ఉన్న తరగతులు, భారీ డ్రాపౌట్‌లు, వాణిజ్యీకరించిన సంస్థలు, పెరుగుతున్న సామాజిక విభేదాలపై అభివృద్ధి చెందిన భారత్ నిర్మించలేం. వికసిత భారత్ నినాదం కేవలం మాటలకే పరిమితం కాకుండా ఉండాలంటే, ప్రజావిద్యను మళ్లీ సార్వత్రిక హక్కుగా గుర్తించి జాతీయ ప్రాధాన్యతగా పెట్టాలి.తాగునీటికే దిక్కులేదు. 4.61 లక్షలకు మరుగుదొడ్లు లేవు. ఇది బాల్య విద్య, పోషణ పునాదినే దెబ్బతీస్తోంది. అలాగే దేశంలో ఉన్నత విద్యను అభివృద్ధి చేయకపోవడంతో విద్యార్థులు అమెరికా, ఆస్ట్రేలియా, జార్జియా, చైనా, యు.కె. లాంటి దేశాలు వలసలు పోతున్నారు. లేకపోతే, భారత వృద్ధి విస్తృతంగా కనిపించినా పునాదులు బలహీనంగానే ఉంటాయి.

# కోసిగి శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరకు ఆహ్వానం







**-ముఖ్య అతిథులుగా వైఎస్సార్సీపీ రాంపురం రెడ్డి సోదరులు.**

కోసిగి, ఫిబ్రవరి -05(పల్లెవెలుగు):
మండల కేంద్రంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఈ నెల 7వ తేదీన జరిగే సందర్భంగా కోసిగి మండల ఎంపిపి పి. ఈరన్న మండల వైయస్ ఆర్ సి పి నాయకులు నాడిగేని నాగరాజు, కాంట్రాక్ట్ నాగరాజు, గానిగి వీరాస్వామి, కోరివి నాగరాజు, ఆధ్వర్యంలో గురువారం మాజీ టిటిడి పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి, వైఎస్సార్సీపీ నేత ధరణీ రెడ్డి, మండల ఇంచార్జీ మురళి మోహన్ రెడ్డి కి శనివారం రోజు జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ రథోత్సవముకు ఆహ్వానము పత్రిక అందజేస్తూ పిలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి. వెంకటేశ్వర్లు,దత్తు కుమార్, బాపురం అంజనేయులు,కామన్ దొడ్డి వీరేష్, తిమ్మయ్య, కామన్ దొడ్డి వీరారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయుని హుండీ లెక్కింపు రూ. 21.89 లక్షలు ఆదాయం







**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు గురువారం నిర్వహించిన హుండీ లెక్కింపు వల్ల రూ. 21,89,794/- లు నగదు, 7 గ్రాముల 500 మిల్లీ గ్రాముల బంగారం, 539 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. నవంబర్ 30 నుండి నేటి వరకు ఈ ఆదాయము వచ్చిందని, ఈ లెక్కింపు సమూహ దేవస్థానము లు కార్యనిర్వాహణాధికారి వి.జనార్ధన్ పర్యవేక్షణలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి, నారాయణ స్వామి, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, బాణ శ్రీనివాసరెడ్డి, ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ వి.సుబ్బరాయుడు, సిబ్బంది, నంద్యాల బాలాజీ సేవా సంస్థ, శ్రీరామ సేవా సంస్థ, తిరుమల బాలాజీ సంస్థ నంద్యాల వారు, పోలీసులు సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమకు జీవనాధారం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్

## ఇది పూర్తైతేనే శాశ్వత నీటి భద్రత -బుట్టా రేణుక





ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 5
రాయలసీమ హక్కు గా రావాల్సిన కృష్ణ నదీ జలాల వాటాను కాపాడే ఇన్సూరెన్స్‌లాంటి కీలక నిర్మాణమే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక స్పష్టం చేశారు.బి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌తో పాటు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పూర్తయ్యే వరకు రాయలసీమకు శాశ్వత నీటి భద్రత ఉండదని, అందుకే ఈ రెండు ప్రాజెక్టులను సంపూర్ణంగా పూర్తి చేయడం అత్యవసరమని ఆమె అన్నారు. రాయలసీమ దశాబ్దాలుగా నీటి కష్టాలతో అల్లాడుతున్న ప్రాంతమని, కృష్ణ జలాలపై న్యాయమైన హక్కులు ఉన్నప్పటికీ ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసుకున్న చీకటి ఒప్పందాల కారణంగా ఆ నీరు రాయలసీమకు చేరడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.బి బిపోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారానే రాయలసీమకు న్యాయమైన నీటి వాటా సాధ్యమవుతుందని, ఈ ప్రాజెక్టు ద్వారా కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లోని లక్షలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఇది కేవలం ఒక ప్రాంతీయ సమస్య కాదని, రాయలసీమ అభివృద్ధి చెందితేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆమె పేర్కొన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, వ్యవసాయం నిలబడితే గ్రామీణ జీవనం పుంజుకుంటుందని స్పష్టం చేశారు. ఈ దిశగా నిజాయితీగా పనిచేసిన నాయకుడు దివంగత మహానేత, అపర భగీరథుడు డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి ని, ఆయనే రాయలసీమకు సాగునీటి ఆశ చూపించారని గుర్తు చేశారు. ఆశయాలను కార్యరూపంలోకి తీసుకువెళ్లిన నాయకుడు వారి తనయుడు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారేనని ఆమె తెలిపారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాలంలోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు నిజమైన వేగం వచ్చిందని, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన ఏకైక ప్రభుత్వం వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆమె అన్నారు. యావత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం వైయస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని ఆమె పిలుపునిచ్చారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాయలసీమకు నీటి భద్రత, రాష్ట్రానికి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలను పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభలో బుట్టా రేణుక ప్రసంగిస్తూ వెల్లడించారు.

# 20 నుంచి ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత సీట్లకు దరఖాస్తు


పల్లె వెలుగు ఫిబ్రవరి 5
ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం కింద ప్రైవేట్ పాఠశాలల్లో 2026-27 విద్యాసంవత్సరానికి సంబంధించి 1వ తరగతిలో పేద పిల్లల ప్రవేశాలకు ఈ నెల 6 నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న, బలహీన వర్గాల పిల్లలకు రాష్ట్రంలో వారి నివాస సమీప ప్రాంతంలో అన్ని ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో 25శాతం సీట్లు కేటాయిస్తామని సమగ్రశిక్ష డైరెక్టర్ బి శ్రీనివాసరావు గురువారం పేర్కొన్నారు. ఈ నెల 20 నుంచి మార్చి 10 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. వివరాలకు సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులను సంప్రదించవ చ్చని, టోల్‌ఫ్రీ నెంబర్ 18004258599 ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న, బలహీన వర్గాల పిల్లలకు రాష్ట్రంలో వారి నివాస సమీప ప్రాంతంలో అన్ని ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో 25శాతం సీట్లు కేటాయిస్తామని సమగ్రశిక్ష డైరెక్టర్ అన్ని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలు ఆన్‌లైన్ పోర్టల్‌లో ఈ నెల 7 నుంచి 16వ తేది వరకు నమోదు చేయాలని, దరఖాస్తులను బట్టి విద్యార్థుల ప్రవేశానికి అర్హతను నిర్ణయిస్తారని తెలిపారు.



# కార్పొరేట్ సేవలో విద్యుత్ రంగం భూ కేటాయింపులే ప్రధాన ఎజెండా

**పల్లె వెలుగు ఫిబ్రవరి 5**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎ.పి.ఇ.ఆర్.సి) నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ జనవరి 27న కర్నూలులో ముగిసింది. 2026-27 ప్రతిపాదిత టారిఫ్‌పై 71 మంది అభ్యంతరాలు తెలిపారు. భూ కేటాయింపులే ప్రధాన ఎజెండాగా జనవరి 28వ తేదీన జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో 32 అంశాలలో 24 అంశాలు భూ కేటాయింపులకు సంబంధించినవే. ఇందులో విద్యుత్ ప్రాజెక్టులకు 5975.64 ఎకరాలను 33 ఏళ్ల లీజుతో ప్రభుత్వ, ప్రైవేటు భూములను రిలయన్స్ కంపెనీకి, ఎ.పి సోలార్ పవర్ కార్పొరేషన్‌కు అప్పగించేందుకు ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని వనరులను విద్యుత్ రంగంలోని కార్పొరేట్ శక్తులకు పందేరం చేస్తున్నారనటానికి తాజా ఉదాహరణ ఇది. వాస్తవంగా నియంత్రణ మండలి సమక్షంలో అభ్యంతరాలు వ్యక్తం చేసిన వాటిలో ప్రస్తుత విద్యుత్ ఉత్పత్తి ఒప్పందాలు కూడా ఉన్నాయి. 23 వేల మెగావాట్లకు డిస్కంలు ఒప్పందాలు చేసుకున్నాయని, గత ఏడాది వేసవిలో 13 వేల మెగావాట్లకు గ్రిడ్ డిమాండ్ చేరిందని ఇదే ఇప్పటి వరకూ అధికమైందని మిగులు విద్యుత్ ఉండగా అవసరం లేకపోయినా చేసుకున్న అడ్డగోలు ఒప్పందాలతో డిస్కంలు ఆర్థిక భారంతో కుదేలు అవుతున్నాయన్న విమర్శ వచ్చింది. వీటి నుంచి పాఠాలు నేర్చుకోకపోగా కూటమి ప్రభుత్వం ప్రజల సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టటానికి తహతహ లాడుతుందనటానికి మంత్రివర్గ నిర్ణయం ఓ సూచిక. మిగులు విద్యుత్ ఉందంటూ ప్రభుత్వ రంగ జెన్‌కో థర్మల్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సెకీ ఒప్పందం ద్వారా 7 వేల మెగావాట్లు, యాక్సిస్ కంపెనీ 600 మెగావాట్లు, పి.ఎం కుసుమ్ కింద 3725 మెగావాట్లకు డిస్కంలు ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ ఒప్పందాలన్నీ అమలులోకి రానున్నాయి. దీంతో భారీగా మిగులు విద్యుత్ ఉంటుంది. 9 వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఒప్పందాలు కాగా మిగిలిన 13 వేల మెగావాట్లు సోలార్, విండ్ ఒప్పందాలు పీక్ సమయాలలో సోలార్ విద్యుత్ అందుబాటులో లేకపోవడం వల్ల బహిరంగ మార్కెట్ నుంచి యూనిట్‌కు కనీసం రూ.10 పెట్టి కొనుగోలు చేయాల్సి వస్తున్నదని డిస్కంలు తమ నివేదికలలో ప్రస్తావించాయి. ఒక్క 2024-25లోనే 5,282 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను మార్కెట్ నుంచి కొనుగోలు చేసి ఆ భారాన్ని వినియోగదారులపై నెట్టివేశారు. కార్పొరేట్ శక్తులకు మేలు చేయాలని, వాటి నుంచి తాము లాభపడాలన్న ఆత్రుత పాలకవర్గాలలో కనిపిస్తుంది. తారాస్థాయికి చేరిన అవినీతి. నియంత్రణ మండలి ఎదుట అభ్యంతరాలు వ్యక్తం చేసిన వారిలో అవినీతిని ప్రధాన సమస్యగా చర్చ చేయడం విశేషం. అదానీ సౌర విద్యుత్ ఒప్పందం (సెకీ ఒప్పందం) ఏడాదికి 7 వేల మెగావాట్లు (17 వేల మిలియన్ యూనిట్లు) ఆద్యంతం వివాదాస్పదమే. క్రోనీ క్యాపిటలిజంకు ఇది పరాకాష్ట (ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం). స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అసెంబ్లీలో ఈ ఒప్పందం గురించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు లక్షా యాభై వేల కోట్ల రూపాయల నష్టం జరిగిందని అన్నారు. రూ.1750 కోట్ల లంచం తీసుకున్నారని, జగన్‌మోహన్ రెడ్డి లడ్డూలా దొరికాడని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. లడ్డూలా దొరికితే మాజీ ముఖ్యమంత్రిని జైలుకు పంపకుండా, ఆ ఒప్పందాన్ని రద్దు చేయకుండా ఎందుకు కొనసాగిస్తున్నారన్న ప్రశ్నకు ఒప్పందం రద్దు చేసుకున్నా, ఒక్క యూనిట్ విద్యుత్‌ను కొనుగోలు చేయకపోయినా రూ.3 వేల కోట్ల రూపాయల జరిమానా విధిస్తారన్న నిబంధన కారణంగా ఒప్పందం అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెబుతున్నారు. ఇలాంటి నిబంధన ఎక్కడ ఉందో మాత్రం స్పష్టం చేయరు. అసలు కథ ఏమిటంటే ఈ ఒప్పందం వెనుక ఉన్నది 'అదానీ'. గత ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నా ప్రశ్నించకపోవటానికి ప్రధాన కారణం అదానీనే. ప్రధాన ప్రతిపక్షానికి, కూటమిలోని పార్టీలకు సెకీ ఒప్పందం గురించి మాట్లాడాలంటే 'వణుకు' పుడుతున్నది. రూ.2.49పై యూనిట్ విద్యుత్ కొనుగోలు చేస్తే లక్షన్నర కోట్ల రూపాయలు నష్టం సంభవిస్తుందని ఆరోపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీతో 25 ఏళ్ల కాల పరిమితితో 400 మెగావాట్ల విండ్-సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టలకు సంబంధించి యూనిట్ ధర రూ.5.50 పైసల నుంచి ప్రారంభించి రూ.4.60 పైసలకు ఒప్పందం చేసుకున్నారు. రూ.2.49కు కొనడం వల్ల జరిగే నష్టం గురించి గుండెలు బాదుకున్న




చంద్రబాబుగారు రూ.4.60కు ఎలా ఒప్పందం చేసుకుంటారు? విద్యుత్ కొనుగోలు ఒప్పందాలతో తమకు నచ్చిన వారికి ప్రజల సంపదను కట్టబెట్టడంలో కూటమి పార్టీలకు, ప్రధాన ప్రతిపక్షానికి పెద్ద తేడాలు లేవు. ఒక్క యూనిట్ విద్యుత్ కొనకుండా రూ.1200 కోట్లు హిందూజా కంపెనీకి డబ్బులు చెల్లించిన ఘనమైన చరిత్ర మన రాష్ట్రానికే దక్కింది. ట్రాన్స్‌ఫార్మర్ల కుంభకోణం. 2019లో రూ.56,422 విలువకు కొనుగోలు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను 2022 నాటికి రూ.1,39,999 అంటే రూ.84 వేలకు పైగా అదనంగా చెల్లించి కొనుగోలు చేశారు. హర్యానాలో ఇ.సి.ఇ ఇండిస్ట్రీస్ లిమిటెడ్ నుంచి ఇవి కొనుగోలు చేస్తున్నారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు చాలా తక్కువ ధరలకు ట్రాన్స్‌ఫార్మర్లను కొనుగోలు చేస్తుండగా మన రాష్ట్రం నుంచి భారీగా ధరను పెంచి కొన్నారు. అదానీ బినామీ సబ్ కాంట్రాక్టర్‌గా ఉన్న షిరిడీ సాయి కంపెనీకి గతంలో రూ.92 వేల కోట్లకు ఆర్డర్‌ను ఇచ్చారు. ఇదే ధరలకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం 2026వ సంవత్సరానికి 10 వేల ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చింది. తెలంగాణతో పోలిక చేసుకుంటే 20 ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలుకు ఎ.పి పై పడిన భారం రూ.14.65 కోట్లుగా తేలింది. ట్రాన్స్‌ఫార్మర్లు, కండక్టర్లు, ఇన్సులేటర్లు తయారీకి షిరిడీ సాయి కంపెనీకి కేవలం రూ.20 కోట్ల వారంటీతో రూ.92 వేల కోట్ల ఆర్డర్లు ఇచ్చారని పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆధారాలతో సహా అభ్యంతరదారులు వాదనలు వినిపించారు. కోట్లాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్లు వారంటీ గడువుకు ముందే చెడిపోతున్నాయని, ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. మరమ్మతులకు గురయ్యే ట్రాన్స్‌ఫార్మర్లను రైతులే విప్పి ట్రాక్టర్లతో తీసుకెళ్లి రిపేర్లు చేయించి తీసుకొచ్చి తెలిసీ, తెలియక కనెక్షన్లు ఇవ్వటానికి చేతులు పెట్టి ప్రాణాలు కోల్పోతున్నారని రైతులు వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సిబ్బంది లేకపోవడంతో సమస్యలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. విద్యుత్ రంగంలో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా ఉన్నది విద్యుత్ స్తంభాల కుంభకోణం. శాంపిల్ అంటూ 5 కోట్ల విలువైన పనులు ఇచ్చారు. 15 విద్యుత్ సర్కిళ్లలో ఎస్.పి.డి.సి.ఎల్, సి.పి.డి.సి.ఎల్ పరిధిలో 15 వేల స్తంభాలు కొనుగోలు చేశారు. శాంపిల్ అంటే ఐదో, పదో కొంటారు. 15 వేల స్తంబాలు కొంటారా? అని విజ్ఞులు ముక్కున వేలేసుకుంటున్నారు. రోడ్ల మధ్యన వచ్చే క్రాసింగుల దగ్గర టవర్లను వినియోగించటం విద్యుత్ విభాగంలో ఆనవాయితీ. అనంతపురం, కడప, నెల్లూరు జిల్లాలలో క్రాసింగులకు కాకుండా వరుసగా స్తంభాలకు బదులు టవర్లు వేస్తున్నారని ఒక్కో టవర్‌పై రూ.4 నుంచి 5 లక్షలు ఖర్చు చేస్తుండడంతో ఒక్కో టవర్‌పై రూ.2 లక్షలు ఆదాయం కమీషన్ కింద ఉంటుందని ఒక్క ఆర్డర్‌లోనే రూ.343 కోట్ల అవినీతి జరిగిందని ఫిర్యాదులు వచ్చాయి. అదానీ స్మార్ట్ మీటర్లు. రూ.2 వేలు కూడా విలువ చేయని స్మార్ట్ మీటర్లకు రూ.10 వేల చొప్పున కోటి మీటర్లు కొనుగోలు చేశారని ఇది రూ.29 వేల కోట్ల స్కాంగా ఇ.ఆర్.సి కి నివేదన జరిగింది. అదానీ కంపెనీ మెయిన్ కాంట్రాక్టర్ కాగా షిరిడీ సాయి సబ్ కాంట్రాక్టర్ మీటర్ల ఏర్పాటుకుగాను ఓ కార్పొరేట్ కంపెనీకి (అదానీ) తిరుపతిలోని ఎస్.పి.డి.సి.ఎల్ ప్రధాన కార్యాలయంలోని సగం బిల్డింగ్‌ను కేటాయించారంటే అదానీ లేదా షిరిడీ సాయి కంపెనీల ప్రభావం ఎలా ఉందో అర్థం అవుతుంది. జగన్, బాబు ఏ ప్రభుత్వ హయాంలోనైనా షిరిడీ సాయి కంపెనీ 'హవా' తగ్గకపోవటం విశేషం. రుణాల ఊబిలో.. విద్యుత్ రంగం రుణాల ఊబిలో కూరుకుపోయింది. పాలక పార్టీల సంస్కరణల వల్ల ప్రజలకు నష్టం కలిగింది. కార్పొరేట్ కంపెనీలకు లాభం జరిగింది. రూ.1,23,000 కోట్ల రుణాల ఊబిలోకి డిస్కంలు కూరుకుపోయాయి. ఏడాదికి వడ్డీ కింద రూ.481 కోట్లు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడింది. వడ్డీ చెల్లింపులో సగం కాంట్రాక్టు కార్మికులకు కేటాయించినా 26 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు పర్మినెంట్ ఉద్యోగులకు ఇచ్చే వేతనం ఇవ్వవచ్చునని నిపుణులు అంటున్నారు. సబ్సిడీలు బకాయిలు. ప్రభుత్వం ప్రకటిస్తున్న పథకాలకు డిస్కంలను బలి చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల పేరిట 10,067 లేఔట్లను వేయగా ఒక్క ఎస్.పి.డి.సి.ఎల్ పరిధిలోని లేఔట్‌లలో రూ.7,080 కోట్ల భారం 2021లో డిస్కంపై పడింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం రెస్కో నుంచి రూ.635.36 కోట్లు బకాయిలు. ఉండగా, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు రూ.5 వేల కోట్లు, స్థానిక సంస్థలు రూ.3,305 కోట్లు మొత్తం రూ.9 వేల కోట్లు ప్రైవేటు సంస్థల నుంచి రూ.6,288.37 కోట్లు బకాయిలు రావాల్సి ఉంది. నష్టాలు అంతా వ్యవసాయం కిందే. తాము చేస్తున్న తప్పులను తగ్గించి చూపుకోవటానికి డిస్కం అధికారులు నానా తంటాలు పడుతున్నారు. నష్టాలకు కారణం వ్యవసాయ బోర్లపై నెట్టేస్తున్నారు. ఉచితంగా ఇస్తున్న విద్యుత్ పేరిట చూపుతున్నారు. వాస్తవంగా 2023-24లో వ్యవసాయం కింద 6,583 మిలియన్ యూనిట్ల వినియోగంలో 5,900 మిలియన్ యూనిట్లను ఉచిత విద్యుత్ కింద నియంత్రణ మండలి అంచనా వేయగా 9,800 మిలియన్ యూనిట్ల వినియోగాన్ని చూపి 9,334 మిలియన్ యూనిట్లను ఉచిత విద్యుత్ కింద డిస్కాంలు చూపాయి. 'టైమ్ ఆఫ్ డే'. పీక్ వేళల్లో పరిశ్రమల నుంచి యూనిట్‌పై 0.50 పైసలు అదనంగా వసూలు చేసే నియమాన్ని వాణిజ్య సర్వీసులకు అమలు చేయాలన్న ప్రతిపాదన ఈ ఏడాది ఎ.ఆర్.ఆర్ లో పేర్కొన్నారు. 0.50 పైసలు రూపాయికి మార్చుతూ ప్రతిపాదించారు. రాబోయే రోజుల్లో గృహ విద్యుత్ కనెక్షన్లకు టి.ఓ.డి వర్తించనున్న నేపథ్యంలో ఈ విధానాన్ని రద్దు చేయాలని సిపిఎం విజ్ఞప్తి చేసింది. కార్మికుల గురించి పట్టించుకోరా..విద్యుత్ రంగంలోని 26 వేల మంది కాంట్రాక్టు కార్మికులు తెలంగాణ తరహాలో తమను విలీనం చేయమని కోరారు. కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయటం ద్వారా తమకు వెసులుబాటు కల్పించాలని వారు కోరారు. కాగా కాంట్రాక్టర్లకు 5 శాతం కమీషన్ ఇచ్చి కార్మికులకు కోత విధిస్తున్నారు. సబ్ స్టేషన్లలో పనిచేసే కార్మికుల వెతలు చెప్పనక్కరలేదు. 50 వేల నుంచి లక్షాయాభై వేల మంది ప్రజలకు వెలుగునిచ్చే సబ్‌స్టేషన్లలో కార్మికులకు మరుగుదొడ్లు ఉండవు, ప్రహరీలు లేవు, వర్షాకాలంలో మోకాలి లోతు నీళ్లలో విద్యుత్ బటన్‌లు ఆన్ చేయాలి. పాములు, విషపురుగులతో సావాసం సరేసరి. కార్మికుల గోడు ఇలా ఉంటే వీరి బతుకు పునాదిపై కార్పొరేట్ల దోపిడీ ఎలా ఉందో పాఠకులకు అర్థమై ఉంటుంది.

# పురపోరులోనూ పాలకులకు పరాభవమే



**పల్లె వెలుగు ఫిబ్రవరి 5**

పంచాయతీల పోరు అయిపోయింది.. పట్టణాల వంతు వచ్చింది. పంచాయతీ ఎన్నికల్లో నలభై శాతం గ్రామాలు కర్రుకాల్చి కాంగ్రెస్‌కు వాతపెట్టాయి. ఇప్పుడు పట్టణాల ఓటర్లకు అవకాశం లభించింది. తెలుగుదేశం పార్టీ విశ్వాసపాత్రుడైన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ జెండా కప్పుకొని అధికారంలోకి వచ్చిన రెండేండ్లలో పల్లెల్లోనే కాదు.. పట్టణాల్లో జరిగిన విధ్వంసం కూడా అంతాఇంతా కాదు. తెలంగాణ సాధించిన తర్వాత అన్ని అడ్డంకులను అధిగమించి చక్కగా పట్టాలపైన వెళ్తున్న దశలో తెలంగాణ ఒక్కసారిగా పట్టాలు తప్పింది. పదేండ్ల పాటు.. అర్బన్ ఎకానమీతోపాటుగా, రూరల్ ఎకానమీని సమాంతరంగా సమతుల్యతతో నడిపించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిది. ప్రజల్లో సంతృప్తిస్థాయి పెరిగితే.. వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. పర్యవసానంగా వారు మానవవనరులై రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతంగా నిలుస్తారన్న కేసీఆర్ దార్శనికతకు అనుగుణంగా పదేండ్లపాటు పాలన సాగింది. పల్లె ప్రగతితోపాటుగా పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని కేసీఆర్ విజయవంతంగా అమలు చేశారు. పట్టణ ప్రగతి కార్యక్రమానికి 10 శాతం గ్రీన్ బడ్జెట్‌ను కేటాయించారు. పట్టణాల్లో పారిశుధ్యం, వర్షపు నీరు, మురుగునీటి నిర్వహణ వ్యవస్థల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన వంటి చాలా అంశాలపై ఒకేసారి దృష్టి సారించి రాష్ట్రంలోని అన్ని పట్టణాలను ప్రగతిబాట పట్టించారు. అన్ని జిల్లా కేంద్రాలకు కనెక్టివిటీని పెంచారు. రాష్ట్ర రహదారుల మౌలిక సదుపాయాల కల్పనలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికీ నల్లా నీళ్లు అందాయి. గృహ నిర్మాణ రంగంలోనూ విప్లవాత్మక విధానాలు అమలు చేశారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ అందించారు. అభివృద్ధిని హైదరాబాద్‌తోపాటు జిల్లాలకు వికేంద్రీకరించారు. ములుగు లాంటి ఏజెన్సీ ప్రాంతాలను మున్సిపాలిటీలు చేయడం ద్వారా అభివృద్ధికి రాచబాట పరిచారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణాల్లో రియల్ ఎస్టేట్ రంగం అనూహ్యమైన అభివృద్ధి సాధించింది. కానీ రేవంత్‌రెడ్డి పాలన వచ్చిన తర్వాత మొట్టమొదట విధ్వంసమైన రంగం రియల్ ఎస్టేటే. రెండేండ్లయినా కూడా ఇంకా కోలుకోలేదు. దీనికి తోడు హైడ్రా వ్యవస్థను నగరం మీదికి వదిలారు. పేదలను బయటకు ఈడ్చి పడేసి, ఇండ్లు కూల్చేసిన ఘటనలు ఎన్నో. ఇదే హైడ్రా ఏ రోజు కూడా చెరువులు దిగమింగిన గద్దల జోలికి మాత్రం పోనే లేదు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల తర్వాత హైడ్రాను రాష్ట్రంలోని మిగతా పట్టణాలన్నింటికీ విస్తరించాలన్న ఆలోచనతో ఉన్నట్టు కనబడుతున్నది. అదే జరిగితే.. ఇక పేదల గోడు వినేవాడే ఉండడు. కాంగ్రెస్ పాలనలో మంత్రులు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు చేస్తున్న పని ఒకటే. మున్సిపాలిటీలకు నాలుగు వైపులా ఆఫీసులు ఏర్పాటు చేసుకోవటం, ఎవరు ఇల్లు కట్టినా, రోడ్డు వేసినా.. అపార్టుమెంట్ల నిర్మాణం చేపట్టినా, వాళ్ల నుంచి కమీషన్లు వసూలు చేయడం.. ఎక్కడ భూమి కనిపిస్తే.. అక్కడికి పోయి కబ్జాలు చేయడం, ఎవరైనా గట్టిగా మాట్లాడితే హైడ్రాను తెస్తామంటూ బెదిరించడం తప్ప మరేమీ చేయడం లేదు. చివరకు వర్సిటీల భూములపైనా రేవంత్ సర్కార్ పెద్దలు కన్నేశారు. భూములు అమ్ముకోవద్దంటూ విద్యార్థులు ఉద్యమాలు చేస్తున్నారు. బీఆర్‌ఎస్ హయాంలో పట్టణాల్లో బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశారు. ఉచిత డయాగ్నొస్టిక్ సెంటర్లు నెలకొల్పారు. వరంగల్ మహానగరంలో దేశంలోనే అత్యాధునిక సౌకర్యాలతో సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మాణం చేపట్టారు. రేవంత్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ దవాఖాన నిర్మాణం నిలిచిపోయింది. ఇక నగరంలో బస్తీ దవాఖానలు పడకేశాయి. డయాగ్నొస్టిక్ సెంటర్లు మూతపడ్డాయి. కాంగ్రెస్ పాలకులు వైద్యరంగాన్ని సర్వనాశనం చేశారు. బీఆర్‌ఎస్ హయాంలో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ అంటే ప్రతిష్ఠాత్మక శాఖగా గుర్తింపు పొందింది. ఆ శాఖను నిర్వహించిన కేటీఆర్ దేశవ్యాప్తంగా గొప్ప పేరు సాధించారు. ప్రతి పట్టణంలోనూ ట్యాంక్‌బండ్‌ల నిర్మాణం జరిగింది. చిన్న మున్సిపాలిటీల్లో ఒకటి, పెద్ద మున్సిపాలిటీల్లో రెండు, కార్పొరేషన్లలో నాలుగు చొప్పున వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లను ఏర్పాటు చేశారు. వీటిలో చాలావరకు పూర్తయ్యాయి. పనులు మధ్యలో ఉన్న మాట మిగిలితే.. ఆ పనులు రెండేండ్లుగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు తయారైంది. పనులు చేయడానికి ఏ ఒక్క కాంట్రాక్టర్ కూడా ముందుకు రావటం లేదు. తాజాగా ఖమ్మంలో పురపాలక ఎన్నికల ప్రచారంలో రెవెన్యూ మంత్రి మాట్లాడుతూ.. నల్లాల్లో మురికి నీళ్లొస్తున్నాయంటూ ఆరోపణలు వస్తున్నాయి. మమ్మల్ని గెలిపిస్తే.. చక్కని నీళ్లను అందిస్తాం అని హామీ ఇచ్చారు. ఇప్పుడు తామే అధికారంలో ఉన్న సంగతి మంత్రి మరచిపోయారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఐటీ రంగాన్ని తెలంగాణలోని అన్ని పట్టణాలకు విస్తరించేలా ప్రణాళికలు అమలు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఏకంగా టీహబ్‌కు మంగళం పాడటానికి ప్రయత్నించారంటే.. పట్టణాభివృద్ధి శాఖను తన దగ్గరే పెట్టుకున్న రేవంత్ ఆలోచన ఏమిటో అర్థమవుతున్నది. ఇక పట్టణాల్లో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులు అసంతృప్తిగా ఉన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు బీఆర్‌ఎస్ చేసిన మేలు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ, ఏ ఒక్క ప్రభుత్వమూ చేయలేదు. ఉద్యోగులు రిటైర్ అయితే.. అదే రోజు బెనిఫిట్స్ అందించి, ప్రభుత్వ వాహనంలో ఇంటి దగ్గర దింపే సంప్రదాయాన్ని కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించింది. రేవంత్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంటి దగ్గర దింపడం మాట దేవుడెరుగు.. రిటైరైన వారికి బెనిఫిట్లు కూడా ఇవ్వడంలేదు. రిటైరైన పలువురు ఆత్మహత్యలు చేసుకోగా, కొందరు ఆందోళనతో గుండెపోటు వచ్చి చనిపోయారు. పట్టణాల్లో తెల్లరేషన్ కార్డులు ఉన్న వారికి ఆస్తిపన్ను తగ్గిస్తామంటూ రేవంత్ ఇచ్చిన హామీ గంగలో కలిసింది. రెండేండ్ల కిందటి వరకు కేంద్ర ప్రభుత్వం పట్టణాలకు సంబంధించి ఏ అవార్డు ఇచ్చినా.. మొదటి వరుసగా తెలంగాణ రాష్ట్రం ఉండేది. ఇంటి మనిషిని వదులుకొని.. వలస మనిషికి బంటును నమ్మి నెత్తిన పెట్టుకున్నందుకు ఫలితం ఏమిటో ప్రజలకు అర్థమైంది. ఇక మిగిలింది.

# పరిశ్రమలకు భూములివ్వం-అధికారులను అడ్డుకున్న రైతులు

**పల్లె వెలుగు ఫిబ్రవరి 5**

ప్రైవేట్ కంపెనీ ఏర్పాటుకు తమ భూమిలిచ్చేది లేదని గుడుపల్లె మండలం పొగురుపల్లె గ్రామస్తులు తెగేసి చెప్పారు. గ్రామసభ నిర్వహించడానికి వీల్లేదంటూ నిరసన వ్యక్తం చేశారు. వివరాలిలా ఉన్నాయి. పొగురుపల్లెలో గ్రామ సభ జరపరాదంటూ రోడ్డుపై నిరసన తెలుపుతున్న గ్రామస్తులు. పొగురుపల్లిలో అధికారులను అడ్డుకున్న రైతులు. తమ పొట్టకొట్టవద్దంటూ గ్రామసభలో నిరసన. ప్రైవేట్ కంపెనీ ఏర్పాటుకు తమ భూమిలిచ్చేది లేదని గుడుపల్లె మండలం పొగురుపల్లె గ్రామస్తులు తెగేసి చెప్పారు. గ్రామసభ నిర్వహించడానికి వీల్లేదంటూ నిరసన వ్యక్తం చేశారు. వివరాలిలా ఉన్నాయి.



పొగురుపల్లె సమీపంలో ఎడిడాస్ కంపెనీ ఏర్పాటుకు 94 ఎకరాలు, ఏతర్ బ్యాటరీ కంపెనీకి 130 ఎకరాలను సేకరించేందుకు ఇటీవల రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. రైతుల అభిప్రాయ సేకరణకు గ్రామ సచివాలయ ఆవరణలో గురువారం గ్రామసభ నిర్వహించనున్నట్టు రెవెన్యూ అధికారులు నోటీసులిచ్చారు. ఈక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరాజు, తహసీల్దారు సీతారామ్ గ్రామసభ గ్రామసభ నిర్వహణకు బయలుదేరగా.. వేదిక చేరుకోకముందే పలువురు రైతులు అడ్డుకున్నారు. గ్రామసభ జరపరాదంటూ రోడ్డుపై బైఠాయించారు. కొట్టొద్దంటూ వేడుకున్నారు. వారిని గ్రామసభ నిర్వహణకు సహకరించాలని కోరారు. అభిప్రాయాలను జిల్లా కలెక్టరుకు నివేదిస్తామని చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు. తర్వాత సచివాలయం ఎదుట గ్రామసభ జరిగింది.

పల్లె వెలుగు

# డ్వాక్రాలకు పారదర్శక సేవలు



పల్లె వెలుగు ఫిబ్రవరి 5


డ్వాక్రా మహిళలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను, బ్యాంకుల ద్వారా అందించే రుణాలను సద్వినియోగంచేసుకొని ఆర్థిక స్వావలంబన పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. డ్వాక్రా సంఘాలు బ్యాంకుల నుంచి తీసుకొనే రుణాల్లో గతంలో మాదిరిగా అక్రమాలు, అవకతవకలకు తావులేకుండా 'మన డబ్బులు-మన లెక్కలు' పేరుతో ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. వెలుగు కార్యాలయంలో 'మన డబ్బులు- మన లెక్కల' యాప్‌పై 'ఈ-నారీ'లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం. అందుబాటులోకి 'మన డబ్బులు-మన లెక్కలు' యాప్‌వెలుగు'లో అక్రమాలకు అడ్డుకట్ట. డ్వాక్రా మహిళలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను, బ్యాంకుల ద్వారా అందించే రుణాలను సద్వినియోగంచేసుకొని ఆర్థిక స్వావలంబన పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. డ్వాక్రా సంఘాలు బ్యాంకుల నుంచి తీసుకొనే రుణాల్లో గతంలో మాదిరిగా అక్రమాలు, అవకతవకలకు తావులేకుండా 'మన డబ్బులు-మన లెక్కలు' పేరుతో ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. గతంలో డ్వాక్రా గ్రూపు లీడర్లు, బ్యాంకు సిబ్బంది, వెలుగు సిబ్బంది కుమ్మక్కై గ్రూపు సభ్యులకు తెలియకుండా పొదుపు నిధులు, రుణాల మంజూరు/ చెల్లింపుల్లో అవకతవకలకు పాల్పడిన సంఘటనలు అనేకం జరిగాయి. వీటిపై ఫిర్యాదులు సైతం అందాయి. పత్రికల్లో కథనాలు సైతం వచ్చాయి. ఇటువంటి అక్రమాలను కట్టడి చేయడానికి ప్రభుత్వం 'మన డబ్బులు- మన లెక్కలు' అనే యాప్‌ను ప్రవేశపెట్టింది. దీనిని పక్కాగా అమలు చేసేందుకు 'ఈ-నారీ సీఆర్పీ'ల వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది. 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసు ఉండి, పదో తరగతి పూర్తి చేసి, ఆండ్రాయిడ్ ఫోన్‌ను ఉపయోగించడం తెలిసి, పొదుపు గ్రూపు సంఘం కార్యకలాపాల్లో చురుగ్గా పనిచేసే వారిని 'ఈ-నారీ సీఆర్పీ'లుగా ఎంపిక చేశారు. డ్వాక్రా మహిళలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడానికి వీరికి ఇటీవల వెలుగు ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. 'ఈ-నారీ సీఆర్పీ'లు నెలలో ఎనిమిది రోజులు మాత్రమే విధులు నిర్వహిస్తారు. ఇందుకుగాను రోజుకు రూ.300 చొప్పున గౌరవ వేతనాన్ని ప్రభుత్వం చెల్లిస్తుంది. అవకతవకలకు అవకాశం ఉండదు. అప్పలనర్స, వెలుగు ఏపీఎం, కోటవురట్ల మండలం. పొదుపు గ్రూపుల్లో అవకతవకలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 'మన డబ్బులు- మన లెక్కలు' యాప్ పారదర్శకంగా పని చేస్తుంది. గ్రూపుల ఆర్థిక వనరులన్నీ ఈ యాప్‌లో పొందుపరుస్తారు. ఆన్‌లైన్ పేమెంట్స్ చేసుకునే అవకాశం కూడా యాప్‌లో కల్పించారు. 'ఈ-నారీ'లుగా నియమితులైన మహిళలు ఆయా గ్రామాల్లో డ్వాక్రా మహిళల వద్దకు వెళ్లి ప్రతి ఒక్కరూ యాప్‌ను ఉప యోగించుకునేలా అవగాహన కల్పిస్తారు. ఇందుకోసం శిక్షణ తరగతులు నిర్వహించారు.

# ప్రతీ ఓటరుకు ఓటరు స్లిప్ అందించాలి

**-అదనపు కలెక్టర్ అరుణశ్రీ**

జ్యోతినగర్, ఫిబ్రవరి 5

ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పులు అందించాలని జిల్లా అదనపుకలెక్టర్ అరుణశ్రీ తెలిపారు. ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పులు అందించాలని జిల్లా అదనపుకలెక్టర్ అరుణశ్రీ తెలిపారు. గురువారం రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్, అదనపుకలెక్టర్ అరుణశ్రీ ఎన్టీపీసీ, పీటీఎస్ కాకతీయ కళ్యాణ మండపంలో అంగన్‌వాడీ టీచర్లు, మెప్మా ఆర్‌పీలు, వార్డు అధికారులు, వార్డు అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహిం చారు. రామగుండం నగరపాలక సంస్థకు సరాసరి 7500మంది ఓటర్‌లకు ఒక పోలింగ్ కేంద్రం చొప్పున మొత్తం 277 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటరు స్లిప్పు పంపిణీ చేసే సమయంలో పోలింగ్ కేంద్రం చిరునామా కూడా ఓటర్‌కు తెలపాలన్నారు. పోలింగ్ కేంద్రానికి ఓటు వేయడానికి వచ్చే సమయంలో ఒరిజినల్ గుర్తింపుకార్డు తీసుకు రావాలని అవగాహన కల్పించాలన్నారు. ఓటరు స్లిప్పులను విధుల్లో ఉన్న సిబ్బంది మాత్రమే ఇంటికి వెళ్లి పంపిణీ చేయాలన్నారు. పోలింగ్ శాతం పెరగడానికి ఓటరు స్లిప్పు కీలకమైందని, నిర్ణీతగడువులోగా పంపిణీపూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎన్నికల పరిశీలకులు పద్మజా రాణి, సుజాత,అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వ ర్లు, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, శిక్షకులు స్వరూప్ చంద్, కేదం శ్రీనివాస్, శ్రీనివాస్, రెవెన్యూఆఫీసర్ఆంజనేయులు, రెవె న్యూఇన్‌స్పె క్టర్లు శంకర్‌రావు, ఖాజా, మెప్మాటీఎంసీ మౌనిక, ఆర్‌వోలు, ఏఆర్‌వోలు, సీవోలు పాల్గొన్నారు.పోలింగ్ కేంద్రానికి ఓటు వేయడానికి వచ్చే సమయంలో ఒరిజినల్ గుర్తింపుకార్డు తీసుకు రావాలని అవగాహన కల్పించాలన్నారు.



# సామాజిక న్యాయంపై కనిపించని కుట్ర

పల్లె వెలుగు ఫిబ్రవరి 5

ఉన్నత విద్యా సంస్థలలో కుల ఆధారిత వివక్షను నివారించేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) గత నెల 13న జారీ చేసిన కొత్త నిబంధనలు తీవ్ర అలజడికి దారితీశాయి. వాటిపై నెలకొన్న వివాదం ఉన్నత విద్యా సంస్థలలో సమానత్వాన్ని ప్రోత్సహించడం గురించి ఎంతమాత్రం కాదు. నిజ జీవిత పర్యవసానాలతో కూడిన రాజకీయ ప్రహసనమది. ఆరంభం నుంచి ముగిసే వరకు ఆ నాటకంలోని ప్రతి సన్నివేశం కూడా ద్వేష భావంతో నిండివున్నది. తొలుత పాటించిన వైఖరికి విరుద్ధమైన నిర్ణయం తీసుకుంది యూజీసీ. సామాజిక న్యాయం పట్ల ఉదాసీనత చూపే పాలనా వ్యవస్థ ఉన్నత విద్యా సంస్థలలో వివక్షను రూపుమాపేందుకు ఉద్దేశిస్తూ కొత్త నిబంధనలు జారీ చేసింది. ఆ తరువాత ఆ నిబంధనలకు వ్యతిరేకంగా భిన్నాభిప్రాయాన్ని ఉత్పత్తి చేశారు. పాలకులకు విధేయులు అయినవారు తమ సొంత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలకు పూనుకున్నారు. ఆధిపత్యాన్ని చలాయించేవారే తాము వేధింపులకు గురవుతున్నామని ఆక్రోశించారు. అంతిమంగా సర్వోన్నత న్యాయస్థానం రంగప్రవేశం చేసింది. వివక్ష నివారణకు నిబంధనలు రూపొందించి అమలుపరచాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన అత్యున్నత న్యాయస్థానమే తీరా అవి జారీ అయిన తరువాత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా లేవనే అభిప్రాయంతో వాటి అమలుపై స్టే విధించింది. యూజీసీ నిబంధనల అమలును సుప్రీంకోర్టు నిలిపివేయడం సాంకేతికంగా ఒక చిన్న విషయమే కావచ్చుకానీ పౌరులు, ప్రభుత్వం మధ్య రాజ్యాంగంలో పొందుపరచిన ఒక సున్నితమైన సామాజిక ఒప్పందాన్ని ఉల్లంఘించే న్యాయ నిర్ణయమది. యూజీసీ నిబంధనలపై వివాదం విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో సామాజిక వివక్ష ఉందా లేదా అనే విషయంపై కాదు. ఉందనేది ఒక తిరుగులేని వాస్తవమని ఇటీవలే ప్రచురితమైన ఎన్.సుకుమార్ పుస్తకం 'ఝుర్వ ణఅంఎతీఅఎఅఫ్‌అశీఅ ఖఅఎ జు×ఎశ్రీబంటఅశీఅ ఙఅ ×అఎఖుఅ ఖఅఅజవతీంఫ్‌అవం: ాూ జతీఫ్‌అఝశ్రీ =వటశ్రీవష్‌అశీఅ' ధ్రువీకరించింది. ఆ అంశంపై ప్రస్తుతమున్న సమాచారంతో పాటు తాను స్వయంగా నిర్వహించిన సర్వే, విద్యార్థుల వ్యక్తిగత అనుభవాలు, సంస్థాగతమైన విశ్లేషణల ఆధారంగా ఉన్నత విద్యా సంస్థలలో కుల ఆధారిత వివక్ష వ్యవస్థాగతమైనదని సుకుమార్ నిరూపించారు. సంప్రదాయిక కుల పరపతి ఎలా ఆధునిక అవకాశాలకు ఆలంబన అవుతుందన్న విషయమై ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త సతీశ్ దేశ్‌పాండే ప్రతిపాదన ఆధారంగా వ్యక్తిగత మేధా విజయాలకు అది దోహదం చేస్తున్న తీరుతెన్నులను సుకుమార్ వివరించారు. దేశంలోని కొన్ని ఉత్కృష్ట ఉన్నత విద్యాసంస్థలలో దళిత విద్యార్థులు ఏ విధంగా నిందలు, దుర్భాషల నెదుర్కొంటున్నదీ సుకుమార్ పేర్కొన్నారు. అగ్రకులాలకు చెందిన విద్యార్థులు తమ సహచర విద్యార్థులు అయిన దళిత సామాజికులను 'కోటా సంతానం', 'కేటగిరీ వాలా', 'సర్కారీ దమాద్', 'సర్కారీ బ్రాహ్మిణ్', 'సద్దూస్' లేదా 'బెహెన్జీ' అని, ఇంకా చెప్పలేని మాటల్లో ఎత్తి పొడుస్తుంటారని సుకుమార్ తెలిపారు. ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు, మూల్యాంకనాలు, పరిశోధనా పర్యవేక్షణలు, పాలనా వ్యవహారాలు, క్రమశిక్షణా యంత్రాంగాలలో సర్వత్రా కుల ఆధారిత వివక్ష పరివ్యాప్తమై ఉంది. పది విశ్వవిద్యాలయాలలో 600 మంది విద్యార్థినీ విద్యార్థులతో నిర్వహించిన ఇంటర్వ్యూల ఆధారంగా సుకుమార్ ఈ వాస్తవాలు వెల్లడించారు. వైవాలు, ఇంటర్వ్యూలలో తాము వివక్షకు గురవుతున్నామని మూడింట రెండువంతుల మంది విద్యార్థులు వెల్లడించారు. ఆ వివక్షకు ప్రాథమిక కారకులు అధ్యాపకులే అని 60శాతం మంది విద్యార్థులు నిర్ధారించారు. అంతే శాతం మంది దళిత పరిశోధక విద్యార్థులు తాము పర్యవేక్షణాపరమైన దోపిడీకి గురవుతున్నామని తెలిపారు. మరి ఓబీసీల విషయంలో ఈ వివక్ష ఎలా ఉందని మీరు ప్రశ్నించవచ్చు. మన విశ్వవిద్యాలయాలలో ఆ విద్యార్థుల అనుభవాలు ఆ ఉన్నత విద్యా సంస్థలు ప్రజాస్వామిక నెలవులుగా లేవు అని మాత్రమే స్పష్టం చేస్తున్నాయి. ఈ వివక్షను అరికట్టేందుకు 2012లో యూజీసీ జారీ చేసిన నిబంధనలను రూపొందించడంలో ఆ సంస్థ సభ్యుడిగా నేనూ పాలుపంచుకున్నాను. ఆ తొలి నిబంధనలను అమలుపరిచేందుకు నిర్దేశించిన సంస్థాగత ఏర్పాట్లు సంతృప్తికరంగా లేవు. వాటితో పోల్చితే ఇటీవలి కొత్త నిబంధనలు సంస్థాగత ఏర్పాట్ల విషయంలో చాలా మెరుగ్గా ఉన్నాయి. వివక్షను ఇవి విస్తృత ప్రాతిపదికన నిర్వచించాయి. వేధింపులు, వ్యక్తిగతంగా బాధించడం, వ్యతిరేకత చూపించడం మొదలైనవి కూడా వివక్ష కిందకు వస్తాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే ప్రత్యక్ష, పరోక్ష వివక్షలు అన్నిటినీ రూపుమాపడమే కొత్త నిబంధనల లక్ష్యంగా ఉన్నది. కొత్త నిబంధనలు ప్రశస్తమైనవి అనడంలో సందేహం లేదు. సమస్యల్లా వాటిని ఆచరణలోకి తీసుకురావడమే. ఇదిగో, ఈ విషయంలోనే సంకల్పం కొరవడుతోంది. 2012లో యూజీసీ జారీ చేసిన నిబంధనలు కాగితాల మీదనే ఉండిపోయాయి. వాటి గురించి విద్యార్థులకు తెలియనే తెలియదు. మరి 2026లో జారీ అయిన కొత్త నిబంధనల పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుందా? ఈ వ్యవహారం ఒక న్యాయ వివాదం కాదు. ఒక న్యాయ వివాదంగా అది రూపొందకూడదు. విద్యా సంస్థల్లో వివక్షకు వ్యతిరేకంగా యూజీసీ జారీ చేసిన పాత నిబంధనలు, కొత్త నిబంధనలు రెండూ కూడా రాజ్యాంగం నుంచి స్ఫూర్తి పొందినవే. 'కులం, సంప్రదాయం, మతం, భాష, జాతి, జెండర్, వైకల్యం' ఆధారంగా ఎటువంటి వివక్ష చూపడానికి వీలులేదని పాతవీ, కొత్తవీ రెండూ స్పష్టం చేశాయి, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు సంభావ్య వివక్ష నుంచి రక్షణ కల్పించాలని పాత నిబంధనలు నిర్దేశించాయి. ఆ సామాజిక వర్గాలకు తోడుగా ఓబీసీలకు కూడా అటువంటి రక్షణ కల్పించాలని కొత్త నిబంధనలు పేర్కొన్నాయి. గమనార్హమైన వాస్తవమేమిటంటే 2019లో రోహిత్ వేముల, పాయల్ తాడ్వి (విశ్వవిద్యాలయాలలో వేధింపులు, మానసిక క్షోభకు గురై ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులు)ల మాతృమూర్తులు దాఖలు చేసిన ఒక కేసులో సర్వోన్నత న్యాయస్థానం నిర్దిష్ట ఆదేశాల మేరకు కొత్త నిబంధనలను యూజీసీ జారీ చేసింది. జస్టిస్ (ఇప్పుడు సీజేఐ) సూర్యకాంత్, జస్టిస్ బాగ్చీలతో కూడిన ధర్మాసనం సెప్టెంబర్ 15, 2025న ఆ ఆదేశాలు జారీ చేసింది. 'విద్యార్థుల పట్ల వివక్ష నివారణకు ఒక కమిటీ నేర్పాటు చేయాలని, ఆ కమిటీలో 50శాతం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందినవారే సభ్యులుగా ఉండాలని, కమిటీ చైర్మన్ కూడా ఆ సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తే ఉండాల'ని సుప్రీంకోర్టు సిఫారసు చేసింది. ఆ సిఫారసుల మేరకు యూజీసీ కొత్త నిబంధనలు జారీ చేసింది. తాము సిఫారసు చేసిన నాలుగు నెలల అనంతరం అదే ధర్మాసనం యూజీసీ జారీ చేసిన కొత్త నిబంధనలు







రాజ్యాంగబద్ధంగా లేవంటూ వాటి అమలుపై స్టే విధించింది. ఈ స్టే ఉత్తర్వుల జారీకి సుప్రీంకోర్టు చెప్పిన కారణాలు ఈ తరహా వివక్షల విషయమై సర్వోన్నత న్యాయస్థానం దీర్ఘకాలంగా అనుసరిస్తున్న వైఖరికి అనుగుణంగా లేవని న్యాయశాస్త్ర కోవిదుడు గౌతమ్ భాటియా అభిప్రాయపడ్డారు. ఉన్నత విద్యా సంస్థలలో కుల ఆధారిత వివక్షను రూపుమాపేందుకు యూజీసీ జారీ చేసిన నిబంధనలపై రగులుతోన్న ఆందోళన నిస్సందేహంగా ఒక రాజకీయ పోరాటం. దానికి కారకులైనవారు తమ అసలు లక్ష్యాలను దాచిపెట్టారు. ఎన్నికలలో విజయాన్ని సాధించిపెట్టే ఒక సామాజిక సంకీర్ణాన్ని భారతీయ జనతా పార్టీ నిర్మించుకున్నది. తన ప్రధాన ఓటు బ్యాంకు అయిన అగ్రకులాల హిందువులను సంఘటితపరచడంతో పాటు హిందూ సమాజంలోని మిగతా సామాజిక వర్గాలపై గణనీయమైన పట్టు సాధించడం ద్వారా ఆ సామాజిక సంకీర్ణం సాధ్యమయింది. ఆ క్రమంలో కింది స్థాయి హిందూ సామాజిక వర్గాలు అయిన దళితులు, బహుజనులకు పలు రాజకీయ, ఆర్థిక రాయితీలు కల్పించింది. కుల గణన డిమాండ్‌ను ఆమోదించడం కూడా వాటిలో ఒకటి. తమ రాజకీయ అధికారాన్ని, ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు దళిత, బహుజనులకు అటువంటి రాయితీలు కల్పించడం తప్పనిసరి అని బీజేపీ ప్రధాన ఓటు బ్యాంకు అయిన అగ్రకులాల హిందువులు భావించారు, సహించారు. ఎన్నికలలో బీజేపీ వరుసగా తిరుగులేని విజయాలు సాధిస్తూ వస్తోంది. ఎడతెగని ప్రచారోధృతితో తన భావజాలానికి విస్తృత ఆమోదాన్ని కూడా సాధిస్తోంది. ఈ కారణంగా దళితులు, బహుజనులకు ఇస్తోన్న రాయితీలు అనవసరమని, అవి ఇవ్వకపోయినా తమ రాజకీయ ఆధిపత్యానికి సవాళ్లు ఎదురుకావనే సునిశ్చిత విశ్వాసానికి బీజేపీ మద్దతుదారులు అయిన అగ్రకులాల హిందువులు వచ్చారు. ఏది ఎలా జరిగినప్పటికీ ఓబీసీలకు కల్పిస్తున్న ప్రయోజనాల విషయమై అగ్రకులాల హిందువులకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయి. ఫలితంగా బీజేపీ నిర్మించిన సామాజిక సంకీర్ణం బీటలువారడం ప్రారంభమయింది. ఈ విచ్ఛిన్నాన్ని, లేదూ అనైక్యతను దాచిపెట్టేందుకు బీజేపీ చాలా కష్టపడుతోంది. భారత రాజ్యాంగం ప్రవచించిన సామాజిక న్యాయ భావనపై ప్రచ్ఛన్న దాడులు జరుగుతున్నాయి. యూజీసీ నిబంధనలు అందుకొక సందర్భం మాత్రమే. ఆ అవకాశాన్ని సామాజిక న్యాయ వ్యతిరేక శక్తులు ఉపయోగించుకున్నాయి. వాటి అసలు లక్ష్యం రిజర్వేషన్ల సదుపాయాన్ని పూర్తిగా కూల్చివేయడమే. వివిధ రంగాలలో ఓబీసీల పురోగతి ఆ శక్తులకు తొట్రుపాటు కలిగిస్తోంది. కులగణన డిమాండ్ ఆ శక్తులను కలవరపరుస్తోంది. ఫలితంగానే యూజీసీ నిబంధనలపై వివాదం నెలకొన్నది. ఈ వివాదంతో తమ రాజకీయ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి కృతనిశ్చయంతో ఉన్నవారు, రాజకీయ అధికారాన్ని సాధించుకోవడానికి ప్రయత్నిస్తున్న వారి మధ్య ఒక సామాజిక సమరం పునః ప్రారంభమయింది. ఈ పోరాటం మన రిపబ్లిక్ భవితవ్యాన్ని నిర్ణయిస్తుంది.

# ఐకానిక్ టవర్స్‌కు కొరవడిన స్పందన

పల్లె వెలుగు ఫిబ్రవరి 5

విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) పెదరుషికొండలో నిర్మించ తలపెట్టిన 50 అంతస్థుల ఐకానిక్ టవర్స్‌కు బిల్డర్ల నుంచి పెద్దగా స్పందన కనిపించడం లేదు. ఐకానిక్ టవర్స్‌కు కొరవడిన స్పందన. పెదరుషికొండలో 50 అంతస్థుల నిర్మాణానికి వీఎంఆర్‌డీఏ ప్రతిపాదన. పీపీపీలో చేపట్టేందుకు ప్రణాళిక విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) పెదరుషికొండలో నిర్మించ తలపెట్టిన 50 అంతస్థుల ఐకానిక్ టవర్స్‌కు బిల్డర్ల నుంచి పెద్దగా స్పందన కనిపించడం లేదు. పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్యం కింద జాయింట్ డెవలప్‌మెంట్ మోడల్‌లో దీనిని నిర్మించాలని ప్రతిపాదించారు. ఆరు టవర్లు, ఒక్కొక్కటి 50 అంతస్థుల్లో నిర్మించాలనేది ప్రణాళిక. అంచనా వ్యయం రూ.690 కోట్లు. పెద రుషికొండలో పెబ్బల్స్ బీచ్ అపార్టుమెంట్ పక్కన సర్వే నంబరు 331/1లో 4.07 ఎకరాలు దీని కోసం కేటాయించారు. అందులో 3 బీహెచ్‌కే, 4 బీహెచ్‌కే, 4 బీహెచ్‌కే డ్యూప్లెక్స్ ఫ్లాట్లు మాత్రమే ఉంటాయి. కమ్యూనిటీ కోసం క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పూల్ డెక్, సైకిల్ ట్రాక్, జాగింగ్ ట్రాక్ తదితర అత్యాధునిక వసతులు వస్తాయి. గత జూలైలో దీనికి రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ పిలిచారు. ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. ఆ తరువాత మరోసారి గడువు పెంచారు. అప్పుడు కూడా అదే పరిస్థితి. ఆ తరువాత పెట్టుబడిదారుల సదస్సు ఉందని కొన్నాళ్లు పక్కన పెట్టారు. ఆ తరువాత మళ్లీ టెండర్లు పిలిచారు. అంతా వచ్చి మాట్లాడి, వివరాలు తెలుసుకొని వెళుతున్నారే తప్ప ఒకరు కూడా బిడ్ వేయడం లేదు. డిసెంబరు నెలాఖరు వరకు చూసి, ఎవరూ రాకపోవడంతో జనవరి నెలాఖరు వరకు గడువు పెంచారు. ఇప్పుడు మళ్లీ ఈ నెల 16వ తేదీ వరకు గడువు పొడిగించారు. అక్కడా అదే పరిస్థితి మధురవాడ, మిథిలాపురి వుడా కాలనీ, వేపగుంట, పెందుర్తి ప్రాంతాల్లో మధ్య తరగతి ప్రజల కోసం గేటెడ్ కమ్యూనిటీ మోడల్‌లో అపార్టుమెంట్లు



నిర్మించాలని ప్రతిపాదించారు. ఇది కూడా పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యమే. ఇందులో 2 బీహెచ్‌కె, 2.5 బీహెచ్‌కు, 3 బీహెచ్‌కే ఫ్లాట్లు వస్తాయి. వీటికి రూ.124 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. డెవలపర్ ముందుకు వచ్చి అపార్టుమెంట్లు నిర్మించి, వీఎంఆర్‌డీఏ వాటాకు తగిన ఫ్లాట్లు ఇవ్వాలనేది షరతు. అయితే ఈ ప్రాజెక్టుకు కూడా డెవలపర్లు ఎవరూ ముందుకు రాకపోవడం గమనార్హం.

# అడ్డగోలు ప్రచారానికి మూల్యం తప్పదు

**పల్లె వెలుగు ఫిబ్రవరి 5**

తె(గు)లుగు మీడియా, తెలంగాణ వ్యతిరేక మీడియా, పచ్చ మీడియా, ఆంధ్రా మీడియా ఆగడాలు మితిమీరిపోతున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న మీడియాకు, తెలంగాణలోని ఓ వర్గం మీడియాకు నక్కకు నాకలోకానికి ఉన్నంత తేడా ఉన్నది. అసలు దీనిని మీడియా అనడం కంటే తెలంగాణకు, కేసీఆర్‌కు వ్యతిరేక కూటమి అనడం ఉత్తమం. తెలంగాణ రాష్ట్రం సాధించిన పార్టీ బీఆర్ఎస్. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా బీఆర్ఎస్ అంటే తెలంగాణ ఇంటి పార్టీ. ప్రజలు కూడా ఏ పార్టీకి ఓటేస్తావ్ అంటే తెలంగాణ పార్టీకి అంటారు. కాంగ్రెస్ పార్టీ పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లాక్కుని బీఆర్ఎస్‌ను దెబ్బతీయాలని చూసింది. కానీ ఆ పదిమంది ఎమ్మెల్యేలను చేర్చుకున్నట్టు చెప్పుకోలేని దారుణమైన పరిస్థితి కాంగ్రెస్‌ది. కాంగ్రెస్‌లో చేరినట్టు చెప్పుకోలేని దిక్కుమాలిన దుస్థితి ఆ ఎమ్మెల్యేలది. బీఆర్ఎస్‌ను దెబ్బతీయడం సాధ్యం కాదని తేలినందున కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ నేతలను అక్రమ కేసులతో వేధించడమే పనిగా పెట్టుకున్నారు. స్వతహాగా తెలంగాణ వ్యతిరేక శక్తులు, ఓ వర్గం మీడియా వంత పాడుతున్నాయి. కాంగ్రెస్‌కు తెలంగాణ వ్యతిరేక మీడియా అండ దొరకడంతో విశృంఖలత్వం పెరిగిపోయింది. కాళేశ్వరం కమిషన్, ఫోన్‌ట్యాపింగ్, ఫార్ములా ఈ-కార్ రేస్ సిట్‌ల పేరుతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మసిపూసి మారేడు కాయ చేస్తున్నది. గడచిన 75 ఏండ్ల తెలంగాణ చరిత్రను పరిశీలిస్తే 1950 తర్వాత ఈ నేల మీద పుట్టినవారంతా పోరాటగాథలు వింటూ ఎదిగిన వారే. మరో రకమైన కథలు చూస్తూ పెరిగిన వారు ఎవరూ ఈ ప్రాంతంలో ఉండరు. 1946 నుంచి 1951 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, 1952లో ముల్కీ ఉద్యమం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం, 1969 తెలంగాణ ఉద్యమం, ఆ తర్వాత మరెన్నో ఉద్యమాలను చూసిన నేల ఇది. తెలంగాణది




నిరంతరం పోరాటమే. పోరాటమే తెలంగాణ ఊపిరి. నరనరాన పోరాటాన్ని పుణికిపుచ్చుకున్న తెలంగాణ సమాజాన్ని లీకులు, ఫేకులతో బురిడీ కొట్టించాలనుకునే మీడియా, కాంగ్రెస్ సర్కారు తీరు ఆత్మహత్యాసదృశ్యమే. భవిష్యత్తులో దాని ఫలితం కూడా వారికి అశనిపాతమే. కాంగ్రెస్ జిమ్మిక్కుల పాలనకు, వంత పాడుతున్న బంటు మీడియా మూల్యం చెల్లించుకోక తప్పదు. -డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్. ప్రశ్నించే గొంతుకలను అరెస్టులతో నొక్కేస్తారా? రాష్ట్రంలో ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతూ భయపెట్టాలని చూస్తున్నది. ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన పోరాడటానికి ప్రతిపక్ష నాయకులకు అవకాశం ఉంటుంది. అందుకే వారు నిరంతరం పాలక పక్షాన్ని ప్రశ్నిస్తూనే ఉంటారు. అదే కోవలో నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, 421 హామీలు అమలు చేయాలని ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందు రైతు భరోసా కింద రైతులకు ఎకరాకి రూ.15 వేలు ఇస్తామని చెప్పి నేడు రూ.12 వేలు ఇస్తామని అంటున్నది. రేవంత్ సర్కార్ ఇస్తామన్న హామీల గురించి అడిగితే అక్రమ కేసులతో కోర్టుల చుట్టూ తిప్పుతున్నది. అయినా ప్రజల వైపు మాట్లాడుతూ ప్రజల కోసమే పనిచేస్తున్నారు బీఆర్ఎస్ నాయకులు. పదేండ్లపాటు రాష్ట్రాన్ని ఏలిన కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ ఇలా కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదు. గతంలో పార్టీ ఫిరాయింపులను వ్యతిరేకించిన కాంగ్రెస్ నేడు బీఆర్ఎస్ పార్టీపై గెలిచిన ఎమ్మెల్యేలను చేర్చుకుని రాజకీయాలు చేస్తున్నది. ఇలా కాంగ్రెస్ చేస్తున్న నిరంకుశ విధానాలను ఎత్తి చూపితే అక్రమ అరెస్టులు చేస్తున్నది. రాష్ట్రంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఎవరు ఎక్కడ పర్యటించినా అక్కడి ప్రతిపక్ష నేతలను ముందస్తు హౌస్ అరెస్టులు చేస్తున్నది. ప్రజాస్వామ్య దేశంలో ప్రజా నాయకుల హక్కులు హరిస్తున్నది. ప్రభుత్వ వైఫల్యాలపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నది. ఇప్పటివరకు కూడా రైతులకు పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ కాలేదు. కార్ రేస్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుపై అసూయతో ఏసీబీ, ఈడీ దాడులు చేసినా కేసీఆర్ ధాటికి కాంగ్రెస్ ప్రభుత్వం నిలువలేకపోయింది. సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ హవా కొనసాగింది. ప్రజలలో బీఆర్ఎస్ బలపడుతున్నదని ఓర్వలేక నెపంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అగ్రనేతలు హరీశ్‌రావు, కేటీఆర్‌లను విచారణకు పిలిచింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో పస లేకున్నా బీఆర్ఎస్‌ను బదనాం చేయాలని కాంగ్రెస్ చూస్తున్నది. త్వరలో జరుగబోయే మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ గ్రాఫ్ తగ్గించాలని ప్రయత్నిస్తున్నది. సింగరేణి టెండర్లలో జరుగుతున్న అవినీతిపై మాట్లాడితే నోటీసులు విచారణల పేరుతో బీఆర్ఎస్ నాయకులను భయపెట్టాలని చూస్తున్నది. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా వారు ప్రజలలోనే ఉంటారు.. ప్రజల తరపున పోరాడుతారు. కేసీఆర్ సైన్యాన్ని కాంగ్రెస్ పార్టీ పాలకులు అణచివేయాలని చూస్తే బీఆర్ఎస్ మరింత బలమైన గళం వినిపిస్తుంది.

# భారతీయులు సురక్షితమేనా?




**పల్లె వెలుగు ఫిబ్రవరి 5**

ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధం భారత ప్రజలను కలవరపెడుతున్నది. ఉన్నత చదువుల కోసం వెళ్లిన భారతీయ విద్యార్థులు, ఉపాధి నిమిత్తం వలసెళ్లిన ప్రజలపై దీని ప్రభావం తీవ్రంగా పడుతున్నది. రోజు రోజుకూ ఆందోళనకరంగా మారుతున్న యుద్ధ బీభత్సం ఇక్కడి కుటుంబాలకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నది. తెలంగాణకు చెందిన వలసకూలీ రవీందర్ ఇజ్రాయిల్‌లో బాంబుల శబ్దానికి గుండెపోటుతో మృతిచెందిన వార్త ఆందోళనలను మరింత తీవ్రం చేస్తున్నది.శాంతి చర్చలకు తావులేకుండా సాగుతున్న భీకర యుద్ధం పలు ప్రాంతాలను శ్మశానాలుగా మారుస్తోంది. వందలాది మంది ప్రజలు, చిన్నారులు మృత్యుఒడికి చేరుతున్న దారుణస్థితి నెలకొంది. అంతర్జాతీయ న్యాయస్థానం, ఐక్య రాజ్య సమితి జోక్యం చేసుకున్నా ఇజ్రాయిల్ మాత్రం నరమేధాన్ని సాగిస్తూనే ఉంది. యుద్ధంలో చిక్కుకున్న భారతీ యుల్ని దేశానికి సురక్షితంగా తీసుకొచ్చేందుకు కృషిచేయాల్సిన ప్రధాని మోడీ విదేశీ పర్యటనల్లో నిమగమవ్వడం, బాధితుల యోగక్షేమాలు పట్టించుకోకపోవడం మరింత ఆందోళనకరం. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభ మైనప్పుడు.. 'ఆపరేషన్ గంగా' కింద కేంద్రం వేలాది మంది భారతీయులను ఉక్రెయిన్ నుంచి తరలించింది. కానీ ఇప్పుడా ప్రయత్నం కూడా కేంద్రం చేయడం లేదు. ఇరాన్‌లో పదివేల మంది భారతీయ పౌరులున్నారు. వీరి రక్షణ ఇప్పుడు పెద్ద సమస్యగా పరిణమించింది. వీరిలో రెండు వేల వరకు విద్యార్థులు చాలాకాలంగా అక్కడే చదువుకుంటూ ఉపాధి కూడా పొందుతూ, కుటుంబాలకూ ఆసరాగా ఉంటున్నారు. ఇంకా ఉపాధి కోసం వెళ్లినవాళ్లు, నావికులు, షిప్పింగ్ రంగంలో పనిచేసేవారు చాలామందే. కానీ, యుద్ధంతో వారి జీవన భద్రత గాలిలో దీపంగా మారింది. ఇజ్రాయిల్ ఏకధాటిగా సాగిస్తున్న బాంబుల వర్షం, రాకెట్ల ప్రయోగంతో ఎక్కడ తలదాచుకోవాలో తెలియక సతమతమవుతున్న పరిస్థితి ఉంది. కనీసం వారితో ఫోన్‌లో మాట్లాడి క్షేమసమాచారం తెలుసుకుందామంటే నెట్‌వర్క్ కూడా లేదని కుటుంబీకులు ఆవేదన చెందుతున్నారు. మరి భారత ప్రభుత్వం కనీసం అక్కడి కేంద్ర రాయబార కార్యాల యంతోనైనా సంప్రదింపులు చేసుం టే బాగుండేది. అది చేయకపోవడం ఇక్కడి కుటుంబీకులను మరింత వేదనకు గురిచేస్తున్నది. ఈ సమయంలోనే మన దేశంలో ఉపాధి సరిగ్గా ఉంటే వారు ఇతర దేశాలను ఆశ్రయించాల్సిన ఉండేదా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. భారతీయుల తరలింపుపై యుద్ధ పిపాసి, ఇజ్రాయిల్ అధ్యక్షుడు నెతన్యాహూతో ప్రధాని మోడీ నుండి కనీస సంప్రదింపులు లేవు. ఇందులో ఏమాత్రం తలదూర్చినా ట్రంప్‌తో స్నేహం చెడుతుందనేది ఆయన భయం. అయితే ఇరాన్‌తోనైనా మాట్లాడి మనవారిని సురక్షితంగా స్వదేశానికి తరలించాలన్నా దానికి కూడా భౌగోళిక, దౌత్యపరమైన అడ్డంకులు అనేకం. వాటిని పరిష్కరించుకునే దిశగా మనవారి అడుగులు ఎప్పుడూ వెనుకే. ఉక్రెయిన్‌లో చిక్కుకున్న వారిని సురక్షితంగా తరలించేందుకు తీసుకున్న చర్యల్లో పావువంతు కూడా చేయడం లేదు. దీనికి తోడు ఇరాన్ తూర్పు దేశాలైన పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్‌తో వ్యూహాత్మకమైన అంశాల్లో చాలా సమస్యలుండటంతో రవాణా పెద్ద సవాల్‌గా మారింది. ఇటీవల పాకిస్థాన్‌తో యుద్ధం దాన్ని మరింత క్లిష్టం చేసింది. పాకిస్థాన్ భారత్‌కు తన వైమానిక మార్గాన్ని మూసివేసింది. అఫ్ఘనిస్తాన్‌తో సంబంధాలు ఉన్నప్పటికీ అది కూడా పాకిస్థాన్ గగనతలం నుంచే వెళ్లాల్సి ఉంటుంది. దీంతో భారతీయుల తరలింపుపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. ప్రధాని మోడీనే సౌదీకి వెళ్లడానికి ప్రత్యామ్నాయ మార్గం అన్వేషించక తప్పలేదంటే యుద్ధ వాతవరణం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఏ దేశానికైనా ఇరుగుపొరుగు ఉన్న దేశాలతో సత్సంబంధాలు తప్పనిసరి.

# అది మన ఆత్మగౌరవ సంకేతం

**పల్లె వెలుగు ఫిబ్రవరి 5**

అమెరికా ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను బయటి దేశాలవారే ఎక్కువగా పొందుతున్నారనే ఉద్దేశంతో ఆ పథకాలపై ఆధారపడి జీవిస్తున్న వలసదారుల లెక్కలు తీసింది ట్రంప్ ప్రభుత్వం. ఈ లెక్కల...అమెరికా ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను బయటి దేశాలవారే ఎక్కువగా పొందుతున్నారనే ఉద్దేశంతో ఆ పథకాలపై ఆధారపడి జీవిస్తున్న వలసదారుల లెక్కలు తీసింది ట్రంప్ ప్రభుత్వం. ఈ లెక్కల ఆధారంగా ఏకంగా 75 దేశాల పౌరులకు కొత్తగా అమెరికా రావడానికి అవసరమైన వీసా ప్రాసెసింగ్‌ను నిలిపివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏ దేశమైనా సొంత పౌరుల కోసమే ప్రభుత్వ ధనాన్ని వెచ్చించి సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తుంది. కానీ నిబంధనల్లో లొసుగుల్ని వాడుకుంటూ ఆ ప్రయోజనాల్ని ఇతరులు గరిష్ఠంగా కాజేస్తోంటే ఎవ్వరైనా ఏం చేస్తారో ట్రంప్ కూడా అదే చేశారు. గమనించాల్సిన అంశం ఏంటంటే పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్‌తో పాటు, రష్యా వంటి దేశాలు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. భారత్ మాత్రం ఈ జాబితాలో లేదు. అమెరికాలో అడుగుపెడుతున్న భారతీయులు తమ నైపుణ్యాలు, సామర్థ్యాల మీద ఆధారపడి బతుకుతున్నారే తప్ప, అమెరికా ప్రభుత్వపు దయాదాక్షిణ్యాల మీద కాదని దీన్ని బట్టి స్పష్టమవుతోంది.ట్రంప్ నిర్ణయం కొందరికి కంటగింపుగా కనిపించవచ్చు. అధికారికంగా వీసా ప్రాసెసింగ్ నిలిపివేయకుండా కేవలం వీసాలు తిరస్కరిస్తూ వచ్చినా ఇంత చర్చ జరిగేది కాదు. కానీ ట్రంప్ తాను ఆయా దేశాలను వెలివేస్తున్నట్టు స్పష్టం చేయదల్చుకున్నారు కనుకనే ఈ నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో ఉంటున్న ఆయా దేశాలకు చెందిన వలసదారులు అక్కడి సంక్షేమ పథకాలన్నింటినీ హైజాక్ చేసేస్తుండటం ఆ తీవ్ర నిర్ణయానికి దోహదం చేసింది. ఈ జాబితాలో అమెరికాతో పోటీపడగల అగ్రదేశం అని చెప్పుకునే చైనా నుంచి చిన్న దేశాల వరకు అనేకం ఉన్నాయి... మనం తప్పు! అమెరికాలోని భారతీయుల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసే అంశం అది. అమెరికన్లు కూడా మనల్ని గౌరవించి తీరాల్సిన సంగతి ఇది. అమెరికన్ వ్యవస్థకు భారతీయులు కంట్రిబ్యూట్ చేస్తున్నారే తప్ప, అమెరికా నుంచి వారు తీసుకునే విధంగా లేరు. ఇందుకు భారతీయుల జీవన విధానంలోని క్రమశిక్షణ, ఆర్థిక వనరుల నిర్వహణ, తమ కాళ్లపైనే తాము నిలబడాలనుకునే ధోరణి ఒక కారణం. భారతీయ వలసదారులు ఎక్కువగా నైపుణ్య ఆధారిత, ఉన్నత వేతనాలు గల రంగాల్లోనే ఉన్నారు. సాంకేతిక, వైద్య, ఇంజనీరింగ్, పరిశోధన, వ్యాపార రంగాల్లో పనిచేస్తున్నారు. ఇవి స్థిరమైన ఆదాయం ఇచ్చే ఉద్యోగాలు. కాబట్టి ప్రభుత్వ సహాయం, పథకాలను అర్థించే స్థితిలో భారతీయులు లేరు. ప్యూ రీసెర్చ్ సెంటర్ ప్రకారం, 2023 నాటికి అమెరికాలో సుమారు 52 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. అమెరికాలోని అన్ని ప్రధాన వలస సమూహాల్లో భారతీయుల కుటుంబాల సగటు ఆదాయం అత్యధికం. 2023లో ఆసియాఅమెరికన్ కుటుంబాల సగటు ఆదాయం సుమారు లక్షా అయిదు వేల డాలర్లుగా ఉన్నా, భారతీయుల ఆదాయం దానికన్నా ఎక్కువ. భారతీయుల నేతృత్వంలోని కుటుంబాల సగటు వార్షిక ఆదాయం లక్షా యాభై వేల డాలర్లకు పైగా ఉంది. ఇది అమెరికా జాతీయ సగటును మాత్రమే కాదు, ఇతర వలసదారుల సగటును కూడా దాటింది. ఈ అధిక ఆదాయం కారణంగా భారతీయులు స్థానిక, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు భారీగా పన్నులు చెల్లిస్తున్నారు. ఆర్థికంగా చూస్తే, వారు వ్యవస్థ నుంచి తీసుకునేదాని కంటే ఎక్కువగా అందిస్తున్నారు. అందుకే భారతీయ అమెరికన్లను 'నికర కంట్రిబ్యూటర్లు'గా ఆర్థిక నిపుణులు పిలుస్తున్నారు. వలస విధానాలు ఎలా ఉంటే ఫలితాలు ఎలా ఉంటాయన్న దానికి భారత్ మంచి ఉదాహరణ. నైపుణ్యాలు, ఉపాధి సామర్థ్యం, విద్యకు ప్రాధాన్యం ఇచ్చిన వలస మార్గాలు సమాజాన్ని బలపరుస్తాయి. ఆర్థిక వ్యవస్థను నిలబెడతాయి. ఇటు సొంత దేశాన్ని, అటు వలస వెళ్లిన దేశాన్ని కూడా గౌరవప్రద స్థితిలో ఉంచుతాయి. అమెరికాలో భారతీయ వలసదారులు ఎక్కువగా సంపాదిస్తున్నారు, ఎక్కువగా పన్నులు చెల్లిస్తున్నారు, అక్కడి ప్రభుత్వ సహాయంపై తక్కువగా ఆధారపడుతున్నారు. అన్ని దేశాల వీసా ప్రాసెసింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేయడం ఒక రకంగా అమెరికాలోని భారతీయులకు సానుకూలాంశం అయ్యే అవకాశం ఉంది. ఉద్యోగాధారిత గ్రీన్ కార్డుల జారీ విషయంలో ఇది ఎన్నారైలకు కలిసొచ్చే సంగతి. ఈ దేశాల వీసాలు ఆగిపోవడం వలన, ఈ ఏడాది సెప్టెంబరు నాటికి కొత్తగా యాభై వేలకు పైగా గ్రీన్ కార్డ్ స్లాట్స్ ఖాళీ అవుతాయి. భారత్ మాత్రం ఈ జాబితాలో లేదు. అమెరికాలో అడుగుపెడుతున్న భారతీయులు తమ నైపుణ్యాలు, సామర్థ్యాల మీద ఆధారపడి బతుకుతున్నారే తప్ప, అమెరికా ప్రభుత్వపు దయాదాక్షిణ్యాల మీద కాదని దీన్ని బట్టి స్పష్టమవుతోంది.ట్రంప్ నిర్ణయం కొందరికి కంటగింపుగా కనిపించవచ్చు. అధికారికంగా వీసా ప్రాసెసింగ్ నిలిపివేయకుండా కేవలం వీసాలు తిరస్కరిస్తూ వచ్చినా ఇంత చర్చ జరిగేది కాదు. కానీ ట్రంప్ తాను ఆయా దేశాలను వెలివేస్తున్నట్టు స్పష్టం చేయదల్చుకున్నారు కనుకనే ఈ నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో ఉంటున్న ఆయా దేశాలకు చెందిన వలసదారులు అక్కడి సంక్షేమ




పథకాలన్నింటినీ హైజాక్ చేసేస్తుండటం ఆ తీవ్ర నిర్ణయానికి దోహదం చేసింది. ఈ జాబితాలో అమెరికాతో పోటీపడగల అగ్రదేశం అని చెప్పుకునే చైనా నుంచి చిన్న దేశాల వరకు అనేకం ఉన్నాయి... మనం తప్పు! అమెరికాలోని భారతీయుల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసే అంశం అది. అమెరికన్లు కూడా మనల్ని గౌరవించి తీరాల్సిన సంగతి ఇది. అమెరికన్ వ్యవస్థకు భారతీయులు కంట్రిబ్యూట్ చేస్తున్నారే తప్ప, అమెరికా నుంచి వారు తీసుకునే విధంగా లేరు. ఇందుకు భారతీయుల జీవన విధానంలోని క్రమశిక్షణ, ఆర్థిక వనరుల నిర్వహణ, తమ కాళ్లపైనే తాము నిలబడాలనుకునే ధోరణి ఒక కారణం. భారతీయ వలసదారులు ఎక్కువగా నైపుణ్య ఆధారిత, ఉన్నత వేతనాలు గల రంగాల్లోనే ఉన్నారు. సాంకేతిక, వైద్య, ఇంజనీరింగ్, పరిశోధన, వ్యాపార రంగాల్లో పనిచేస్తున్నారు. ఇవి స్థిరమైన ఆదాయం ఇచ్చే ఉద్యోగాలు. కాబట్టి ప్రభుత్వ సహాయం, పథకాలను అర్థించే స్థితిలో భారతీయులు లేరు. ప్యూ రీసెర్చ్ సెంటర్ ప్రకారం, 2023 నాటికి అమెరికాలో సుమారు 52 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. అమెరికాలోని అన్ని ప్రధాన వలస సమూహాల్లో భారతీయుల కుటుంబాల సగటు ఆదాయం అత్యధికం. 2023లో ఆసియాఅమెరికన్ కుటుంబాల సగటు ఆదాయం సుమారు లక్షా అయిదు వేల డాలర్లుగా ఉన్నా, భారతీయుల ఆదాయం దానికన్నా ఎక్కువ. ఈ 75 దేశాలకు చెందినవారు గ్రీన్ కార్డ్ స్లాట్స్‌ను వినియోగించుకోలేరు. సొంత దేశాన్ని, అటు వలస వెళ్లిన దేశాన్ని కూడా గౌరవప్రద స్థితిలో ఉంచుతాయి. అమెరికాలో భారతీయ వలసదారులు ఎక్కువగా సంపాదిస్తున్నారు, ఎక్కువగా పన్నులు చెల్లిస్తున్నారు, ఆ పరిణామం అన్ని దేశాల వీసా ప్రాసెసింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేయడం భారత్ వంటి దేశాల వారు త్వరగా గ్రీన్ కార్డులు పొందే ప్రక్రియను వేగవంతం చేయవచ్చు.

# ఆత్మగౌరవం కేసీఆర్ సొత్తా

**పల్లె వెలుగు ఫిబ్రవరి 5**




ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నిప్పుతో చెలగాటం ఆడుతున్నారా? తమ రాజకీయ ప్రత్యర్థులను సెంటిమెంటుతో కూడిన అంశాలపై టచ్ చేస్తూ తుచ్ఛమైన రాజకీయ ప్రయోజనాల కోసం ధర్మానికి, న్యాయానికి ప్రతీకలమని చెప్పుకొంటున్న మాజీ ముఖ్యమంత్రులు కేసీఆర్, జగన్మోహన్‌రెడ్డిలపై నిందలు వేస్తున్నారా? నీతి నిజాయతీలకు తాము నిలువెత్తు నిదర్శనమని భావించుకునే ఈ ఇరువురితో పెట్టుకొని సమస్యలు కొనితెచ్చుకుంటున్నారా? ఈ ప్రశ్నలకు సమాధానం అంత ఈజీగా లభించదు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్య ముదురుతున్న జగడం విషయానికి వద్దాం. టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. కేసీఆర్‌ను విచారణకు పిలవడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమేనని భారత రాష్ట్ర సమితి నాయకులు మండిపడుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ ఏమి చేసినా అది లోక కల్యాణం కోసమేనని బీఆర్ఎస్ నాయకులు బలంగా నమ్మారు. ప్రజలను నమ్మింపజూశారు. ఎందుకంటే కేసీఆర్, జగన్‌రెడ్డిల రాజకీయ ఎత్తు ప్రజలు కాంగ్రెస్‌కే పట్టం కట్టారు. దీంతో తెలంగాణ సెంటిమెంటును మళ్లీ రగిలించాల్సిన అవసరాన్ని బీఆర్ఎస్ నాయకులు గుర్తించారు. ఏ చిన్న అవకాశం లభించినా ఆ దిశగా ఎత్తులు వేశారు. ఇప్పుడు టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావలసిందిగా కేసీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు.

పల్లె వెలుగు

# వారిని క్లీన్ బౌల్డ్ చేయండి



**పల్లె వెలుగు ఫిబ్రవరి 5**

ఐపీఎల్ సీజన్ ముగిసినా క్రికెట్ భాషే తేలిగ్గా అర్థమౌతుందనే ఈ 'క్లీన్ బౌల్డ్' అనే మాట వాడటం. ఇంతకీ విషయమేమిటంటే.. "కేసీఆర్ ఒక చరిత్ర! ఆయన్నంటే తెలంగాణను అన్నట్టే! ప్రపంచాద్భుతాన్ని, అన్నీ తానై సృష్టిస్తే దాన్లో ఒక్క పిల్లర్ కుంగితే ఇంత హంగామా చేస్తారా!" అంటాడు పుత్రరత్నం! "రేవంత్‌పై కేటీఆర్ అవాకులూ, చెవాకులూ పేలితే చెమ్డాలు వలుస్తా"మంటాడు మాజీ విద్యార్థి నాయకుడైన ఒక శాసనసభ్యుడు. ఈ రెండు పిల్లుల తగాదాలో తెలంగాణ రొట్టె ముక్క తన నోట్లో పడొచ్చన్న ఆశతో "కాళేశ్వరంపై ఇంతలొల్లి ఎందుకు? సీబీఐకిచ్చేయమనండి, ఒక పనైపోతుంది" అంటూ "ఆయన్ని చూశారు, ఈయన్ని చూస్తున్నారు. ఈసారి మాకొక ఛాన్సిచ్చి చూడండి! డబల్ ఇంజన్ ధమాకా ఎలా ఉంటుందో చూపిస్తాం" అంటాడు ఓ కాషాయనేత. ఈ మూడు స్తంభాలాటలో అధికారమే నాలుగో స్తంభం. వచ్చినదాన్ని నిలబెట్టుకోవడానికి ఒకరి తాపత్రయం. పోయినదాన్ని పారేసుకున్న చోటే వెతుక్కోవడానికి మరొకరి ఆరాటం. నయానో, భయానో కొందరినైనా లొంగదీసుకుని అధికారాన్ని లాక్కోవడానికి ఇంకొకరి ప్రయత్నం. ఈ మధ్యలో 'మిస్' అవుతున్నది ప్రజలు, ప్రజాసమస్యలు. నీరు పల్లమెరుగుననే విషయం చిన్న పిల్లోడికి సైతం తెలుసు. దేశంలో అమలు జరిగే విధానాలు మాత్రం కేంద్ర ప్రభుత్వం నుండి కిందికి పాకుతాయనే విషయం విడమరిచి చెప్తేనే జనానికి అర్థమవుతుంది. ప్రభుత్వరంగాన్ని మూసేయడం (హెచ్ఎంటి, హెచ్ఇసి, ఐడీపీఎల్‌లాగా) ప్రయివేటీకరించడం (బాల్కో, హిందుస్థాన్ జింక్ లాగా) ఉధృతంగా సాగుతున్నాయి బీజేపీ హయాంలో. విద్యుత్, రవాణా, విద్య, వైద్యం వంటి సేవా రంగాలన్నీ ప్రయివేటు వారి చేతిలో పెట్టేందుకు ప్రతి బడ్జెట్‌ను సాధనం చేసుకుంటోంది కేంద్ర సర్కార్. ఉదాహరణకు రైల్వేపై ఒకేసారి ప్రయి'వేటు'వేయకుండా స్టేషన్లను, సిగలింగ్ వ్యవస్థను, ట్రాక్ మెయిన్టెనెన్స్‌ను, రోలింగ్ స్టాక్ (ఇంజన్లు, బోగీల) తయారీ, మెయిన్టెనెన్స్‌ను, చివరికి రైల్వే పోలీసుల (ఆర్‌పీఎఫ్)ను సైతం ప్రయివేటుకివ్వడం నేడు చూస్తున్నాం. యాక్సిడెంట్లు జరిగినపుడు మంత్రుల మొసలి కన్నీరు, అధికారగణం ఎవరో ఒకర్ని బలిపశువుల్ని చేయడం తప్ప మరేముంది. మొన్నటికి మొన్న జరిగిన ఎయిరిండియా ప్రమాదంలో ఓవర్‌లోడ్ (లగేజ్) చేయడం కూడా ఒక కారణంగా బయటికొస్తోంది. 250 మంది ప్రాణాలు పోయిన తర్వాత ఏం గుణపాఠాలు తీస్తే ఏం ప్రయోజనం? ఈ విధానాల ప్రభావం అన్ని రాష్ట్రాల్లో కనపడుతోంది. కాంగ్రెస్ పాలనలో ఉపాధి శూన్యమన్నారు మోడీ. మేకిన్ ఇండియా, స్టాండప్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియాలు దేశంలో ఉపాధిని పెంచలేదు. దాంతో మోడీ తెగించి పకోడీలు చేసుకోవడం కూడా ఉపాధే కదా అంటూ దావోస్‌లో చెప్పారు. మేక్ ఇన్ ఇండియా నినాదం కంటే ముందు నర్మదా తీరంలో పెట్టిన సర్దార్ పటేల్ విగ్రహంగాని, ఆ తర్వాత తయారైన మన షాద్‌నగర్‌లోని రామానుజాచార్యుల విగ్రహంగాని చైనాలోనే రూపొందాయి. మరి ఇండియాలో ఉద్యోగాలెలా వస్తాయి మోడీజీ? గత 50 ఏండ్లలో లేనంత నిరుద్యోగం నేడుందని ప్రభుత్వ గణాంకాలే చెప్తున్నాయి. అతి పెద్ద ఉపాధి క్షేత్రమైన వ్యవసాయం, దాని తర్వాతి స్థానంలో ఉన్న ఎంఎస్ఎంఈలు నేడు కుదేలైనాయి. వ్యవసాయ జీడీపీ తగ్గడమే కాదు 2011 జనాభా లెక్కల ప్రకారం వ్యవసాయంపై ఆధారపడిన జనాభా 54.6శాతం నుండి తాజాగా 46.1శాతంకు చేరింది. దేశంలో ఆహార భద్రతను ఫణంగా పెట్టి ఇథనాల్ తయారీ కోసం మోడీ సర్కార్ చట్టాలన్నింటినీ చుట్టేసి అనుమతులిస్తున్న తీరు ఆశ్చర్యమే కదా మరి! కనీసం గ్రామ సభ ఆమోదముండాలన్న రూల్‌ను కూడా మడిచి గూట్లో పెట్టారు. అనేక సరుకులపై జీఎస్టీ తగ్గించాలని చివరికి రాష్ట్ర ప్రభుత్వాలు సైతం అడుగుతున్నా తల అడ్డంగా తిప్పుతున్న మోడీ సర్కార్ ఇథనాల్‌పై జీఎస్టీ 18 నుండి 5 శాతానికి తగ్గించడం వెనకెవరున్నారు? 2025 నాటికి ప్రతి లీటర్ పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ ఉండాలన్న రూల్‌గానీ, ఆహారధాన్యాలతో ఇథనాల తయారీగానీ దేశంలో ఆహార భద్రత ప్రమాదంలో పడటానికి కారణం కాదా!? బీఆర్ఎస్ ఒక ప్రాంతీయ పార్టీ కాబట్టి 2018 వరకు బీజేపీతో అంటకాగిందంటే అర్థం చేసుకోవచ్చు.

# బతికున్న బిడ్డకు కర్మక్రియలు

**పల్లె వెలుగు ఫిబ్రవరి 5**

కని, పెంచిన బిడ్డ తమ మాట వినకుండా ప్రేమ పెళ్లి చేసుకుందని తల్లిదండ్రులు మనస్తాపానికి గురయ్యారు. బతికుండగానే తమ కుమార్తె చిత్రపటానికి నివాళులర్పించి, కర్మక్రియలు జరిపారు.



బిడ్డ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తల్లిదండ్రులు.ప్రేమ పెళ్లి చేసుకుందని తల్లిదండ్రుల ఆగ్రహం.

కని, పెంచిన బిడ్డ తమ మాట వినకుండా ప్రేమ పెళ్లి చేసుకుందని తల్లిదండ్రులు మనస్తాపానికి గురయ్యారు. బతికుండగానే తమ కుమార్తె చిత్రపటానికి నివాళులర్పించి, కర్మక్రియలు జరిపారు. ఈ ఘటన గురువారం శ్రీరంగరాజపురం మండలం పిళ్లారికుప్పంలో జరిగింది. ఉష, సుబ్రహ్మణ్యం రెడ్డి దంపతులకు ఇద్దరు కుమార్తెలు. మొదటి కుమార్తె బీటెక్ ఫైనల్ ఇయర్, రెండో కుమార్తె బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. తమ సామాజికవర్గానికే చెందిన కిశోర్‌ను ప్రేమించింది. ఈ విషయం తెలిసి సంప్రదాయబద్ధంగా వివాహం జరిపించాలని యువకుడి తరపున బంధువులు కోరగా.. అమ్మాయి తల్లిదండ్రులు అంగీకరించలేదని తెలిసింది. ఈ క్రమంలో బుధవారం హేమప్రియ, కిశోర్ పెళ్లి జరిగింది.

# దైవసన్నిధిలో నేరాలకు జగన్ వత్తాసు

**పల్లె వెలుగు ఫిబ్రవరి 5**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రెండు రోజుల క్రితం విలేఖరుల సమావేశంలో చెప్పిన మాటలు, చేసిన ఆరోపణలను బట్టి... రాష్ట్ర ప్రజలు పుట్టెడు కష్టాలలో ఉన్నారని ఎవరైనా నమ్మాల్సిందే! అంతేకాదు, గత ఎన్నికలలో కూటమి నాయకుల మాటలు నమ్మి ప్రజలు ఆయనకు 11 సీట్లే ఇచ్చి అన్యాయం చేశారన్న భావన కూడా కలుగుతుంది. 30 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలన్న తన కలలను కూటమి నాయకులు కల్లబొల్లి కబుర్లతో కల్లలు చేశారన్న ఉక్రోషం కూడా ఆయన మాటల్లో కనిపించింది. సుదీర్ఘంగా 2 గంటలా 43 నిమిషాల పాటు సాగిన విలేఖరుల సమావేశంలో జగన్‌రెడ్డి చెప్పిన మాటలన్నీ నిజమా? అన్న అనుమానం కించిత్ కూడా రాకుండా ఆయన తనలోని నటనా కౌశలాన్ని ప్రదర్శించారు. గతంలో కేసీఆర్ ఒక్కరే ఇలా గంటలకొద్దీ విలేఖరుల సమావేశాలు నిర్వహించేవారు. అయితే, ఆయన మధ్య మధ్యలో పిట్ట కథలు చెబుతూ విలేఖరులకు బోర్ కొట్టకుండా ఉత్తేజపరిచేవారు. ఈ చాతుర్యం జగన్‌లో లేనందున సదరు సమావేశానికి హాజరైన విలేఖరులకు కచ్చితంగా బోర్ కొట్టి ఉంటుంది. అయినా ఆయన తాను చెప్పాలనుకున్న వాటిని చిత్ర విచిత్ర హావభావాలతో చెప్పుకొన్నారు. ఒక నార్సిసిస్టిక్ పర్సనాలిటీ నోటి వెంట వెలువడిన అసత్యాలను, అర్ధసత్యాలను పట్టించుకోవడం ఎందుకులే అనుకోకుండా కూటమి ప్రభుత్వంలోని పలువురు మంత్రులు ఆ వెంటనే స్పందించి జగన్‌రెడ్డికి బదులిచ్చారు. ఇంతవరకు జగన్‌రెడ్డి సక్సెస్ అయ్యారు. అయితే, జగన్‌రెడ్డి తనలోని అక్కసును దాచుకోకుండా మధ్య మధ్యలో వెళ్లగక్కారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పి.కృష్ణయ్యను, ఆయన బంధువు గోపీనాథ్ జెట్టి అనే ఐజీ స్థాయి అధికారిని 'వాడూ వీడూ' అని సంబోధించడం ద్వారా తనలోని కక్షను ఆయన ప్రదర్శించారు. ఇదే పని చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ చేసి ఉంటే బీసీ వర్గానికి చెందిన, అది కూడా యాదవ కులానికి చెందిన అధికారులను అవమానించారని నీలి మీడియా, కూలి మీడియా గగ్గోలు పెట్టి ఉండేది. గత ప్రభుత్వంలో హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా అవినీతికి పాల్పడిన ఆరోపణలపై ఒకరిద్దరు అధికారులు విచారణ ఎదుర్కొంటున్న నేపథ్యంలో... 'దళిత అధికారులపై కక్ష ఏమిటి?' అని ఇదే నీలి, కూలి మీడియా వాపోవడం చూశాం. జగన్మోహన్‌రెడ్డి తనలోని నటనా కౌశలాన్ని ఎంతలా బయటకు తీసినా మధ్య మధ్యలో తన నిజ స్వరూపాన్ని దాచుకోలేకపోతున్నారు. ఫలితంగా అవతలి వారిని ఏక వచనంతో 'వాడూ వీడూ' అనీ సంబోధిస్తుంటారు. విలేఖరుల సమావేశంలో జగన్‌రెడ్డి చెప్పిన మాటలను ఎంత మంది నమ్మారో తెలియదుగానీ... విలేఖరులు మాత్రం బాధితులయ్యారు. జగన్మోహన్‌రెడ్డి ఉపన్యాసం మొదలుపెడితే ఎంత తొందరగా వదిలిపెడతారా? అని ఎదురుచూస్తానని ఆయన పార్టీకే చెందిన మాజీ మంత్రి పేర్ని నాని ఎక్కడో చెప్పినట్టు గుర్తు! సొంత పార్టీ వారే భరించలేని ఆయన ఉపన్యాసాలను విలేఖరులు నిర్బంధంగా భరించాల్సి రావడం విషాదమే!బొక్కలో వేయాల్సింది ఎవరిని? జగన్ నోటి వెంట వెలువడిన కొన్ని ఆణిముత్యాల గురించి ఇప్పుడు చర్చించుకుందాం! ఎన్నికల హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నందుకు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేశ్‌లను బొక్కలో వేయాలని జగన్‌రెడ్డి కోరుతున్నారు. నిజంగా అలా చేయవలసి వస్తే ఈ దేశంలో ఒక్క రాజకీయ నాయకుడు కూడా బయట తిరగలేరు. అందరూ జైల్లోనే ఉండాలి. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా అధికారం అనుభవించిన జగన్‌రెడ్డి కూడా అమలు చేయలేకపోయిన ఎన్నికల హామీలు ఎన్నో ఉన్నాయి. అందులో ముఖ్యమైనది మద్య నిషేధం! ఎన్నికల సందర్భంగా అధికారంలోకి రావడంకోసం ప్రజలు కోరుకున్నా కోరుకోకపోయినా నోటికొచ్చిన వాగ్దానాలు చేయడం మన దేశంలోని నాయకులకు పరిపాటి అయింది. అధికారం అప్పగిస్తే స్వర్గాన్ని దివి నుంచి భువికి తీసుకు వస్తామని చెబుతారు. అందరికీ అన్నీ ఉచితంగా ఇస్తామని చెబుతారు. నిజానికి ప్రజలు అవేవీ నమ్మరు. అప్పటి పరిస్థితులను బట్టి తాము ఎవరికి ఓటు వేయాలో వారికే వేస్తారు. అధికారంలో ఉన్న పార్టీపై కోపం ఉంటే ప్రతిపక్షంలో ఉన్న పార్టీని ఎంచుకుంటారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇదే చేశారు. జగన్‌రెడ్డి పాలనలో దిమ్మ తిరిగి బొమ్మ కనపడటంతో 164 సీట్లలో కూటమిని గెలిపించి, జగన్‌రెడ్డికి 11 సీట్లే ఇచ్చారు. ప్రజల తీర్పు ఈ విధంగా ఉండబోతోందని చంద్రబాబుగానీ, జగన్‌రెడ్డిగానీ ఊహించలేదు. ఎలాగైనా అధికారంలోకి రావాలన్న ఆరాటంతో ప్రజలు కోరుకోకపోయినా చంద్రబాబు అనవసర వాగ్దానాలు చేశారు. అయితే ప్రజలు వాటిని నమ్మి ఆయన



పార్టీకి ఓట్లు వేయలేదు. 2019 ఎన్నికల్లో నమ్మి అధికారం కట్టబెడితే జగన్‌రెడ్డి అరాచకంగా పాలించారన్న కోపంతోనే ప్రజలు కూటమికి కనీవినీ ఎరుగని మెజారిటీ ఇచ్చారు. ఈ వాస్తవాన్ని విస్మరించి, హామీలు అమలుచేయనందుకు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను బొక్కలో వేయాలని జగన్‌రెడ్డి కోరుకోవడం విడ్డూరంగా ఉంది. అవినీతి ఆరోపణలపై కొంత కాలం జైలు జీవితం గడిపిన జగన్‌రెడ్డి తనవలే మిగతా నాయకులు కూడా జైలు జీవితం గడపాలని కోరుకుంటున్నట్టు ఉంది. అందుకే కాబోలు, తాను అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబును తాడూ బొంగరం లేని స్కిల్ కేసులో జైల్లో పెట్టించారు. హామీలు అమలు చేయని వారిని బొక్కలో వేయాలన్న జగన్‌రెడ్డి ఫిలాసఫీ ప్రకారమైతే ఓటర్లను కూడా జైల్లో పెట్టాలి. ఎన్నికల సందర్భంగా చాలామంది అన్ని పార్టీల నుంచీ డబ్బు తీసుకుంటున్నారు. చివరికి ఏదో ఒక పార్టీకే ఓటేస్తున్నారు కదా? డబ్బు తీసుకొని ఓటు వేయకపోవడం నేరమే కదా? తమకు ఇష్టం లేని పార్టీ నుంచి డబ్బు తీసుకోకూడదు కదా? యథా రాజా తథా ప్రజా అన్నట్టుగా ఇప్పుడు అందరూ తప్పు చేస్తున్నారు. అధికారంలోకి రావాలన్న తపనతో నాయకులు అలవికాని హామీలు ఇస్తుండగా, మా ఓటు మీకే అని నమ్మబలికి అన్ని పార్టీల నుంచి ప్రజలు డబ్బు తీసుకుంటున్నారు. ఎవరు ఎవరిని మోసం చేశారంటే ఏం చెప్పగలం? ఈ నేపథ్యంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌ను బొక్కలో వేయాలన్న జగన్ డిమాండ్‌ను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. రాజకీయ నాయకుల మాటలు తాము చేసేది సంసారం, ఇతరులు చేసేది వ్యభిచారం అన్నట్టుగా ఉంటాయి. ఈ విషయంలో జగన్‌రెడ్డి మాత్రం పీహెచ్‌డీ చేశారు. రాజకీయ నాయకుడిగా ఆయనకు ఉన్న అనుభవం తక్కువే. అయినప్పటికీ సుదీర్ఘ అనుభవం ఉన్నవారు కూడా ఆయన ముందు దిగదుడుపే. అధికారంలో ఉన్నప్పుడు ఆయినదానికీ కానిదానికీ కేసులు కట్టించి గిట్టనివారిని జైళ్లలో కుక్కిన ఆయన... ఇప్పుడు తన వాళ్లను వెనకేసుకురావడానికి విఫలయత్నం చేస్తున్నారు. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు మద్యం సరఫరాలో అవినీతిని వ్యవస్థీకృతం చేసిన విషయం అందరికీ తెలిసిందే! అయినా... 'మద్యం విషయంలో కేసు పెట్టడానికి ఏముంది? ఏమీ జరగని చోట కేసు కట్టి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, రాజ్ కసిరెడ్డి వంటి వారిని జైల్లో పెట్టడం ఏమిటి?' అని అమాయకంగా ప్రశ్నించే ప్రయత్నం చేయడమే జగన్‌రెడ్డిలోని గడుసుదనానికి నిదర్శనం. ఈ కేసులో తీగ లాగుతున్న కొద్దీ డొంకలు కదులుతున్నాయి. మద్యం కుంభకోణం మూలాలు తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్నాయని ప్రస్తుతానికి ప్రాథమిక ఆధారాలు లభించాయి. ఈ కేసు లోతుల్లోకి వెళుతున్న కొద్దీ దర్యాప్తు అధికారులకు కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. పేద ప్రజలకు నాసిరకం మద్యం సరఫరా చేసి వారి ఆరోగ్యంతో ఆటలాడుకున్న పాలకుల వికృత మనస్తత్వానికి ఈ కేసు ఒక మచ్చు తునక. దేశ చరిత్రలో ఈ స్థాయిలో మద్యం కుంభకోణం జరగలేదని దర్యాప్తు అధికారులు చెబుతున్నారు. పేదల ప్రాణాలతో చెలగాటమాడిన ఈ వికృత క్రీడలో ఎందరినో పావులుగా చేశారు. వేల కోట్లను దోచుకున్నారు. ఈ క్రమంలో కొంత మంది ముఖ్య నాయకుడిని కూడా మోసం చేశారు. ఈ జాబితాలో చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఉన్నారని అధికారులు చెబుతున్నారు. జగన్‌రెడ్డికి తెలియకుండా చెవిరెడ్డి కొన్ని వందల కోట్లు నొక్కేశారన్నది అధికారుల సమాచారం. ఈ కారణంగానే ప్రస్తుతం జైల్లో ఉన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డిని బెయిలుపై బయటకు తీసుకురావడానికి జగన్‌రెడ్డి ఆసక్తి చూపడం లేదట! జగన్‌రెడ్డి కోసం తాము ఈ పాపం చేస్తే ఆయనే పట్టించుకోవడం లేదని చెవిరెడ్డి కుటుంబసభ్యులు వాపోతున్నారు. ఈ కేసులో మరికొంత మంది ఇతర నిందితులు కూడా జగన్‌రెడ్డి తమను పట్టించుకోవడం లేదని ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. ఈ కేసులో ఇంకెన్ని లోతులు ఉన్నాయో దర్యాప్తు అధికారులకే అంతుపట్టడం లేదు. ఇంతటి భారీ కుంభకోణంలో కూడా అసలు కేసు ఎక్కడుంది? అని జగన్‌రెడ్డి ప్రశ్నించడం అంటే అది గడుసుదనం కాక మరేమిటి? మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులను కూడా జగన్ వెనకేసుకువచ్చే ప్రయత్నం చేశారు. ముందస్తు బెయిలు ఇవ్వడానికి సుప్రీంకోర్టు సైతం నిరాకరించినప్పటికీ పిన్నెల్లి సోదరులను అన్యాయంగా ఇరికించారని జగన్‌రెడ్డి చెబుతున్నారుగానీ... అధికారంలో ఉన్నప్పుడు వారు సాగించిన అరాచకాలను ప్రజలందరూ చూశారు. అధికారం శాశ్వతం అని నమ్మడం వల్లనే అధికారం పోయాక కేసులు తలకు చుట్టుకుంటున్నాయి. జగన్‌రెడ్డి 30 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ఆయనతో పాటు ఆయన చుట్టూ ఉన్నవారు కూడా నమ్మారు. అందుకే హద్దు మీరి ప్రవర్తించి ఇప్పుడు తిప్పలు పడుతున్నారు. ఇప్పుడు కూటమికి చెందిన కొంతమంది ఎమ్మెల్యేలూ అదే బాటలో పయనిస్తున్నారు. అది వారి ఖర్మ. ఎప్పుడో ఒకప్పుడు పాపం పండుతుంది. విలేకరుల సమావేశంలో జగన్‌రెడ్డి చెప్పిన రెండు అంశాలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయి. కోటానుకోట్ల భక్తుల మనోభావాలకు సంబంధించిన విషయంలో కూడా ఆయన అబద్ధాలను అలవోకగా చెప్పారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడికి కూడా అపచారం తలపెట్టిన వారిని వెనుకేసుకొచ్చే ప్రయత్నం చేయడం మహా పాపం. భక్తులకు అత్యంత ప్రీతిపాత్రమైన తిరుమల లడ్డూ తయారీకి నాసిరకం నెయ్యి వాడిన విషయమై జగన్‌రెడ్డి చేస్తున్న వాదన రోతగా ఉంది. నాసిరకం నెయ్యి కొనుగోలులో ఎవరి పాత్ర ఏమిటి? ఎంత? అనేది సుప్రీంకోర్టు నియమించిన సిట్ నిర్ధారిస్తుంది. ఇప్పటివరకు సిట్ జరిపిన దర్యాప్తు ప్రకారం భోలే బాబా డెయిరీ నుంచి నెయ్యి సేకరించడంలో అవకతవకలు జరిగాయని నిర్ధారణ అయింది. అందుకు ఎవరు బాధ్యులు అన్నది తేలాల్సి ఉంది. తిరుమల లడ్డూ కోసం గతంలో చిత్తూరు డెయిరీతోపాటు ఒకటి రెండు సహకార డెయిరీల నుంచి మాత్రమే నెయ్యిని సేకరించేవారు. ఈ నిబంధనలను జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పాటైన పాలకమండలి సవరించింది. ఈ కారణంగానే వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న డెయిరీలకు కూడా టెండర్లలో పాల్గొనే అవకాశం లభించింది. ఇక్కడే అవినీతికి బీజం పడింది. భోలే బాబా డెయిరీ రంగప్రవేశం చేయగలిగింది. ఈ నిబంధనల సవరణ కూడా విచిత్రంగా జరిగింది. పాలకమండలి ముందుకు ఈ సవరణలకు సంబంధించిన తీర్మానం రాలేదు. తక్కువ ధరకు నెయ్యి సరఫరా చేయడానికి దాఖలైన టెండర్లను ఆమోదించే తీర్మానం మాత్రమే నాటి పాలకమండలి సమావేశంలో చర్చకు వచ్చింది. తీర్మానం ప్రతులను సభ్యులందరికీ ఇవ్వరు. చైర్మన్, కార్య నిర్వహణాధికారి వద్ద మాత్రమే అవి ఉంటాయి. ఆ రోజు టెండరు ఖరారు చేయాల్సిన తీర్మానాన్ని పక్కన పెట్టి... నెయ్యి సేకరణ విధానంలో మార్పులు చేయడానికి కమిటీని ఏర్పాటు చేస్తూ తీర్మానం చేశారు. ఇందుకోసం ఏర్పాటైన కమిటీలో ప్రస్తుతం బోర్డు సభ్యులుగా ఉన్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కృష్ణమూర్తి ఉన్నారు. పోటీతత్వం పెరగడానికి వీలుగా నిబంధనలను సడలించాలన్నదే తమ ఉద్దేశమని అప్పటి అధికారులు చెబుతున్నారు. అయితే... బోర్డు ముందుకు వచ్చిన తీర్మానం ఒకటి కాగా, ఆమోదం పొందిన తీర్మానం మరొకటి కావడమే అనుమానాలకు తావిచ్చేలా ఉంది. ప్రస్తుతం కార్యనిర్వహణాధికారిగా ఉన్న అనిల్ సింఘాల్ అప్పుడు కూడా కార్యనిర్వహణాధికారిగానే ఉన్నారు. జరిగిన దానికి ఆయన కూడా సంజాయిషీ ఇవ్వాల్సి ఉంటుంది. భోలే బాబా డెయిరీకి అర్హత లేకపోయినా.... అర్హత కల్పించిన అధికారులు ఎవరు? వారి వెనుక ఎవరున్నారు? అనేది ఇప్పుడు తేలాల్సి ఉంది. తిరుమల లడ్డూ పవిత్రత, విశిష్టతను దెబ్బతీసే ప్రయత్నం చేసిన వారినెవరినీ క్షమించకూడదు. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నది సుప్రీంకోర్టు నియమించిన దర్యాప్తు కమిటీ అన్న వాస్తవాన్ని విస్మరించి జగన్‌రెడ్డి... సిట్ సభ్యుడైన గోపీనాథ్ జెట్టిని 'వాడూ వీడూ' అని చులకన చేసి మాట్లాడారు. గోపీనాథ్ జెట్టిని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయలేదు. సుప్రీంకోర్టు సూచన మేరకు సీబీఐ ఎంపిక చేసుకుంది. అప్పట్లో టీటీడీ చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి వేసిన పిటిషన్ ఆధారంగానే సుప్రీంకోర్టు సిట్‌ను ఏర్పాటు చేసింది. అప్పట్లో వైవీ సుబ్బారెడ్డి వద్ద పీఏగా పనిచేసిన చిన్న అప్పన్న గురించి జగన్‌రెడ్డి చెప్పిన కథ కూడా వింతగా ఉంది. అప్పన్న ప్రస్తుతం తెలుగుదేశం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి వద్ద పనిచేసేవారని ఆయన చెప్పుకొచ్చారు. నాసిరకం నెయ్యి సరఫరా జరిగిన సమయంలో ప్రభాకరరెడ్డి వైసీపీ ఎంపీగా ఉన్నారు. అప్పుడు ఆయన తెలుగుదేశం పార్టీలోనే లేరు. సదరు అప్పన్నను ఢిల్లీ ఏపీ భవన్‌లోనూ, ఆ తర్వాత వైవీ సుబ్బారెడ్డి వద్ద పీఏగా నియమించడం కూడా జగన్‌రెడ్డి హయాంలోనే జరిగాయి. వాస్తవం ఇది కాగా, ప్రస్తుతం వైవీ సుబ్బారెడ్డి హస్తం ఉందని ఇప్పటివరకూ ఎవరూ ఆరోపించలేదు. నాసిరకం నెయ్యి సరఫరా చేయడం మాత్రం నిజం అని ప్రస్తుతానికి రుజువైంది.

పల్లె వెలుగు

శుక్రవారం 06-02-2026

## సంపాదకీయం

# పోరుబాటలో యువజన విద్యార్థులు



పల్లె వెలుగు ఫిబ్రవరి 5

'నమ్మి నానబోస్తే పుచ్చి బుర్రలైనట్టుడ'గా కాంగ్రెస్ పాలన ఉందంటున్నారు రాష్ట్రంలోని విద్యార్థులు, యువత. గత పదేండ్ల బీఆర్ఎస్ సర్కారు తమను పట్టించుకోని దరమిలా, కాంగ్రెస్‌పై వారు గంపెడాశలు పెట్టుకున్నారు. కానీ గత పంతొమ్మిది నెలల రేవంత్ సర్కార్ హయాంలో సైతం అవేవీ నెరవేరకపోవటంతో ఇప్పుడు గత్యంతరం లేని పరిస్థితుల్లో వారు ఉద్యమబాట పడుతున్నారు. రాష్ట్ర జనాభాలో నూటికి తొంభై శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తరగతులకు చెందిన వారే ఉన్నారు. ఆయా తరగతుల పిల్లలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు సరిగ్గా అందితేనే తెలంగాణ ప్రగతి పథాన పయనిస్తుంది. కానీ గత ఆరేండ్ల నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పుల బకాయిలు రూ.8,518 కోట్లు పేరుకు పోయాయి. వీటిని ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవటంతో కాలేజీలు సర్టిఫికెట్లను ఇచ్చేం దుకు ససేమిరా అంటున్నాయి. దీంతో చదువు పూర్తయినా లక్షలాది మంది విద్యార్థులు ముందుకెళ్లలేని దుస్థితి. వారు తమ చదువును మధ్యలోనే ఆపేయాల్సిన దీన స్థితిలోకి నెట్టబడుతున్నారు. వీరిలో కొంతమంది చదువుకోసం తమ తల్లిదండ్రులు చేసిన అప్పులను తీర్చేందుకు వివిధ రకాల పనులకు వెళ్తున్నారు. హైదరాబాద్ నగరంలో పార్ట్ టైం ఉద్యోగాలు చేస్తూ మానసికంగా కుంగిపో తున్నారు. అంతిమంగా ఇది వారి విద్యా ప్రమాణాలను, నైపుణ్యాలను దెబ్బతీస్తుండటం బాధాకరం. మరోవైపు స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలుడ విద్యాసంస్థలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయన్నది యాజమాన్యాల వాదన. ఆ నిధులను సకాలంలో విడుదల చేయకపోవటం వల్ల కాలేజీలు, వర్సిటీలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతాయన్నది మేనేజ్‌మెంట్ల ఆందోళన. ఫలితంగా మొత్తం విద్యా వ్యవస్థ ప్రమాదంలో పడే అవకాశముంది. దీంతో విద్యలో సామాజిక అసమానతలు, అంతరాలు పెరగుతాయన్నది నిపుణుల హెచ్చరిక. విద్యార్థుల సమస్యలు ఈ విధంగా ఉంటే.. రాష్ట్రంలోని నిరుద్యోగుల గోస మరింత ఎక్కువగా ఉంది. తెలంగాణలోని నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి చెల్లిస్తామంటూ హామీనిచ్చిన గత బీఆర్ఎస్ సర్కార్‌డ దాన్ని నెరవేర్చక పోగా కొలువులివ్వకుండా తాత్సారం చేసింది. కేసీఆర్ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్ల విషయంలో కూడా కోర్టు కేసులు, పేపర్ లీకేజీలతో తీవ్రమైన కాలయాపన చోటు చేసుకుంది. ఫలితంగా గులాబీ పార్టీని గద్దె దింపిన నిరుద్యోగ యువత, హస్తం పార్టీకి అధికారమిచ్చింది. అంతకుముందు పీసీసీ అధ్యక్షుడి హోదాలో నేటి సీఎం రేవంత్‌రెడ్డి, ఆనాటి సీఎల్పీ నేత, ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిరుద్యోగులకు మద్దతుగా పాదయాత్రలు కూడా చేపట్టారు. హైదరాబాద్ అశోక్ నగర్‌లోని సిటీ సెంట్రల్ లైబ్రరీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరుద్యోగులతో భేటీ అయిన సంగతి తెలిసిందే. వారి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్న విషయం విదితమే. కాంగ్రెస్ అధి కారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ వేయటంతోపాటు ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామంటూ రాహుల్ అప్పట్లో హామీ నిచ్చారు. నిరుద్యోగుల కోసం ప్రత్యేకంగా యూత్ డిక్లరేషన్‌ను ప్రకటించిన కాంగ్రెస్, వారి ఓట్లతో అధికారంలోకి వచ్చింది. కానీ తొలి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్న రేవంత్ సర్కార్.. ఆ హామీని నిలబెట్టుకోకపోగా గత ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ల ద్వారా 55,424 కొలువులను మాత్రమే నింపింది. మిగతా ఉద్యోగ ఖాళీల గురించి పట్టించుకోక పోవటం, జాబ్ క్యాలెండర్‌లో నిర్దిష్టత లేకపోవటం, తాను వాగ్దానం చేసిన విధంగా యూత్ కమిషన్‌ను ఏర్పాటు చేయకపోవటంతో రాష్ట్రంలోని నిరుద్యోగులు తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనవుతున్నారు. మరోవైపు ఆర్భాటంగా ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం కూడా అతీగతీ లేకుండా పోయింది. పైకి ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి, అసమర్థతకు తార్కాణాలుగా నిలుస్తున్నాడమనదేశంపై రుద్దబడుతోన్న సరళీకరణ ఆర్థిక విధానాలకు అసలు సిసలు ఫలితాలు. దేశాన్ని గతంలో పాలించిన కాంగ్రెస్ వీటిని ప్రారంభిస్తేడ కేంద్రంలోని నేటి మోడీ సర్కారు రెట్టింపు తెలంగాణలోని నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి చెల్లిస్తామంటూ హామీనిచ్చిన గత బీఆర్ఎస్ సర్కార్‌డ దాన్ని నెరవేర్చక పోగా కొలువులివ్వకుండా తాత్సారం చేసింది. కేసీఆర్ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్ల విషయంలో కూడా కోర్టు కేసులు, పేపర్ లీకేజీలతో తీవ్రమైన కాలయాపన చోటు చేసుకుంది. ఫలితంగా గులాబీ పార్టీని గద్దె దింపిన నిరుద్యోగ యువత, హస్తం పార్టీకి అధికారమిచ్చింది. అంతకుముందు పీసీసీ అధ్యక్షుడి హోదాలో నేటి సీఎం రేవంత్‌రెడ్డి, ఆనాటి సీఎల్పీ నేత, ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిరుద్యోగులకు మద్దతుగా పాదయాత్రలు కూడా చేపట్టారు. హైదరాబాద్ అశోక్ నగర్‌లోని సిటీ సెంట్రల్ లైబ్రరీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరుద్యోగులతో భేటీ అయిన సంగతి తెలిసిందే. వారి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్న విషయం విదితమే. వేగంతో వాటిని అమలు చేస్తోంది. నూతన విద్యా విధానం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ కూడా ఇందులో భాగమే. వీటిని తీసుకొచ్చిన కాంగ్రెస్సే రాష్ట్రంలో అధికారంలో ఉంది కాబట్టిడ అది వీటిని వ్యతిరేకిస్తుందని ఊహించటం అత్యాశే అవుతుంది. వారు తమ చదువును మధ్యలోనే ఆపేయాల్సిన దీన స్థితిలోకి నెట్టబడుతున్నారు. వీరిలో కొంతమంది చదువుకోసం తమ తల్లిదండ్రులు చేసినఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలుడ  యువత తమ పోరాటాలకు పదును పెడుతున్నాయి.

# సంఘటిత పోరాటాన్ని తప్పనిసరి చేస్తున్న లేబర్ కోడ్లు

పల్లె వెలుగు ఫిబ్రవరి-5

మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల ద్వారా కార్మికులకు మేలు చేస్తుంటే కమ్యూనిస్టులు కార్మికులను రెచ్చగొడుతున్నారని కొందరు బీజేపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయి. ఈ లేబర్ కోడ్‌లలోని కార్మిక వ్యతిరేక అంశాలను కమ్యూనిస్టులు మాత్రమే వ్యతిరేకించటం లేదు. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో విద్యార్థి ఉద్యమ గొంతుపై కక్షగట్టిన యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ సస్పెన్షన్ వేటు వేసింది. విద్యార్థులు తమ సమస్యలు, ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటం చేయకుండా బెదిరింపు చర్యల్లో భాగంగానే ఇలాంటి అప్రజాస్వామ్యక చర్యలకు పాల్పడింది. ఏడాది (రెండు సెమిస్టర్లు) పాటు జెఎన్‌యుఎస్‌యు నేతలను బహిష్కరించింది. అంతేకాకుండా విద్యార్థి నేతలకు వేలల్లో జరిమానా కూడా విధించింది. క్యాంపస్‌లో నిఘా కెమెరాల ఏర్పాటుకు వ్యతిరేకంగా జరిగిన నిరసనలలో జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం (జెఎన్‌యుఎస్‌యు) కార్యనిర్వాహకవర్గం పాత్ర ఉందని ఆరోపిస్తూ మాజీ యూనియన్ అధ్యక్షుడితో సహా, జెఎన్‌యుఎస్‌యు కార్యవర్గ సభ్యులను సస్పెండ్ చేసింది. దీనిపై విద్యార్థి సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. అసమ్మతిపై ఈ చర్యను 'ప్రతీకార రాజకీయాలు'గా అభివర్ణించాయి. యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ తీసుకున్న ఈ చర్యను ప్రజాస్వామ్య హక్కులపై ప్రత్యక్ష దాడిగా ఎస్ఎఫ్ఐ పేర్కొంది. జెఎన్‌యుఎస్‌యు అధ్యక్షులు అదితి మిశ్రా, ఉపాధ్యక్షులు గోపికా బాబు, ప్రధాన కార్యదర్శి సునీల్ యాదవ్, సహాయ కార్యదర్శి డానిష్ అలీ, జెఎన్‌యుఎస్‌యు మాజీ అధ్యక్షులు నితీష్ కుమార్‌పై కేసు నమోదు చేశారు. గతేడాది నవంబర్‌లో లైబ్రరీలు, తరగతి గదులతో సహా విద్యా ప్రదేశాలలో 'సామూహిక నిఘా' ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ జరిగిన నిరసనల సందర్భంగా జరిగిన సంఘటనపై విచారణ తరువాత ఈ క్రమశిక్షణ చర్య తీసుకున్నట్లు యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ పేర్కొంది. చీఫ్ ప్రొక్టర్ ఎన్ జనర్ధన్ రాజు జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం, సెంటర్ ఫర్ పొలిటికల్ స్టడీస్ నుండి పిహెచ్‌డి స్కాలర్ అయిన నితీష్ కుమార్‌ను రెండు సెమిస్టర్ల పాటు బహిష్కరించి, తక్షణమే జెఎన్‌యు క్యాంపస్‌లోకి ప్రవేశించకుండా నిషేధించారు. విశ్వవిద్యాలయ ఆస్తులకు నష్టం కలిగించారనే ఆరోపణలపై ఆయనకు రూ.29 వేలు జరిమానా



కూడా విధించారు. అయితే, విద్యార్థి నేతలు ఈ ఆరోపణలను తిరస్కరించారు. నిరసన శాంతియుతంగా జరిగిందని, విద్యా ప్రదేశాలలో పెరుగుతున్న నిఘా సాంకేతికతల వినియోగాన్ని వ్యతిరేకించడంపై దృష్టి సారించారని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు క్యాంపస్‌లో గోప్యత, ప్రజాస్వామ్య స్వేచ్ఛలను రాజీ పడుతున్నాయని పేర్కొన్నారు. డానిష్ అలీ మాట్లాడుతూ జెఎన్‌యుఎస్‌యు ఆఫీసు బేరర్లకు క్రమశిక్షణా ఆదేశాలు అందాయని అన్నారు. "మాకు వర్సిటీ నుండి ఇప్పుడే ఆదేశాలు వచ్చాయి. మేము దీనిపై చర్చించి ఆందోళనకు సిద్ధం అవుతాం. విద్యార్థులంతా ఈ అప్రజాస్వామ్యక చర్యలపై ఐక్యంగా ఆందోళన చేస్తారు" అని ఆయన అన్నారు. జెఎన్‌యుఎస్‌యు మాజీ అధ్యక్షుడు నితీష్ కుమార్ కూడా విశ్వవిద్యాలయం నిర్ణయంపై తన బాధను వ్యక్తం చేశారు. 'జరిమానా కారణంగా, నేను తదుపరి సెమిస్టర్‌కు నా రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేయలేను' అని ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీ తీసుకున్న ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య స్వేచ్ఛలను రాజీ పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులను "విద్యార్థి వ్యతిరేక" మరియు "ప్రజాస్వామ్య విరుద్ధం" అని పిలుస్తూ, విద్యార్థుల ఆందోళనలను లేవనెత్తినందుకు ఎన్నికైన ప్రతినిధులను తొలగించడానికి పరిపాలన ప్రయత్నిస్తోందని యూనియన్ వాదించింది. జెఎన్‌యుఎస్‌యుని కూల్చివేసే ఎజెండాతో చేసిన కుట్రలను యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ చేసిన ఆదేశాలు ప్రతిబింబిస్తాయని పేర్కొంది. రాజకీయ వ్యక్తీకరణను లేదా విద్యార్థి కార్యకలాపాలను అరికట్టడానికి క్రమశిక్షణా విధానాలను ఉపయోగించలేరని విమర్శించింది. సంఘీభావం కోసం పిలుపు "క్యాంపస్ రాజకీయాలపై లక్ష్యంగా చేసుకున్న దాడి"కి వ్యతిరేకంగా విద్యార్థులు, మద్దతుదారులు సంఘీభావంగా నిలబడాలని జెఎన్‌యుఎస్‌యు పిలుపునిచ్చింది. ప్రజాస్వామ్య మార్గాలతో ఆదేశాలను వ్యతిరేకించడం కొనసాగిస్తామని పేర్కొంది. "ఇది పరిపాలనను ప్రశ్నించే గొంతులను అణచివేసే ప్రయత్నం" అని స్పష్టం చేసింది. సస్పెన్షన్‌ను ఖండించిన ఎస్ఎఫ్ఐ. జెఎన్‌యుఎస్‌యు ఆఫీస్ బేరర్లకు అందజేసిన బహిష్కరణ నోటీసును, అలాగే వారిపై జారీ చేసిన బహిష్కరణ ఆర్డర్‌లను ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. బహిష్కరణకు గురైన వారిలో ఎస్ఎఫ్ఐ ప్రతినిధి, జెఎన్‌యుఎస్‌యు ఉపాధ్యక్షురాలు గోపిక బాబు కూడా ఉన్నారని తెలిపింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆదర్శ్ ఎం సాజీ, శ్రీజన్ భట్టాచార్యలు ప్రకటన విడుదల చేశారు. ఎస్ఎఫ్ఐ జెఎన్‌యు అధ్యక్షురాలు, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ కౌన్సిలర్ ఉత్స, ఎస్ఎఎ కౌన్సిలర్ దివ్య, మాజీ ఎస్ఎఎ కౌన్సిలర్ కృష్ణప్రియకు రూ.19 వేలు భారీ జరిమానాలు విధించారని తెలిపారు. ఆదేశాలు, జరిమానాలకు సంబంధించి జెఎన్‌యు పరిపాలన విభాగం తీసుకున్న అప్రజాస్వామ్యక చర్యలు జెఎన్‌యు విద్యార్థి సంఘం సమిష్టి ప్రజాస్వామ్య హక్కులపై ప్రత్యక్ష దాడి అని పేర్కొన్నారు. ఈ అణచివేత సమయం పరిపాలన ఉద్దేశాన్ని స్పష్టంగా వెల్లడిస్తుందని అన్నారు. యుజిసి ప్రమోషన్ ఆఫ్ ఈక్విటీ రెగ్యులేషన్స్-2026 నిలుపుదలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి సిద్ధమవుతున్న కీలకమైన సమయంలో ఈ అణచివేత చర్యలకు పాల్పడ్డారని విమర్శించారు. కాబట్టి ఈ చర్యను విద్యార్థుల సమిష్టి ప్రతిఘటనను విచ్ఛిన్నం చేయడానికి ఒక ప్రయత్నంగా చూడాలని అన్నారు. ఎన్నికైన విద్యార్థి నేతలను బహిష్కరించడం జెఎన్‌యు విద్యార్థి వ్యతిరేక ఎజెండాను స్పష్టంగా ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఇది ఆర్ఎస్ఎస్ కు తొత్తుగా తనను తాను పూర్తిగా ప్రదర్శించుకుందని విమర్శించారు. జెఎన్‌యు పరిపాలన విభాగం ఇటీవల ఈ రకమైన 'క్రమశిక్షణా చర్యలను' సాధారణీకరిస్తోందని ధ్వజమెత్తారు. చట్టవిరుద్ధమైన, నియంతృత్వ పాలన భారాన్ని అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఇద్దరూ ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. సామూహిక ప్రతిఘటన, విద్యార్థి లోకం, ప్రజాస్వామ్య శక్తులు సంఘీభావంగా నిలబడాలని ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది.

# వాణిజ్యం సరే-విజ్ఞానం సంగతేమిటి

పల్లె వెలుగు ఫిబ్రవరి 5

భారతదేశ కార్మిక వర్గం మరొకసారి ప్రతిఘటనా పోరాటానికి పిలుపునిచ్చింది. కేంద్ర కార్మిక సంఘాలన్నీ కలిసి ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి. 2014లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక భారత కార్మికవర్గం చేస్తున్న 8వ దేశవ్యాప్త సమ్మె ఇది. సంయుక్త కిసాన్ మోర్చా, ఇతర వ్యవసాయ కార్మిక సంఘాలు ఈ సమ్మెకు బేషరతు మద్దతు ప్రకటించడం కేవలం సంఘీభావం కాదు. అర్.ఎస్.ఎస్ కనుసన్నల్లో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, దోపిడి విధానాలను నిరసిస్తూ కష్టజీవులు అందరూ ఐక్యంగా తమ సత్తా చూపాలనుకుంటున్న సందర్భం. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఈ సమ్మె పిలుపును క్రియాశీలంగా బలపరుస్తున్నది. పార్టీ సభ్యులు, క్యాడర్, పార్టీ సానుభూతిపరులు అందరూ, ప్రతి ఒక్కరూడ ప్రతి ఫ్యాక్టరీలో, ప్రతి ఆఫీసులో, ప్రతి క్షేత్రంలో, ప్రతి ఇంట్లో ఈ సమ్మె పిలుపు ప్రతిధ్వనించేలా కృషి చేయాల్సిన బాధ్యతను తలకెత్తుకోవాలి. సమ్మె నేపథ్యం. కార్మికులు, కష్టజీవులు, వ్యవసాయ కార్మికులు, రైతుల జీవనోపాధి మీద మునుపెన్నడూ లేనంత తీవ్ర స్థాయిలో దాడులు జరగడం మనం చూస్తున్నాం. 'సంస్కరణల' పేరిట మోడీ ప్రభుత్వం నయాఉదారవాద విధానాలను దూకుడుగా అమలుచేస్తున్నది. వ్యాపారాన్ని సరళతరం చేసే పేరిట యథేచ్ఛగా దోపిడి చేసుకునే అవకాశం కల్పించింది. శతాబ్ద కాలం పాటు కార్మికవర్గం సమరశీల పోరాటాలు, అశేష త్యాగాలతో సాధించుకున్న 'హక్కు'లను 'లేబర్ కోడ్'ల పేరిట కాలరాయాలని చూస్తున్నది. భారత కార్మిక వర్గాన్ని ఎలాంటి రక్షణకు అవకాశం లేని నిస్సహాయులుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నది. సంఘం పెట్టుకునే హక్కు, ఉమ్మడి బేరసారాల హక్కు, 8 గంటల పనిదినాలను హుళక్కి చెయ్యాలని చూస్తున్నది. 'నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్' పేరిట ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, ఇంధన, రవాణా రంగాలలోని ప్రభుత్వ రంగ పరిశ్రమలను అగ్గువకి గుప్పెడు మంది ఆశ్రిత పెట్టుబడిదారులకు అమ్మేస్తున్నది. ఇది సంక్షేమ రాజ్యానికి ఆధారమైన సార్వభౌమ పునాదులపై దాడి చెయ్యడం మినహా మరొకటి కాదు. మతతత్వ-కార్పొరేట్ శక్తులు కార్మిక వర్గాన్ని అస్థిత్వ రాజకీయాల పేరిట విడగొట్టి వాళ్ళలో వాళ్ళకు తంపులు పెట్టి దేశ సంపదను, జాతి వనరులను అడ్డూ అదుపు లేకుండా కొల్లగొట్టేందుకు చూస్తున్నాయి. పోరాటం పట్ల సి.పి.ఎం వైఖరి. కార్మికవర్గ పోరాటాలను సి.పి.ఎం బలపరుస్తున్నది అంటే అది కేవలం సంఘీభావ ప్రకటన కాదు, విప్లవోద్యమ కర్తవ్యంలో భాగంగా పరిగణిస్తున్నది. జనతా ప్రజాస్వామిక విప్లవానికి, పెట్టుబడికి వ్యతిరేకంగా కార్మిక వర్గం సాగించే పోరాటాలకు మధ్యన అవినాభావ సంబంధం ఉన్నది. ఫిబ్రవరి 12 సమ్మెను జయప్రదం చేయడం ద్వారా లేబర్‌కోడ్‌లను రద్దు చెయ్యడం, గతంలో అమలులో ఉన్న కార్మిక చట్టాలను పునరుద్ధరించి మరింత బలోపేతం చెయ్యడం, ద్రవ్యోల్బణానికి తగినట్లుగా మెరుగైన వేతనాలు సాధించుకోవాలన్న కార్మికవర్గం ఆకాంక్షలు నెరవేర్చడానికి మనం కృషి చేస్తున్నామని పార్టీ క్యాడర్ అర్థం చేసుకోవాలి. సామాజిక భద్రత సాధించుకోవడానికి కార్మిక వర్గం చేస్తున్న పోరాటం ఇది. మన దేశ శ్రామికవర్గంలో 90 శాతంగా ఉన్న అసంఘటిత కార్మికవర్గానికి సార్వజనీన వైద్య సౌకర్యం, పెన్షన్లు సాధించడానికి చేస్తున్న పోరాటం ఇది. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలన్న డిమాండ్ గ్రామీణ నిరుద్యోగంపై చేస్తున్న పోరాటంగా మనం చూడాలి. అలాగే వివిధ ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉన్న లక్షలాది ఖాళీలను తక్షణమే భర్తీ చెయ్యాలన్న డిమాండ్ విద్యాధికులలో నిరుద్యోగాన్ని తగ్గించడానికి చేస్తున్న పోరాటంగా గుర్తించాలి. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విత్తన బిల్లు, విద్యుత్





సవరణ బిల్లులు రైతులు, చిరు వ్యాపారస్థులు, చిన్న పరిశ్రమల యజమానులతో పాటు వినియోగదారులైన ప్రజలందరికీ తీవ్ర నష్టం చేకూర్చేవే. ఈ బిల్లులు మన వ్యవసాయ రంగాన్ని, చిన్న-మధ్యతరహా పరిశ్రమలను, ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని, కరెంట్ వినియోగదారులను దుంపనాశనం చేస్తాయి. భద్రత రీత్యా అత్యంత వ్యూహాత్మకమైన, అత్యంత ప్రమాదకరమైన అణు విద్యుత్ ఉత్పాదన రంగంలోకి ప్రైవేటు, విదేశీ పెట్టుబడిదారులకు ప్రవేశం కల్పించడానికిడఅలాగే బీమా రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించడాన్ని వ్యతిరేకించడానికి ఉద్దేశించిన ఈ సమ్మె పిలుపు విచ్చలవిడి ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి ఉద్దేశించినదే. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకోవడం అంటే దేశ సార్వభౌమాధికారాన్ని పరిరక్షించుకోవడమే. ఈ కారణాలన్నింటి దృష్ట్యా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మె పిలుపును సి.పి.ఎం బలపరుస్తున్నది. పార్టీ క్యాడర్ యావత్తూ ఆ రోజున సమ్మెకు సంఘీభావంగా నిలబడాలి. సమ్మె జయప్రదం కావడానికి కేవలం ఫ్యాక్టరీలు, ఆఫీసులు మూగబోవడం తార్కాణం కాదు. కార్మిక వర్గం వీధుల్లో, పొలాల్లో కొదమ సింహాల్లా గర్జించడమే సమ్మె జయప్రదానికి సూచిక. వరకు-పార్టీ శాఖలన్నీ సమ్మె రోజున విస్తృత జన సమీకరణకు పూనుకోవాలి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com